
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
11-4-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 70 పేజీలు : 10+4 వెల : 6.50

రాష్ట్రమంతా నేటి నుంచి ధాన్యం కొనుగోళ్లు 3లో
డేటా చోరీ కేసులో 21 కంపెనీలకు నోటీసులు 7లో



# కలవరపెడుతున్న కరోనా

## దేశంలో ఒక్కరోజులోనే ఆరువేల కేసులు
## విస్తరిస్తున్న కొత్త వేరియంట్లు
## మొదలైన మాక్ డ్రిల్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:** దేశంలో కొవిడ్ 19 కేసులు పెరుగుతుండటంతో ఆస్పత్రుల సంసిద్ధతను అంచనా వేయడానికి కేంద్ర ఆరోగ్యశాఖ దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్ నిర్వహిస్తోంది. గత కొన్ని రోజులుగా కొత్త కేసులు, పాజిటివిటీ రేటు పెరుగుతుండటం కలవరపెడుతోంది. వైరస్ వ్యాప్తి కట్టడికి ఇప్పటికే కొన్ని రాష్ట్రాలు మళ్లీ నిబంధనలను అమల్లోకి తెచ్చాయి. అటు కేంద్ర ప్రభుత్వంకూడా అప్రమత్తమైంది. కొవిడ్ బాధితులకు చికిత్స అందించే ఆసుపత్రుల్లో సౌకర్యాలపై సోమవారం, మంగళవారం రెండు రోజులపాటు మాక్‌డ్రిల్ నిర్వహిస్తోంది. కొవిడ్ 19 కట్టడికి ఆస్పత్రుల సంసిద్ధతను తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం చేపట్టింది. దేశవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులు సోమవారం మాక్‌డ్రిల్ మొదలుపెట్టగా, మంగళవారం కూడా ఈ ప్రక్రియ కొనసాగనుంది. ఆస్పత్రుల్లో పడకల సామర్థ్యం, ఐసోలేషన్, ఆక్సిజన్ వసతి ఉన్న బెడ్‌లు, వెంటిలేటర్, ఐసియు బెడ్‌ల వివరాలను ఈ మాక్‌డ్రిల్‌లో సేకరించనున్నారు. అందుబాటులో ఉన్న వైద్య సిబ్బంది, అంబులెన్స్‌ల వివరాలను తెలుసుకోనున్నారు. దీంతోపాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పరీక్షా కేంద్రాలు, ఆర్‌టిపిసిఆర్ పరీక్షలు, కిట్ల లభ్యత, పిపిఇ కిట్లు, ఆక్సీమీటర్‌లు, మాస్కులు, వెంటిలేటర్ల సంఖ్య వంటి కీలక అంశాలు గుర్తించి వైద్యారోగ్య శాఖకు నివేదిస్తారు. వీటన్నింటినీ పరిశీలించి వైరస్‌ను ఎదుర్కొనే ≫2


ప్రారంభోత్సవానికి సిద్ధమైన హైదరాబాద్‌లోని 125 అడుగుల అంబేద్కర్ మహావిగ్రహం



# విచారణకు సహకరించని సంజయ్!

## హైకోర్టులో ప్రభుత్వ వాదన

### విచారణ 21కి వాయిదా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్10:** పదో తరగతి హిందీ ప్రశ్నపత్రం లీకేజీ కేసులో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ విచారణకు సహకరించడం లేదని రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు తెలిపింది. హనుమకొండ కోర్టు విధించిన రిమాండ్ రద్దును కొట్టివేయాలని కోరుతూ బండి సంజయ్ దాఖలు చేసిన పిటీషన్‌పై సోమవారంనాడు హైకోర్టులో విచారణ జరిగింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ఆధ్వర్యంలోని ధర్మాసనం విచారణ జరిగింది. బండి సంజయ్ తన ఫోన్‌ను పోలీసులకు ఇవ్వడం లేదని, బెయిల్ వచ్చినప్పటికీ విచారణకు సహకరించట్లేదని అడ్వకేట్ జనరల్ బిఎస్ ప్రసాద్ హైకోర్టు దృష్టికి తెచ్చారు. సంజయ్ ఇప్పటికే బెయిల్‌పై విడుదల అయ్యారని... ఇప్పుడు కేసు దర్యాప్తులో ఆయన ఏమాత్రం సహకరించడం లేదన్నారు. తన మొబైల్ ఫోన్‌ను పోలీసులకు ఇవ్వడం లేదని, సంజయ్ ఫోన్‌ను విశ్లేషిస్తే ప్రశ్నపత్రాలు బయటకు రావడంపై జరిగిన కుట్రకు సంబంధించిన మరిన్ని వివరాలు బయటకు వచ్చే అవకాశం ఉందన్నారు. ఏజీ వాదనలు పరిశీలించిన ధర్మాసనం... ఈ అంశంపై అఫిడవిట్ దాఖలు చేయాలని హైకోర్టు ≫2

# 3 పార్టీలకు ఝలక్



## ఎన్‌సిపి, టిఎంసి, సిపిఐల జాతీయ హోదాను రద్దు చేసిన సిఇసి

### ఆమ్ ఆద్మీ పార్టీకి జాతీయ హోదా
### ఆరు పార్టీలకు రాష్ట్రహోదా రద్దు
### బిఆర్ఎస్‌కు ఎపిలో రాష్ట్రహోదా లేదు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:** పార్లమెంటుకు జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అనేక సమీకరణాలు హటాత్తుగా తెరపైకి వస్తున్నాయి. అందులోభాగంగానే సోమవారం కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటివరకూ జాతీయ పార్టీలుగా చెలామణి అయిన తృణమూల్ కాంగ్రెస్, నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ, భారత కమ్యూనిస్టు పార్టీలకు జాతీయ హోదాను తొలగిస్తూ తన నిర్ణయాన్ని ప్రకటించింది. దీనితో కేంద్ర రాజకీయాల్లో క్రియాశీలకంగా మారుతున్న శరద్‌పవార్, బెంగాల్ టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీలకు ఒకవిధంగా ప్రతిష్టకుభంగం వాటిల్లినట్లే భావించాలి. అంతేకాకుండా కేంద్ర ఎన్నికల సంఘం ఇపుడు ఆమ్ ఆద్మీపార్టీకి జాతీయ హోదాను కల్పించింది. పంజాబ్, ఢిల్లీల్లో అధికారంలో ఉన్న ఆపార్టీ జాతీయ హోదాకు అవసరమైన అన్ని నిబంధనలు భర్తీచేసుకుంది. గతనెలలోనే ఎన్నికల సంఘం ఎన్‌సిపి, టిఎంసి, సిపిఐల వాదనలను విన్నది. ఇందుకు సంబంధించి గతంలోనే ఈపార్టీలకు నోటీసులుజారీచేయడంతో వారంతా తమతమ వాదనలు ≫2



# జూపల్లి, పొంగులేటిపై సస్పెన్షన్ వేటు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్10:** మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు,మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) సస్పెండ్ చేసింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందుకు వారిద్దరిపై ఈ వేటు పడింది. బిఆర్ఎస్ చీఫ్,ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకే వారిపై ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆ పార్టీ కేంద్ర కార్యాలయం తెలిపింది. కొల్లాపూర్‌కు చెందిన జూపల్లి కృష్ణారావుకు, స్థానిక ఎమ్మెల్యే బీరంహర్షవర్దన్‌రెడ్డికి మధ్య విభేదాలు ఉన్నాయి.కొల్లాపూర్‌లో జూపల్లి వర్గం అసమ్మతి కారణంగా పార్టీకి నష్టం కలుగుతోందని బిఆర్ఎస్ భావించింది. ఖమ్మంజిల్లాకు చెందిన ≫2



# 'సుప్రీం'లో విచారణ వేళ: 3 బిల్లులకు ఓకే

## రాష్ట్రపతి పరిశీలనకు రెండు బిల్లులు
## రెండు పునః పరిశీలన కోసం వెనక్కి
## మరో మూడు పెండింగ్

### సుప్రీంలో 'బిల్లుల' కేసు విచారణ 2 వారాలు వాయిదా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్10:** తెలంగాణ ప్రభుత్వం గత నెలలో 2022 సెప్టెంబర్ 14 నుంచి 2023 ఫిబ్రవరి 13 మధ్య కాలంలో 10 బిల్లులను పంపినా ఇంత వరకు గవర్నర్ ఆమోద ముద్ర వేయలేదని సుప్రీంకోర్టులో పిటీషన్ వేసింది. సోమవారం సర్వోన్నత న్యాయ స్థానంలో విచారణకు వచ్చిన ఆ పిటీషన్‌ను.. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ ధర్మాసనం.. మరో రెండువారాలకు వాయిదా వేసింది. కొన్ని బిల్లులను గవర్నర్ ఆమోదించారని తెలిపిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా.. వివరాలు కోర్టుకు సమర్పించారు. 3 బిల్లులను గవర్నర్ సెప్టెంబర్ నుంచి పెండింగ్‌లో పెట్టారని ప్రభుత్వ న్యాయవాది వాదనలు వినిపించారు. ఈ అంశంపై ఏప్రిల్ 9న గవర్నర్ సచివాలయం నుంచి నివేదిక అందిందని, దానిని సిజేఐ రికార్డు చేసిందని ఆయన చెప్పారు. కొన్ని బిల్లులపై ప్రభుత్వాన్ని గవర్నర్ వివరణ కోరినట్లు సుప్రీంకోర్టుకు వెల్లడించారు. అదే విషయాన్ని సుప్రీంకోర్టుకు అందించిన నివేదికలో గవర్నర్ సచివాలయం పేర్కొంది. పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లుతో పాటు ఆజామాబాద్ పారిశ్రామిక ప్రాంత సవరణ బిల్లులపై వివరణ కోరామని.. సుప్రీంకోర్టుకు అందించిన నివేదికలో గవర్నర్ పేర్కొన్నారు. న్యాయశాఖ నుంచి ఎలాంటి స్పందన రాలేదని గవర్నర్ సచివాలయం పేర్కొంది. వాదనలు ముగిసిన అనంతరం ధర్మాసనం... ఈ పిటీషన్‌ను రెండు వారాలకు వాయిదా వేసింది. ≫2

# లక్షకోట్ల భూ దోపిడి

## కెసిఆర్ దోపిడికాండను సీరియల్‌గా విడుదల చేస్తాం
### నిబంధనలకు విరుద్ధంగా
### పార్థసారథిరెడ్డికి భూ కేటాయింపులు
### కర్ణాటకలో కుమారస్వామికి వందల కోట్ల సాయం
### కెసిఆర్ మోడల్ దేశానికి ప్రమాదం
### పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి


సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో రేవంత్

**హైదరాబాద్, ఏప్రిల్10 ప్రభాతవార్త:** తెలంగాణముఖ్యమంత్రి కెసిఆర్‌పై టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. కెసిఆర్ భూ దోపిడితో కెసిఆర్ లక్ష కోట్ల రూపాయలు వెనుకేసుకున్నారని, కెసిఆర్ మోడల్ దేశానికి ప్రమాదం అంటూ ధ్వజమెత్తారు. ఒక్క కెసిఆర్ వంద మంది దావుద్ ఇబ్రహింలకు సమానం అన్నారు. కర్నాటకలో కాంగ్రెస్ పార్టీని అస్థిరపరచడానికి కెసిఆర్ ప్రయత్నిస్తున్నారంటూ సంచలన ఆరోపణలు చేశారు. కర్నాటక ఎన్నికలలో కుమారస్వామికి కెసిఆర్ వందల కోట్లు ఇస్తున్నారని, అక్రమ సొమ్ముతో దేశరాజకీయాలకు శాసించాలని చూస్తున్నారు. జెడిఎస్ ద్వారా తన అస్థిత్వాన్ని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. వేల కోట్లు సమకూర్చుతా అని బేరసారాలు మొదలు పెట్టారు. భూములను వనరులుగా పెట్టుకుని డబ్బులు సంపాదిస్తున్నారని, తనతో ఉన్న వాళ్లకు భూములు పంచుతున్నారన్నారు. తెలంగాణ చరిత్రను గమనిస్తే భూమి కేంద్రంగానే పోరాటాలు జరిగాయన్నారు. భూమి కన్నతల్లి, భూమి ఆత్మగౌరవం సాయుధ రైతాంగ పోరాటం నుంచి తెలంగాణ ఉద్యమం వరకు భూమి కోసమే జరిగాయని, కెసిఆర్ రాష్ట్రంలో భూదోపిడికి పాల్పడ్డారన్నారు. భూ దోపిడితో కెసిఆర్ లక్ష కోట్లు వెనుకేసుకున్నారన్నారు. భూ మాఫియా ద్వారా వచ్చిన సొమ్ముతో దేశ రాజకీయాలను శాసించాలుకుంటున్నాడని విమర్శించారు. హెటిరో సంస్థ పార్థసారథిరెడ్డి కెసిఆర్‌కు అత్యంత సన్నిహితుడని, కరోనా సమయంలో కోట్ల రూపాయలను వెనుకేసుకున్నాడన్నారు. 2021 అక్టోబరులో జరిగిన ఇన్‌కంటాక్స్ దాడులలో హెటిరో డ్రగ్స్‌లో రూ.142 కోట్ల రూపాయల నగదు కట్టలుగా దొరికిందన్నారు. విదేశాలలో నల్లధనం దాచుకున్న వారి వివరాలను వెల్లడిస్తూ 2021 డిసెంబరులో పనామా పేపర్స్ కొన్ని సంస్తలు, వ్యక్తుల పేర్లు వెల్లడించిందని, ఆ జాబితాలో పార్థసారథిరెడ్డి పేర్లు ఉన్నాయన్నారు. హెటిరో డ్రగ్స్ కంపెనీ ద్వారా సంపాదించిన బ్లాక్ మనీతో రియల్ ఎస్టేట్ వ్యాపారంలోకి దిగారన్నారు. 20కిపైగా వెంచర్లు వేసి రియల్ ఎస్టేట్ వ్యాపారంచేస్తున్నారన్నారు. అలాంటి ఆర్థిక నేరగాడు పార్థసారధికి రాజ్యసభ సీటు ఇచ్చారన్నారు. అలాంటి పార్థసారథిరెడ్డి 2014లో సాయి సింధు ఫౌండేషన్ పేరుతో ఒక ట్రస్టు ఏర్పాటు చేసి కేన్సర్ ఆసుపత్రి కడతానని ట్రస్ట్‌కు 15 ఎకరాల స్థలం కేటాయించాలని కోరిందని, కానీ 10 ఎకరాలు సరిపోతుందని ప్రభుత్వానికి నివేదికి ఇచ్చారన్నారు. హైటెక్ సిటీకి సమీపంలో 15 ఎకరాల అత్యంత ఖరీదైన స్థలాన్ని కేటాయించారన్నారు. ≫2



# అమెరికాలో మళ్లీ కాల్పులు

## ఐదుగురి మృతి

**లూయిస్‌విల్లే, ఏప్రిల్ 10:** అమెరికాలోని కెంటకీ రాష్ట్రం లూయిస్‌విల్లేలో కాల్పుల ఘటన జరిగింది. ఈ ఘటనలో ఐదుగురు మృతి చెందగా, 8మంది గాయపడ్డారు. గాయపడినవారిలో ఇద్దరు పోలీస్ అధికారులున్నారు. కాల్పులకు పాల్పడ్డ అనుమానితుడు కూడా మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. అతడు బ్యాంక్ మాజీ ఉద్యోగిగా తెలుస్తోంది. అయితే, ఐదుగురు మృతుల్లో ఇతడు కూడా ఒకడా..? అన్న దానిపై స్పష్టత లేదు. డౌన్‌టౌన్ ప్రాంతంలోని ఓల్డ్ నేషనల్ బ్యాంక్ వద్ద ఈ కాల్పుల ఘటన జరిగింది. ఓ దుండగుడు బ్యాంక్ వద్ద గుమికూడిన జనంపై విచక్షణారహితంగా కాల్పులకు పాల్పడ్డట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. పోలీస్ బృందాలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నాయి. పౌరులు ఎవరూ అక్కడికి రావొద్దని పోలీసులు సూచించారు. ఘటనపై దర్యాప్తు కొనసాగుతుందని తెలిపారు. గాయపడినవారిని సమీపంలోని ఆస్పత్రులకు చేర్చామన్నారు. ఘటనా ప్రాంతానికి తాను వెళ్తున్నానని కెంటకీ గవర్నర్ ఆండీ బెషియర్ ట్వీట్ చేశారు.

# ఏకమవుతున్న కెసిఆర్ వ్యతిరేక శక్తులు

## - మాజీ ఎంపి పొంగులేటి సుధాకర్‌రెడ్డి

7లో

## ఎన్నికలు జరిగిన నాలుగేళ్లకు

# 'స్ట్రాంగ్‌రూమ్' వివాదం

### ఓట్ల లెక్కింపులో అవకతవకలపై
### కోర్టుకు వెళ్లిన కాంగ్రెస్ అభ్యర్థి
### స్ట్రాంగ్‌రూమ్ తాళంచెవి లేని వైనం
### తాళం పగలగొడతామన్న అధికారులు
### ధర్మపురిలో కొనసాగుతున్న గందరగోళం


కలెక్టర్‌తో మాట్లాడుతున్న డిసిసి అధ్యక్షులు దృశ్యం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా ధర్మపురి ఎన్నిక రీకౌంటింగ్ విషయంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈవిఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ఓపెన్ చేసి సంబంధిత పత్రాల కాపీలను సబ్మిట్ చేయాల్సిందిగా హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.గత అసెంబ్లీ ఎన్నికల్లో ≫2

## పేపర్ లీకేజీ కేసు:

# పోలీసులకు ఈటల వివరణ

### వరంగల్ కమిషనరేట్‌కు భారీగా వచ్చిన పార్టీ శ్రేణులు



**వరంగల్ ప్రభాతవార్త ఏప్రిల్ 10:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చేసిన తప్పులపై చర్చ జరగకుండా పక్కదోవ పట్టించేందుకే బిజెపి నాయకులపై అక్రమ కేసులు మోపుతున్నారని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులుహుజురాబాద్ ఎమ్మెల్యే ≫2



సోమవారం న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ సాంస్కృతిక కేంద్రంలో బాలల సైన్స్ ఫేర్‌ను తిలకిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# నాలుగేళ్లకు 'స్ట్రాంగ్‌రూమ్' వివాదం

>> నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నికల్లో నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎన్నికల ఫలితాలు తారుమారు చేశారంటూ ఆరోపిస్తూ రీకౌంటింగ్ చేయాల్సిందిగా కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే.ఇరుపక్షాల వాదనలను అభ్యర్థులు తరపు న్యాయవాదులు కోర్టు ముందు ఉంచారు.కోర్టు తాజా ఉత్తర్వుల మేరకు జగిత్యాల జిల్లా నూకపల్లి శివారులో గల విఆర్‌కె.ఇంజనీరింగ్ కళాశాలలో భద్రపరిచిన ఈవిఎం స్ట్రాంగ్ రూమ్‌ను సంబంధిత అధికారులతో పాటు కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మణ్‌కుమార్ వెళ్లారు.గత అసెంబ్లీ ఎన్నికలలో ధర్మపురి నియోజకవర్గానికి సంబంధించి ఏర్పాటుచేసిన పోలింగ్ స్టేషన్లలోని 258 ఈవిఎంలలో గల సమాచారాన్ని కోర్టుకు పంపించనున్నారు.ఎన్నికల ఓటింగ్ ప్రక్రియలో కీలకమైన 17ఎ,12బితో పాటు 17సి పత్రాలను జిరాక్స్ తీసి అటెస్ట్ చేసిన ఆ కాపీలను హైకోర్టుకు సమర్పించనున్నారు.వాటితో పాటుగా ఎన్నికలు నిర్వహించిన సరళిని సిసి పుటేజ్ కాపీలను కూడా హైకోర్టుకు సమర్పిస్తామని వివరాలు వెల్లడించారు.నేపథ్యంలో గత ఎన్నికల్లో ధర్మపురి నుండి పోటీ చేసిన అభ్యర్థులు అందరిని రావాల్సిందిగా సమాచారం అందించినట్లు కలెక్టర్ తెలిపారు.కాంగ్రెస్ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరవగా బిఆర్ఎస్ నుండి మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరు కాలేదు.కానీ మంత్రి ఈశ్వర్ తరపున డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి హాజరయ్యారు.ఎన్నికలు జరిగిన దాదాపు 4 సంవత్సరాల తర్వాత స్ట్రాంగ్ రూమ్‌లోకి రికార్డ్స్,సిసి పుటేజ్‌లను ట్రూ కాపీలను అందజేయాలని కోర్టు ఆదేశించడంతో ప్రాధాన్యత సంతరించుకుంది.కాగా మూడు స్ట్రాంగ్ రూమ్‌లలో ఈవిఎంలు భద్రత పరచగా ఒక స్ట్రాంగ్ రూమ్ తాళపు చెవి ఉండడంతో తెరిచి పరిశీలించగా మరో రెండు రూములు తాళాలు లేకపోవడంతో వాటిని పగలగొడుదామని కలెక్టర్ తెలిపగా లక్ష్మణ్ కుమార్ తాళాలు పగలగొట్టవద్దని తెలిపారు.

కలెక్టర్ యాస్మిన్ భాష మాట్లాడుతూ రెండు స్ట్రాంగ్ రూమ్‌ల తాళపు చెయ్యి లేకపోవడంతో తెరువలేదని ఇట్టి సమాచారాన్ని కోర్టుకు రాసి పంపిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కలెక్టర్ దగ్గర ఉన్నటువంటి తాళాలతో స్ట్రాంగ్ రూం తెరిచే ప్రయత్నం చేసినప్పటికీ రూమ్ ఓపెన్ కాలేదని కలెక్టర్ దగ్గర 786006,786402 నెంబర్ గల తాళాలు మాత్రమే జిల్లా కలెక్టర్ దగ్గర ఉన్నాయని ఎలక్షన్ కౌంటింగ్‌కు సంబంధించిన ముఖ్య సమాచారమైన 17ఎ,17బి,17సికి సంబంధించిన డాక్యుమెంట్స్,కౌటింగ్‌కు సంబంధించిన వీడియో పుటేజ్ ఉన్నటువంటి రూమ్‌కి సంబంధించిన 786051 నెంబర్ గల తాళాలు కలెక్టర్ దగ్గర లేవని జిల్లా కలెక్టర్ దగ్గర ఉండవలసిన తాళాలు ఏమయ్యాయని ఈ సందర్భంగా ప్రశ్నించారు.ఒక జిల్లా కలెక్టర్ దగ్గర కానీ లేదా అడిషనల్ కలెక్టర్ దగ్గర ఉండవలసిన స్ట్రాంగ్ రూమ్ తాళాలు ఏమయ్యాయని కోర్టు నుండి ఉత్తర్వులు వచ్చి ఇప్పటికీ ఆరు రోజులు గడుస్తున్న స్ట్రాంగ్ రూమ్ తాళాలు లేవని చెప్తున్నారు.దీనికి సమాదానం మంత్రి కొప్పుల ఈశ్వర్ చెప్తారా లేదా రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ చెప్తారో చెప్పాలని ఇదంతా మంత్రి కొప్పుల ఈశ్వర్ చేస్తున్న కుట్ర అని నాలుగున్నర సంవత్సరాలుగా ఒక ఎలక్షన్ పిటీషన్ మీద పోరాడుతుంటే తీరా తాళాలు లేవని చెప్పడాన్ని రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనంగా చెప్పవచ్చుని,దీని మీద మా లాయర్ ద్వారా న్యాయ స్థానాన్ని ఆశ్రయిస్తామని కోర్టు మీద మాకు పూర్తి నమ్మకం ఉందని ఈ సందర్భంగా తెలిపారు.

# ఈటల వివరణ

>> ఈటెల రాజెందర్ అన్నారు. పదో తరగతి హిందీ పరీక్ష లీకేజీపై పోలీసులు ఇచ్చిన నోటీస్‌కు సమాదానం చెప్పడానికి సోమవారం వరంగల్ హెడ్‌క్వార్టర్‌కు వచ్చిన ఈటెల స్టేట్‌మెంట్ ఇచ్చిన తర్వాత మీడియాతో మాట్లాడారు. లీకేజీకి తనకు సంభందం లేదని పోలీసులు నిర్ధారించుకున్నారని కెసిఆర్ చేసిన తప్పులను కప్పిపుచ్చుకోడానికే అక్రమ కేసులు భాగోతం అని అన్నారు. టిఎస్‌పిఎస్సీ పేపర్ లీకు నుండి ఇష్యూ డైవర్ట్ చేయడానికి ఎస్ఎస్‌సి పేపర్ లీకేజిని వాడుకుని నాటకాలు ఆడుతు న్నారని, లీకేజికి నాకు ఎలాంటి సంభందం లేదని వాట్సాప్ కాల్ రాలేదని వచ్చిన మెస్సేజ్‌లు కూడా ఓపెన్ చేయలేదని నిర్ధారన అయ్యిందని అన్నారు. రెండు దశాబ్ధాలుగా ప్రజాక్షేత్రంలో ఉన్నానని లేని పోని అబాండాలు వేసినంత మాత్రానా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. పరీక్షల సమయంలో దేశ ప్రధాని నరేంద్రం మోడీ విద్యార్థులతో ఇంట్రాక్ట్ అయ్యి ధైర్యం చెబుతున్నారంటే అలాంటి పార్టీలో ఉన్నానని గర్వంగా ఉందని అన్నారు. బిజెపి విద్యార్థులతో ఆడుకునే పార్టీ కాదని విద్యార్థుల భవిష్యత్తు కోరే పార్టీ అని బిఆర్ఎస్ లాంటి దొంగ పార్టీ కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు రావుపద్మ, కొండేటి శ్రీధర్, రాష్ట్ర అదికార ప్రతినిధి రాకేశ్ రెడ్డి, వరంగల్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు, పలువురు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# 3న భోగాపురం ఎయిర్ పోర్టుకు శంకుస్థాపన

**విశాఖపట్నం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న భోగాపురం అంతర్జాతీ విమానాశ్రయానికి మే నెల 3వ తేదీన శంకుస్థాపన చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిర్ణయించారని రాష్ట్ర ఐటీ పరిశ్రమల, మౌలిక వసతుల శాఖా మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడించారు. ఈ విమానాశ్రయ నిర్మాణం ద్వారా ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరుతుందని మార్కెటైన బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి అన్నారు. భోగాపురం విమానాశ్రయ నిర్మాణానకి సేకరించిన భూములను మంత్రి అమర్నాథ్ సోమవారం సందర్శించారు. ట్రంపెట్ రహదారి నిర్మాణం జరిగే ప్రదేశాన్ని ముఖ్యమంత్రి నిర్వహించే భారీ బహిరంగ సభ ప్రదేశాలను ఆయన పరిశీలించారు.

# 3 పార్టీలకు ఝలక్


>> వినిపించారు. సార్వత్రిక ఎన్నికలవరకూ తమ పార్టీలకు జాతీయ హోదాను కొనసాగించాల్సిన అవసరం ఎంతో ఉందని ఆపార్టీల న్యాయవిభాగాలు వాదనలు వినిపించాయి. ప్రస్తుత లోక్‌సభలో వాటి జయాపజయాల ఆధారంగానే వాటికి నోటీసులు జారీచేసామని చెపుతోంది. ఎన్నికల సంఘం నిబందనలప్రకారం ఎన్నికల చిహ్నాలు గుర్తింపు కేటాయింపుల ఉత్తర్వులు 1968 ప్రకారం లోక్‌సభ ఎన్నికల్లో ఏదేని రాష్ట్రంలో ఒక పార్టీకి ఆరుశాతం ఓట్లు లభిస్తేనే జాతీయ హోదా లభిస్తుంది. లేదా ఆపార్టీనుంచి గెలిచిన ఎంపిల్లో కనీసం నలుగురు మళ్లీ ఆపార్టీ తరపున ఎన్నిక కావాల్సి ఉంటుంది. లేదా సార్వత్రిక ఎన్నికల్లో మొత్తం సీట్లలో రెండుశాతం గెలుచుకున్న పార్టీలకు మాత్రమే జాతీయ హోదా లభిస్తుంది. అలాగే కనీసం నాలుగు రాష్ట్రాల్లో ఆపార్టీకి గుర్తింపు ఉన్న పార్టీగా కొనసాగి ఉండాలని నిబంధనలు చెపుతున్నాయి. 2014 ఎన్నికలతరహాలో కాకుండా ఈసారి ఎన్నికలసంఘం కఠినంగా వ్యవహరించాలని చూస్తోంది. రాజకీయ పార్టీలు తమ హోదాను కొనసాగించాలని నిర్ణయిస్తే అందుకు తగిన నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి. ప్రస్తుతం జాతీయ హోదా కలిగిన ఎనిమిది పార్టీలు ఇకపై ఐదు పార్టీలకు తగ్గుతాయి. ఇప్పటివరకూ కాంగ్రెస్, బిజెపి, సిపిఎం, సిపిఐ, బిఎస్‌పి, ఎన్‌సిపి, ఎఐటిసి పార్టీలకు జాతీయ హోదా ఉంది. తాజాగా మణిపూర్‌మేఘాలయ, నాగాలాండ్‌లో గుర్తింపుపొందిన నేషనల్‌పీపుల్స్ పార్టీకి జాతీయ హోదా లభించింది. ఇపుడు టిఎంసి, ఎన్‌సిపి, సిపిఐ మాయావతి బిఎస్‌పి పార్టీలకు కేంద్ర ఎన్నికల సంఘం నోటీసులు జారీచేసి వాటి వివరణ ఇవ్వాలనికోరింది. అయితే ఆపార్టీలనుంచి వచ్చిన విజ్ఞప్తులమేరకు ఎన్నికల సంఘం నిబంధనలు కూడా సవరించింది. ఒక్క ఎన్నిక ఆధారంగా జాతీయ హోదా కాకుండా రెండు ఎన్నికల్లో ఆపార్టీకి వచ్చి, ఓట్లశాతం ఆధారంగా జాతీయ హోదా నిర్ణయించేటట్లు సవరించింది. ఈసారి కేవలం బిఎస్‌పి ఒక్కటే ఎన్నికలసంఘం నుంచి బయటపడింది. ఇతర రాష్ట్రాల్లోకూడా బిఎస్‌పి అభ్యర్థులు పోటీచేసి గెలిచారు. మరికొన్ని రాష్ట్రాల్లో ఆపార్టీ ఇతర పార్టీలమద్దతుతో గెలిచింది.మిగిలిన మూడు పార్టీలు మరోసారి ఇపుడు జాతీయ హోదాను కోల్పోతున్నాయి. ఎన్‌సిపి ఈశాన్యప్రాంతంలో పేలవంగా ఓట్లశాతం రాబట్టింది. తృణమూల్ కాంగ్రెస్‌కు కూడా ఇతరరాష్ట్రాల్లో అంతగా ఓట్లశాతం లభించలేదు. అభ్యర్థులుసైతం గెలవలేదు. జాతీయ పార్టీహోదా ఉన్న పార్టీకి ఒకే గుర్తుతో అన్ని రాష్ట్రాల్లోపోటీచేసేందుకు వెసులుబాటు ఉంటుంది. న్యూఢిల్లీలోపార్టీ కార్యాలయంతోపాటు జాతీయ స్థాయిలో ప్రచారానికికూడా అనుమతులు లభిస్తాయి. ఇపుడు ఈ మూడు పార్టీల జాతీయ హోదాకు బ్రేక్‌పడుతుండటంతో శరద్‌పవార్, తృణమూల్‌కాంగ్రెస్, సిపిఐలు తమతమ ఓటుబ్యాంకును పటిష్టంచేసుకోవాల్సిన ఆవశ్యకతను సూచిస్తోంది. కాగా ఎన్నిసవాళ్లు సమస్యలు ఎదురయినా అన్నింటినీ ఎదుర్కొంటూ జాతీయ హోదాను ఆమ్ ఆద్మీపార్టీ కొనసాగిస్తోంది. అన్ని రాష్ట్రాల్లోను అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి సమాయత్తం అవుతోంది. త్వరలో జరిగే కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఆమ్ ఆద్మీ అభ్యర్థులను పోటీకి దించుతోంది. కర్ణాటకలోని 224 స్థానాల్లోను తమ పార్టీ పోటీచేస్తుందని ఆప్ ఎంపి సంజయ్‌సింగ్ ప్రకటించారు.

# కలవరపెడుతున్న కరోనా

>> సంసిద్ధతపై కేంద్ర వైద్యారోగ్యశాఖ అంచనా వేస్తుంది. హర్యానాలోని ఝజ్జర్ ఎయిమ్స్‌లో జరిగిన మాక్ డ్రిల్‌ను కేంద్ర ఆరోగ్యశాఖమంత్రి మన్‌సుఖ్‌మాండవీయ పరిశీలించారు.

**24 గంటల్లో 5880 కేసులు, 14 మరణాలు**

దేశంలో 24 గంటల్లో 5,880 కొత్త కేసులు నమోదయ్యాయి. రోజువారీ పాజిటివిటీ రేటు 6.91 శాతానికి చేరింది. వైరస్ కారణంగా ఆదివారం 14 మంది ప్రాణాలు కోల్పోయారు. ఢిల్లీ, హిమాచల్‌ప్రదేశ్‌ల్లో నాలుగు చొప్పున మరణాలు నమోదవ్వగా, కేరళలో ఇద్దరు, గుజరాత్, మహారాష్ట్ర, రాజస్థాన్, జమ్మూకశ్మీర్‌లో ఒక్కొక్కరు కరోనాతో ప్రాణాలు కోల్పోయినట్లు ఆరోగ్యశాఖ వెల్లడించింది. అటు క్రియాశీల కేసుల సంఖ్య 35,199కి చేరింది. రికవరీ రేట్ 98.74 శాతంగా, మరణాల రేట్ 1.19 శాతంగా నమోదైంది. దేశంలో ఇప్పటివరకు కరోనా సోకినవారి సంఖ్య 4,41,96,318గా, మరణాల సంఖ్య 5,30,979గా నమోదైంది.



సోమవారం న్యూఢిల్లీలో ప్రపంచ హోమియోపతి సదస్సులో పాల్గొన్న ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ తదితరులు

# 3 బిల్లులకు ఓకే

>> ఈ కేసులో ధర్మాసనం ఇచ్చే తీర్పుపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

మరోవైపు పెండింగ్ బిల్లులపై గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ తాజాగా కీలక నిర్ణయం తీసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లుల విషయంలో కొంత మేర కదలిక వచ్చింది. మూడు బిల్లులకు గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఆమోద ముద్ర వేశారు. రెండు బిల్లులను పునఃపరిశీలన నిమిత్తం వెనక్కు తిప్పి పంపారు. మరో రెండు బిల్లులను రాష్ట్రపతి పరిశీలన కోసం పంపగా... ఇంకో మూడు బిల్లులపై గవర్నర్ ఇంకా ఓ నిర్ణయానికి రాలేదు. ఆ బిల్లులను పెండింగ్‌లో పెట్టారు. అయితే తాము ఎన్నో రకాల ఉద్దేశాలు, లక్ష్యాలతో బిల్లులను ఆమోదించి పంపితే గవర్నర్ ఆమోదించకుండా నెలల తరబడి పెండింగ్‌లో పెడుతున్నారని ప్రభుత్వ వర్గాలు ఆరోపిస్తున్నాయి. అయితే బిల్లుల్లో స్పష్టత కొరవడిందని,ప్రభుత్వం పూర్తి స్థాయిలో వివరణ ఇవ్వడం లేదని,అందుకే పెండింగ్‌లో పెట్టాల్సి వస్తుందని రాజ్‌భవన్ వర్గాలు ఇన్నాళ్లూ చెప్పుకొచ్చాయి. గత సెప్టెంబర్‌లో జరిగిన శాసనసభ సమావేశాల్లో ప్రభుత్వం ఎనిమిది బిల్లులను ఆమోదించి, అదే నెల 13న గవర్నర్ తమిళిసైకి పంపింది.వాటిలో జిఎస్టీ బిల్లును మాత్రమే గవర్నర్ ఆమోదించారు. తాజాగా సోమవారం మరో మూడు బిల్లులకు ఆమోద ముద్ర వేస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. అయితే, గవర్నర్ వద్ద పది బిల్లులు పెండింగ్‌లో ఉండగా... వాటిని ఆమోదించడం లేదంటూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఇప్పటి వరకూ గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లులు ఇవే... ఆజామాబాద్ ఇండస్ట్రీయల్ ఏరియా (టర్మినేషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ లీజు) సవరణ బిల్లు, తెలంగాణ మున్సిపల్ చట్టాల సవరణ బిల్లు, తెలంగాణ పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ సవరణ బిల్లు, యూనివర్సిటీ ఆఫ్ ఫారెస్ట్రీ తెలంగాణ బిల్లు, తెలంగాణ యూనివర్సిటీస్ కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు బిల్లు, తెలంగాణ మోటార్ వెహికిల్స్ టాక్సేషన్ సవరణ బిల్లు, తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ విశ్వవిద్యాలయాల సవరణ బిల్లు, జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం సవరణ బిల్లు, తెలంగాణ పంచాయతీరాజ్ సవరణ బిల్లు, తెలంగాణ మున్సిపాలిటీల నిబంధనల చట్ట సవరణ బిల్లు. ఈ బిల్లుల్లో తెలంగాణ ఫారెస్ట్ యూనివర్సిటీ బిల్లు, జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చర్ యూనివర్సిటీ సవరణ బిల్లు, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయ బిల్లులకు గవర్నర్ ఆమోదం తెలిపినట్లు సమాచారం. రాష్ట్రపతి పరిశీలన కోసం అజామాబాద్ ఇండస్ట్రీయల్ ఏరియా చట్ట సవరణ బిల్లు, తెలంగాణ మోటార్ వెహికల్ చట్ట సవరణ బిల్లులను పంపారు. మిగతా ఐదులో రెండు బిల్లులను తిరిగి రాష్ట్ర ప్రభుత్వానికి పంపగా, మిగతా మూడు గవర్నర్ వద్దే పెండింగ్‌లో ఉన్నాయి.

**బిల్లులను ఆమోదించకపోవడం రాష్ట్ర ప్రగతిని అడ్డుకోవడమే: హరీశ్‌రావు**

కాగా, బిల్లుల ఆమోదం అంశంలో గవర్నర్ తీరుపై... బిఆర్ఎస్ నేతలు భగ్గుమంటున్నారు. కేంద్రం చేతిలో కీలు బొమ్మగా... గవర్నర్ వ్యవహరిస్తున్నారంటూ పలువురు మంత్రులు విమర్శిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన సంస్థలను సైతం స్వార్థ రాజకీయాలకు వాడుకుంటున్నారని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. గవర్నర్ దగ్గర బిల్లులు... కోర్టులో కేసులు వేస్తేగానీ ఆమోదం కానీ పరిస్థితి తెలంగాణలో ఉందని ఎద్దేవా చేశారు. బిజెపి అన్ని వ్యవస్థలను తన ఆధీనంలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధిని అడ్డుకుంటుందని ఆరోపించారు. రాష్ట్ర ప్రయోజనాలను గవర్నర్ దెబ్బతీస్తున్నారన్న ఆయన... వెనుక నుంచి బిజెపి చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలన్నారు.

# విచారణకు సహకరించని సంజయ్!

>> ఆదేశించింది. వాదనలు వినిపించేందుకు బండి సంజయ్ తరపు న్యాయవాది సమయం కోరడంతో ధర్మాసనం విచారణను ఈనెల 21కి వాయిదా వేసింది. కాగా, పదో తరగతి హిందీ ప్రశ్నపత్రం లీకేజీ కేసులో బండి సంజయ్‌ని కరీంనగర్ జిల్లాలో అరెస్ట్ చేసి... ఆ తర్వాత బెయిల్‌పై విడుదల అయ్యారు. ఈనెల 4న హనుమకొండ జిల్లాలోని కమలాపూర్ జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల నుంచి హిందీ ప్రశ్నపత్రం వాట్సప్ ద్వారా బయటకు వచ్చింది. ఈ విషయంలో పోలీసులు ప్రధాన సూత్రధారిగా సంజయ్‌ని భావించి ఏ1గా పేర్కొన్నారు. పోలీసులు బండి సంజయ్‌పై నేరపూరిత కుట్ర తదితర కేసులు నమోదు చేశారు. తనపై తప్పుడు కేసులు పెట్టి అరెస్ట్ చేశారని ఆయన ఆరోపించారు. మెజిస్ట్రేట్ జారీ చేసిన రిమాండ్ ఆదేశాలను రద్దు చేయాలని... హైకోర్టులో ఆయన పిటీషన్ దాఖలు చేశారు. ఇరువురి వాదనలు విన్న అనంతరం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఈ కేసును పదో తేదీకి వాయిదా వేశారు. ఈ మేరకు సోమవారం విచారణ జరిగింది. మళ్లీ ఇప్పుడు 21 తేదీకి వాయిదా వేశారు.

## వారం - వర్జ్యం

**11-4-2023 మంగళవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
చైత్ర మాసం, కృష్ణ పక్షం, కార్తి రేవతి
పంచమి ఉ.06-30; త.షష్ఠి తె.04-40
జ్యేష్ఠ మ.12-19; వర్జ్యం లేదు
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** ఆర్థికంగా బాగుంటుంది. కుటుంబంతో ఉత్సాహంగా గడుపుతారు.

**వృషభం:** ఉద్యోగులకు పదోన్నతి. పనులు నిర్విఘ్నంగా పూర్తవుతాయి.

**మిథునం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**కర్కాటకం:** గృహ సౌఖ్యం. శారీరక, మానసిక వత్తిడికి లోనవుతారు.

**సింహం:** తీర్థ యాత్రలు చేస్తారు. ఆర్థికాభివృద్ధి బాగుంటుంది.

**కన్య:** వృథా సంచారం చేస్తారు. అదనపు ఆదాయానికై అన్వేషిస్తారు.

**తుల:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తినిస్తుంది. స్వల్ప అనారోగ్య సమస్యలుంటాయి.

**వృశ్చికం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. వ్యాపారులకు యథాతథం.

**ధనుస్సు:** వ్యాపారులకు సమస్యలుంటాయి. చర్చలు ఫలించే సూచనలున్నాయి.

**మకరం:** కుటుంబ సమస్యలు పరిష్కారం. శుభ వార్తలు వింటారు.

**కుంభం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. సంతాన ప్రాప్తి.

**మీనం:** ఉత్సాహంగా గడుస్తుంది. ముఖ్యమైన సమస్యలు పరిష్కారమవుతాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## జూపల్లి, పొంగులేటిపై
# సస్పెన్షన్ వేటు

>> పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి గత కొంతకాలంగా పార్టీకి వ్యతిరేకంగా విమర్శలు చేస్తున్నారు. ఆత్మీయ సమావేశాల పేరిట జిల్లాలోని తన వర్గం నేతలతో ఆయన భేటీ అవుతున్నారని సమాచారం. ఆయా సమావేశాల్లో కెసిఆర్ కుటుంబంపై ఆయన విమర్శలు చేశారని తెలిపింది. ఆ పరిణామాల నేపథ్యంలో జూపల్లి కృష్ణారావు,పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలను బిఆర్ఎస్ సస్పెండ్ చేసింది.

# లక్షకోట్ల భూ దోపిడి

>> వాస్తవానికి 15 ఎకరాలకు రూ.1500కోట్లు ఉంటే రూ.505కోట్లు మాత్రమే విలువ కట్టారని, 10శాతం అద్దె అంటే యేడాదికి రూ.50కోట్లు వసూలుచేయాల్సి ఉండగా, రూ.1.50లక్షల మాత్రమే ఇచ్చారన్నారు. సిఎం కెసిఆర్ భూ దోపిడిని సీరియల్ విడుదల చేస్తామన్నారు. లక్ష కోట్ల రూపాయలను సంపాదించారన్నారు. సిఎం దోపిడికి సహకరించిన సదరు ఏడుగురు అధికారులు ఊచలులెక్కపెట్టాల్సి వస్తుందన్నారు.

ఆరు నెలల్లో మా ప్రభుత్వం వస్తుందని, ఎవ్వరిని వదిలే ప్రసక్తి లేదన్నారు. సోమేష్‌కుమార్, అరవింద్‌కుమార్, జయేష్‌రంజన్, మేడ్చెల, రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌లు జైలుకు వెళ్లాల్సి వస్తుందన్నారు. ఖానామెట్‌లో యశోదా ఆసుపత్రి 150 ఎకరాల భూమి ఉండేది. అందులో కెసిఆర్ 60 ఎకరాలు మాఫియాకు కట్టపెట్టారని, మంగళవారం యశోదా ఆసుపత్రి కొల్లగొట్టిన భూములపై వివరాలు వెల్లడించనున్నట్లు తెలిపారు.

బిజెపి కార్పోరేట్ మోడల్ తీసుకొస్తే కెసిఆర్ మాఫియా మోడల్ తీసుకొచ్చారన్నారు. కెసిఆర్ కరోనా కంటే ప్రమాదకరమైన వైరస్ అన్నారు. అప్రమత్తంగా లేకపోతే మాఫియా మోడల్ రాజకీయాల్లోకి బలికావాల్సి వస్తుందన్నారు. మోడిని వదిలేస్తే ఎలా తయారైందో, కెసిఆర్‌ను వదిలేస్తే భవిష్యత్తు మాఫియా నీడల బతకాల్సి వస్తుందన్నారు. రెండు లక్షల కోట్ల బడ్జెట్‌లో లక్ష కోట్ల రూపాయల అవినీతి చేశారన్నారు. అదే 47లక్షల కోట్లు బడ్జెట్ ఉన్న దేశ రాజకీయాల్లో వస్తే ఎంత ప్రమాదకరమో ఆలోచించాలన్నారు. రాజకీయ జూదగాడు జాతీయ రాజకీయల్లోకి రావడం ప్రమాదకరం అన్నారు. ఎన్నికల ముందు, తరువాత కెసిఆర్ కుటుంబ ఆస్తులు ఎంతా అంటూ ప్రశ్నించారు. దీనిపై సిబిఐకి లేఖ రాస్తనన్నారు.

**SINGAM KUIL YELLOW MONDAY**
**DrawDate on:10/04/23**

DAY - SINGAM SERIES Dr No:182
1st Prize Rs.100000/- 561713
2nd Prize Rs.7000/- 83047
3rd Prize Rs.3500/-
07595 16601 32611 32690 60556
72269 75843 77456 86152 95426
4th Prize Rs.200/-
1558 2031 2721 3328 4938 5393 5427
6766 7541 8676
5th Prize Rs.100/-
0504 0624 1852 2107 3941 5074 5485
5514 7764 9035
6th Prize Rs.50/-
0066 1336 2630 4758 6142 7546 9064
0074 1402 2754 4761 6161 7568 9095
0090 1489 2813 4916 6328 7574 9115
0131 1526 2911 5017 6340 7655 9245
0211 1638 3110 5055 6343 7794 9518
0456 1795 3351 5208 6485 7886 9524
0479 1894 3487 5342 6513 8133 9526
0484 2135 3715 5454 6559 8375 9538
0528 2174 3728 5495 6686 8456 9553
0542 2194 4131 5765 6703 8740 9559
0661 2206 4210 5940 6767 8743
1024 2210 4396 6013 6873 8767
1086 2331 4445 6028 6878 8783
1216 2400 4552 6052 7033 8911
1290 2614 4571 6097 7275 8914

DAY - KUIL SERIES Dr No:182
1st Prize Rs.100000/- 295139
2nd Prize Rs.7000/- 55224
3rd Prize Rs.3500/-
02628 06689 08081 09178 66063
66599 72210 86823 88442 94713
4th Prize Rs.200/-
0204 0953 1666 2868 2914 3068 5953
6893 8932 9055
5th Prize Rs.100/-
0558 3680 4438 4694 6681 6809 8175
8672 8947 9623
6th Prize Rs.50/-
0152 1749 3034 4202 5517 7089 9151
0417 1925 3142 4258 5587 7101 9235
0783 2042 3190 4260 5738 7211 9283
0825 2245 3220 4355 5931 7338 9366
0862 2337 3243 4447 6032 7529 9399
0904 2620 3389 4577 6041 7566 9466
0930 2740 3560 4592 6098 7655 9701
0981 2767 3566 4615 6167 7898 9883
0991 2786 3638 4683 6171 8087 9916
1276 2880 3672 4911 6178 8288 9986
1284 2887 3822 4965 6305 8764
1347 2958 3885 5294 6482 8792
1359 2959 3998 5344 6825 8980
1386 3021 4144 5379 6872 8996
1604 3024 4173 5396 6885 9107

**ROSA DEAR ROYAL MONDAY**
**DrawDate on:10/04/23**

DAY - ROSA SERIES Dr No:182
1st Prize Rs.100000/- 352741
2nd Prize Rs.7000/- 21291
3rd Prize Rs.3500/-
05378 07148 09572 22456 38715
46338 46621 58497 67239 67812
4th Prize Rs.200/-
2666 2979 3168 4364 4964 5195 6599
7295 7456 9404
5th Prize Rs.100/-
1934 2257 2513 2555 3431 5950 6039
6699 9117 9948
6th Prize Rs.50/-
0050 1265 2158 3305 5665 7341 9063
0323 1274 2207 3377 5788 7408 9110
0401 1288 2266 3804 5898 7610 9144
0491 1338 2346 3900 6058 7745 9347
0492 1349 2370 3920 6186 7999 9399
0606 1398 2455 3952 6249 8080 9411
0750 1429 2535 4067 6291 8239 9753
0826 1461 2674 4621 6492 8438 9787
0827 1586 2743 4661 6627 8494 9951
0844 1635 2793 4906 6650 8631 9986
0901 1759 2883 5135 6667 8678
0962 1802 3076 5142 6711 8842
0981 1895 3200 5384 6753 8907
1036 1957 3230 5427 7136 8915
1061 1966 3268 5583 7244 9004

DAY - DEAR SERIES Dr No:182
1st Prize Rs.100000/- 726294
2nd Prize Rs.7000/- 47603
3rd Prize Rs.3500/-
10886 20987 28712 33722 35001
40146 46219 68303 95763 97463
4th Prize Rs.200/-
0603 1077 1932 3376 4610 5222 6523
6751 8921 9075
5th Prize Rs.100/-
0622 1129 2068 2338 3596 4452 6564
7323 7527 7961
6th Prize Rs.50/-
0015 1119 2316 3625 5486 7267 8899
0031 1169 2339 3628 5489 7475 8934
0035 1253 2348 3866 5552 7619 9269
0103 1273 2427 4028 6000 7815 9351
0234 1459 2453 4255 6011 7834 9526
0262 1561 2687 4541 6154 7992 9746
0295 1570 2730 4567 6356 8020 9849
0337 1590 2952 4739 6549 8033 9924
0352 1666 3082 4830 6576 8191 9931
0527 1780 3128 4861 6665 8198 9965
0606 1808 3150 5105 6803 8328
0641 1825 3219 5201 6819 8483
0846 1915 3249 5237 6886 8572
0902 1976 3444 5256 6972 8745
0965 2277 3476 5376 7027 8830

**THANGAM VAIRAM LUCK MONDAY**
**DrawDate on:10/04/23**

DAY - THANGAM SERIES Dr No:182
1st Prize Rs.100000/- 625485
2nd Prize Rs.7000/- 72062
3rd Prize Rs.3500/-
02803 08769 22972 26173 62874
73337 93798 97381 98845 98970
4th Prize Rs.200/-
0134 2228 3925 4280 5696 6208 6626
8133 9025 9907
5th Prize Rs.100/-
0100 1073 1164 1530 1846 1948 2020
2900 3901 4184
6th Prize Rs.50/-
0064 1203 2723 3742 5150 6898 9180
0108 1274 2729 3771 5197 6914 9188
0613 1297 2733 3830 5406 7038 9377
0624 1364 2836 3947 5525 7143 9511
0676 1426 2890 4205 5609 7291 9553
0713 1450 2899 4335 5625 7445 9612
0780 1531 2902 4509 5833 7506 9675
0824 1697 3068 4612 6048 7681 9770
0834 1887 3135 4614 6050 7714 9909
0847 2156 3245 4690 6073 7723 9915
0875 2184 3262 4692 6273 8081
0882 2192 3271 4704 6352 8371
0889 2292 3450 4747 6472 8772
0997 2489 3586 4899 6858 8915
1059 2650 3685 5024 6864 9168

DAY - VAIRAM SERIES Dr No:41
1st Prize Rs.50000/- 116236
2nd Prize Rs.7000/- 72536
3rd Prize Rs.3500/-
05964 09505 34676 42695 62293
71031 72311 75772 82790 88238
4th Prize Rs.200/-
0074 0471 2237 3267 3295 4788 6982
7672 7923 9883
5th Prize Rs.100/-
0673 1286 1357 5708 5794 5935 7174
7927 8529 8715
6th Prize Rs.50/-
0261 1370 3010 4789 5919 7641 9094
0355 1751 3167 4802 6110 7765 9382
0625 1851 3302 4818 6215 7836 9455
0714 2097 3336 4842 6225 7933 9514
0798 2113 3490 4867 6284 8019 9640
0811 2169 3631 4872 6316 8151 9650
0812 2298 3672 5001 6435 8197 9738
0829 2425 3727 5072 6605 8337 9768
0833 2430 3742 5132 6992 8373 9891
1005 2503 3878 5289 7111 8436 9982
1008 2526 3891 5342 7167 8500
1079 2773 3900 5566 7296 8501
1134 2820 3915 5631 7355 8729
1282 2928 4171 5650 7404 8909
1368 2968 4292 5741 7484 9065

**NALLANERAM MANI LUCK MONDAY**
**DrawDate on:10/04/23**

DAY - NALLANERAM SERIES Dr No:182
1st Prize Rs.50000/- 232153
2nd Prize Rs.7000/- 52021
3rd Prize Rs.3500/-
00403 05756 40248 48416 59183
60630 62914 76143 78168 91128
4th Prize Rs.200/-
2769 3940 4006 5134 6845 6850 7102
7366 8744 9477
5th Prize Rs.100/-
0105 1196 1254 1769 3861 6469 7777
8171 8306 8835
6th Prize Rs.50/-
0048 1462 2770 4071 6119 7683 9331
0090 1588 2773 4270 6214 7752 9437
0169 1642 2907 4410 6248 7754 9504
0218 1933 3052 4525 6358 7781 9610
0291 2083 3164 4605 6528 7878 9621
0326 2131 3322 4718 6663 7958 9673
0478 2142 3536 4721 6883 7993 9781
0485 2227 3785 4896 6896 8253 9838
0656 2261 3885 4940 6936 8277 9847
0857 2311 3892 4956 7088 8386 9850
0960 2362 3973 5050 7106 8458
0962 2464 3999 5185 7195 8554
1012 2496 4028 5458 7277 8861
1063 2623 4043 5543 7285 8940
1283 2636 4063 5622 7478 9147

DAY - MANI SERIES Dr No:41
1st Prize Rs.50000/- 647364
2nd Prize Rs.7000/- 90857
3rd Prize Rs.3500/-
12825 36123 39996 40078 41099
62691 74407 75275 88407 95825
4th Prize Rs.200/-
0072 1726 3160 4234 4710 5174 6821
7014 7260 9833
5th Prize Rs.100/-
0024 1447 1632 1711 3614 6807 7107
7519 7640 7915
6th Prize Rs.50/-
0014 1236 3286 4300 5277 7099 8041
0025 1445 3323 4521 5393 7113 8177
0179 1754 3344 4522 5445 7170 8322
0265 1868 3418 4534 5446 7283 8924
0365 1943 3428 4608 5454 7290 8976
0567 2274 3535 4622 5455 7298 9047
0599 2823 3581 4800 5660 7444 9163
0634 2936 3657 4897 5894 7611 9486
0656 2955 3808 4898 6071 7631 9814
0709 2959 3898 4912 6208 7758 9975
0711 3126 3955 4915 6280 7768
0729 3157 4104 4990 6287 7811
0740 3194 4135 5072 6720 7855
0770 3251 4162 5090 6902 7870
0999 3267 4285 5252 6908 7896

**KUMARAN VISHNU SUN MONDAY**
**DrawDate on:10/04/23**

DAY - KUMARAN SERIES Dr No:182
1st Prize Rs.50000/- 553253
2nd Prize Rs.7000/- 36406
3rd Prize Rs.3500/-
01145 09247 09314 15360 17574
20832 49300 52607 73147 78901
4th Prize Rs.200/-
0247 0287 2442 2798 2848 4149 5180
9157 9726 9973
5th Prize Rs.100/-
3118 3529 3687 5193 5724 6491 6542
6625 7368 7555
6th Prize Rs.50/-
0038 1373 3004 4500 6344 7627 9355
0046 1473 3228 4634 6435 7734 9362
0120 1479 3329 4671 6478 7755 9387
0252 1931 3476 4779 6485 7966 9485
0326 1941 3554 4809 6633 8124 9587
0529 1957 3604 4865 6685 8131 9696
0669 2072 3648 4866 6833 8241 9733
0794 2097 3774 5092 6998 8350 9806
0868 2154 4125 5160 7025 8432 9904
0992 2328 4236 5557 7079 8508 9989
1058 2433 4257 5564 7179 8663
1164 2679 4276 5664 7197 8753
1236 2691 4316 6069 7358 8754
1258 2812 4319 6180 7411 9050
1281 2989 4350 6328 7455 9235

DAY - VISHNU SERIES Dr No:182
1st Prize Rs.50000/- 765257
2nd Prize Rs.7000/- 62906
3rd Prize Rs.3500/-
05842 08612 12359 29784 33230
42038 43082 45566 76066 96600
4th Prize Rs.200/-
1272 1281 1466 2901 3110 5984 6933
7773 9501 9882
5th Prize Rs.100/-
0139 2022 2368 4163 4879 5660 5964
6637 8834 9288
6th Prize Rs.50/-
0259 1596 3886 4738 6097 7679 8838
0305 1833 3972 4770 6146 7681 8856
0390 2089 4058 4981 6277 7718 9076
0442 2347 4063 5063 6370 7881 9327
0620 2566 4076 5136 6512 7984 9487
0651 2588 4146 5185 6598 8016 9491
0706 2607 4183 5353 6653 8039 9705
0740 3298 4280 5380 6716 8056 9772
0802 3514 4302 5509 6827 8091 9808
0938 3530 4330 5552 6913 8142 9984
1174 3650 4392 5598 6992 8229
1222 3669 4398 5955 7472 8449
1429 3794 4513 5956 7488 8495
1563 3824 4570 5963 7644 8609
1570 3848 4699 6038 7653 8808

**SWARNALAXMI LION PEARL MONDAY**
**DrawDate on:10/04/23**

DAY - SWARNALAXMI SERIES Dr No:182
1st Prize Rs.50000/- 237639
2nd Prize Rs.7000/- 61213
3rd Prize Rs.3500/-
15955 26388 26723 37147 48264
59419 61544 72840 83510 94544
4th Prize Rs.200/-
1891 2671 3059 5476 5748 7330 8046
8107 9218 9458
5th Prize Rs.100/-
1114 1358 1370 2323 2755 3157 3655
6695 7339 8021
6th Prize Rs.50/-
0015 1104 2623 4388 5680 6873 9096
0036 1247 2834 4572 5827 7122 9149
0074 1335 2880 4609 5868 7274 9300
0091 1496 2912 4773 5891 7353 9319
0242 1531 3013 4829 6006 7446 9452
0531 1724 3142 4856 6017 7466 9495
0668 1739 3374 5110 6040 7641 9537
0706 2196 3506 5175 6100 7886 9684
0771 2295 3659 5187 6204 7985 9712
0776 2400 3760 5223 6232 8084 9998
0830 2459 3917 5280 6598 8190
1023 2488 4191 5382 6638 8312
1078 2521 4284 5405 6669 8620
1087 2588 4318 5430 6809 8925
1089 2620 4334 5501 6868 9093

DAY - LION SERIES Dr No:41
1st Prize Rs.50000/- 725971
2nd Prize Rs.7000/- 58145
3rd Prize Rs.3500/-
14449 25359 36504 47799 58622
69689 69962 71759 82699 93759
4th Prize Rs.200/-
3237 4024 5650 6110 7034 7536 7810
8041 8888 9597
5th Prize Rs.100/-
1744 3268 3835 6263 6591 6822 7106
7658 8909 9012
6th Prize Rs.50/-
0001 1309 3098 4621 6273 7780 9308
0063 1587 3371 4674 6320 7856 9311
0190 1968 3388 4798 6392 7861 9412
0198 2199 3420 4908 6446 7950 9471
0392 2313 3527 5048 6680 7957 9507
0450 2317 3696 5194 6720 7969 9512
0634 2548 3907 5201 6921 8083 9532
0653 2596 4108 5232 7069 8146 9753
0715 2785 4180 5432 7082 8644 9784
0801 2957 4200 5443 7097 8815 9839
0810 2984 4327 5535 7152 8858
0872 3004 4406 5623 7179 8877
0922 3020 4535 5814 7413 9201
1094 3045 4607 6133 7482 9246
1095 3054 4612 6152 7501 9298

## 8 విమానాలను రద్దు చేసిన ఎయిర్ ఇండియా ఆందోళనకు దిగిన ప్రయాణికులు

**శంషాబాద్ ఏప్రిల్10,ప్రభాతవార్త :** శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సిన 8 విమాన సర్వీసులను ఎయిర్ ఇండియా నిలిపివేసింది.దీనితో సోమవారం ప్రయాణించాల్సిన ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు.ఎయిర్‌పోర్టులో వారు ఆందోళనకు దిగారు.ముందస్తుసమాచారం ఇవ్వకుండా విమాన సర్వీసులను రద్దు చేయడం పట్ల ప్రయాణికులు తీవ్రఆగ్రహం వ్యక్తం చేశారు.తిరుపతి,చెన్నై ,బెంగళూరు, వైజాగ్,మైసూర్,విజయవాడ,తదితర ప్రాంతాలకు వెళ్లాల్సిన సర్వీస్‌లను తాత్కాలికంగా రద్దుచేశారు. దీంతో ఆందోళనకు దిగిన ప్రయాణికులకు సర్ది చెప్పి వారి విమాన చార్జీలను తిరిగి చెల్లిస్తామని చెప్పారు.

## వైఎస్ వివేకా హత్య కేసు హైకోర్టులో భాస్కర్ రెడ్డి, వివేకా పిఎ పిటిషన్లు దాఖలు

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో తెలంగాణ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేయడం కొనసాగుతూనే వుంది. ఈ కేసుకు సంబంధించి సోమవారం కడప ఎంపి అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి, వివేకానంద రెడ్డి వద్ద గతంలో పిఎగా పనిచేసిన కృష్ణా రెడ్డిలు వేరు వేరుగా పిటిషన్లు దాఖలు చేయగా దీనిపై విచారణ కూడా జరిగింది. భాస్కర్ రెడ్డి, కృష్ణారెడ్డిలు దాఖలు చేసిన పిటిషన్లలో ఒకేరకం ఫిర్యాదు వుండడం గమనార్హం. ఈ కేసులో సిబిఐ విచారణ అప్రూవర్‌గా మారిన దస్తగిరి వాంగ్మూలం మేరకు సాగుతోందని, ఇది ఎంతమాత్రం సరికాదని వారు తమ పిటిషన్లో కోరారు. ఇదే సమయంలో దస్తగిరి బెయి ల్‌ను రద్దు చేయాలని, అతను బయట వుండడం వల్ల అనేక సమస్యలు తలెత్తే వీలుందని భాస్కర్ రెడ్డి, కృష్ణారెడ్డిలు తెలిపారు. ఇక వివేకా హత్య కేసులో ప్రత్యక్ష సా క్షిగా వున్న రంగన్న వాంగ్మూలాన్ని సిబిఐ పరిగణలోకి తీసుకోలేదని, ఇది కూడా సరికాదని వారు తమ పిటిషన్లలో వెల్లడించారు. వివేకా హత్య జరిగిన రోజున సిసి టివిల్లోని ఫుటేజిలను కూడా సిబిఐ పరిశీలించలేదని, ఇదంతా కావాలని జరిగిందా? నిర్లక్ష్యం వహించారా? అనేది తేలాలని వారు కోరారు. దీనిపై విచారించిన హైకోర్టు తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. మరోవైపు ఇదే కేసులో వివేకానంద రెడ్డి తనయ డాక్టర్ సునీత దాఖలు చేసిన ఇంప్లీడ్ పిటిషన్‌ను విచారణకు హైకోర్టు అనుమతించింది. దీనిపైనా మంగళవారం విచారణ చేయనున్నట్లు ప్రకటించింది.

## నేటి నుంచి ధాన్యం కొనుగోళ్లు సరిహద్దులలో చెక్ పోస్టులు

### రెండు సీజన్‌లలో ధాన్యం కొంటున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

### 30లోగా సిఎంఆర్‌ను అప్పగించాల్సిందే

### యాసంగిలో దేశంలో సగం పంట తెలంగాణదే

### మంత్రులు హరీష్‌రావు, గంగుల కమలాకర్, నిరంజన్

**హైదరాబాద్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు రేపటి నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని మంత్రులు హరీష్‌రావు, గంగుల కమలాకర్, నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి జిల్లా స్థాయిలో కలెక్టర్లు కార్యాచరణ ప్రణాళికలు రూపొందించుకుని కొనుగోళ్లకు సిద్ధం కావాలని, రాష్ట్రంలో రైతుల పండించిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలన్నారు. ఇందుకోసం 7100 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, ధాన్యం దిగుబడికి అనుగుణంగా కేంద్రాలను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. యాసంగి ధాన్యం కొనుగోలు, సిఎంఆర్ సేకరణపై ఆయా జిల్లాల నఅదనపు కలెక్టర్, జిల్లా పౌరసరఫరాల అధికారులు, డిఎంలు, ఎఫ్‌సిఐ అధికారులతో సోమవారం బిఆర్‌కెఆర్ భవన్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలకర్, రాష్ట్ర వ్యవస్థాయ శాఖ మంత్రి ఎస్.నిరంజన్‌రెడ్డి ఉన్నత స్థాయిలో సమావేశంలో సమీక్షించారు. ఈ సమావేశంలో సంస్థ చైర్మన్ రవీందర్‌సింగ్‌తో పాటు సిఎస్ శాంతి కుమారి, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, పౌరసరఫరాల కమిషనర్ అనిల్‌కుమార్‌లతో పాటు రాష్ట్రంలోని అన్ని



సోమవారం ధాన్యం కొనుగోళ్లపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మంత్రులు

జిల్లాల అదనపు కలెక్టర్‌లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్ల కావాల్సిన ఏర్పాట్లను కలెక్టర్లు సిద్ధం చేసుకోవాలని, వచ్చే వారంలో ధాన్యం కొనుగోల్లపై సమీక్ష నిర్వహిస్తామన్నారు. యాసంగి సీజన్ సిఎంఆర్‌ను ఈ నెల 30వ తేదిలోగా మిల్లర్ల నుంచి సేకరించాలిని దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఇక నుంచి సిఎంఆర్ అప్పగించే విషయంలో ఏ మాత్రం ఆలస్యం జరిగినా ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న సిఎంఆర్‌ని అప్పగించి ఈ సీజన్‌కు సంబందించి ధాన్యాన్ని తీసుకోవాలని రైస్ మిల్లర్లకు సూచించారు. ఇప్పటి వరకు సిఎంఆర్‌లో పాల్గొనని మిల్లర్లను కూడా ఈ యాసంగి సీజన్ నుంచి భాగస్వామ్యం చేస్తున్నట్లు ప్రకటించారు. దేశంలో ఆయా రాష్ట్రాలలో రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో రెండు సీజన్‌లో కొనుగోలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అన్నారు. మంగళవారం నుంచి అదనపు కలెక్టర్లు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. రాష్ట్రంలో రోజురోజుకు ధాన్యం దిగుబడి, కొనుగోలు గణనీయంగా పెరుగుతుందన్నారు. 2014-15లో రూ.3392 కోట్లతో ధాన్యం సేకరిస్తూ 2020-21 నాటికి రూ.26,600కోట్లకు చేరిందన్నారు. తొమ్మిది సంవత్సరాలలో ఆరు రెట్ల ధాన్యం కొనుగోలు పెరగగా, ఈ రబీ సీజన్‌లో దేశంలో సగం పంట తెలంగాణ ఉండటం గర్వకారణం అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం రాకుండా సరిహద్దుల వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలని, ప్రస్తుతం ఉన్న చెక్‌పోస్టులను బలోపేతం చేయాలని మంత్రులు ఆదేశించారు. రైతులకు చెల్లింపులు ఆలస్యం జరగకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## దేశ సంపదను అదానీ, అంబానీలు కొల్లగొడుతున్నారు

### టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** దేశ సంపదను ఆదానీ, అంబానీలు కొల్లగొడుతున్నారని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 14న మంచిర్యాలలో జై భారత్ సత్యాగ్రహ బహిరంగ సభ ఏర్పాట చేస్తున్నామని, ఈ సభకు ఏఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే హాజరు కానున్నారన్నారు. రాహుల్‌గాంధీపై కేంద్రంలోని బిజెపి నిరంకుషంగా వ్యవహరిస్తుందన్నారు. మతం పేరులో బిజెపి లూటీ చేస్తుందని, దీన్ని ప్రశ్నించడమే సభ ఉద్దేశ్యం అన్నారు. బిజెపి, బిఆర్‌ఎస్‌ల మధ్య ఒప్పందంలో భాగంగనే డ్రామ నడుస్తుందన్నారు. ప్రధానిని కలిసి రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులను ఎందుకు నిలదీయలేదన్నారు. విభజన చట్టంలో కాంగ్రెస్ పొందుపరిచిన హామీలను ప్రశ్నించడం లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఏటిఎంలా మారిందని ఇప్పటి వరకు చర్యలే లేవు అన్నారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ తెరిచే దమ్ములేని మీరు విశాఖ స్టీల్‌కు టెండర్లు వేస్తారా? ఎవరిని మభ్యపెట్టడానికి చూస్తున్నారన్నారు. లిక్కర్ కేసులో కవిత వెనక నోటీసులు తీసుకున్న వారుఅరెస్టు అవుతారు? మరి ఈమెను ఎందుకు అరెస్టు చేయడం లేదన్నారు.

## మానవ సంబంధాలు తెలియని సిఎం కెసిఆర్‌కు 'బలగం' సినిమా అంకితం

### వరంగల్ సిపి లెక్క తేలుస్తాం

### తనకు బెయిల్ రావద్దని సిఎం ఎలా మాట్లాడతాడు

### 'బలగం' చిత్రాన్ని వీక్షించిన బండి సంజయ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** మానవ సంబంధాలు తెలియని సిఎం కెసిఆర్‌కు 'బలగం' సినిమా అంకితమని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ లోకసభ సభ్యుడు బండి సంజయ్ అన్నారు. చలనచిత్రరంగంలో ఒక్కసారిగా చరిత్ర సృష్టించిన' బలగం' చిత్రాన్ని బండి సంజయ్ సోమవారం ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లోని దేవి థియేటర్‌లో మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, పార్టీ రాష్ట్ర నేతలు వెంకటరెడ్డి, రామ్‌నగర్ కార్పొరేటర్ రవిచారి, నల్లకుంట కార్పొరేటర్ వై.అమృత, బిజెపి నేతలు వనం రమేశ్, జి.ఆనంద్‌గౌడ్, కన్నె రమేశ్‌యాదవ్, అంబర్‌పేట అసెంబ్లీ కన్వీనర్ ఎం.సోమ్రాజు, గాంధీనగర్ బిజెపి అధ్యక్షుడు రత్నాసాయిచంద్, వందలాది మంది కార్యకర్తలతో కలిసి వీక్షించారు. బండి సంజయ్ ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌కు రావ డంతో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు, కార్యకర్తలతో థియేటర్ ప్రాంగణం హోరెత్తింది. చిత్రాన్ని వీక్షిస్తున్న సమయంలో కొంత భావోద్వేగానికి లోనయ్యారు. చిత్రాన్ని వీక్షించిన అనంతరం బండి సంజయ్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అటు సిఎం కెసిఆర్‌కు చురకలను అంటిస్తూ ఇటు వరంగల్ పోలీసు కమిషనర్ రంగనాథ్‌కు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. 'బలగం' సినిమా అద్భుతంగా ఉంది, మా కరీనంగర్‌కు చెందిన వేణు డైరెక్షన్‌లో వచ్చిన ఈ చిత్రంలో మానవ సంబంధాలు, కుటుంబ బాధ్యతల గురించి చక్కగా చూపించారు. మన హిందూ సనాతన ధర్మాన్ని కళ్ళకుకట్టినట్లు చూపించారు. మనిషి బతికున్నప్పుడు, చనిపోయాక ప్రాముఖ్యతను బాగా చూపించారు. ప్రస్తుత సమాజంలో ఒకరు చనిపోతే దాన్ని 11 రోజులు పండుగలలా చేసుకుంటున్నారు, కానీ దాని ప్రాముఖ్యత ఎవరికి తెలియదని, పిట్టకి పెడుతున్నారు కానీ కానీ కాకి ముట్టిందా లేదా అని పట్టించుకోవట్లేదు', 'పేరు, పబ్లిసిటీ, కలెక్షన్స్ కోసం చూడకుండా ఒక మంచి సినిమాను తీసిన వేణుకు అభినందనలు తెలిపారు. గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన వేణు ఇప్పుడు నలుగురికి ఉపాధి కల్పిస్తున్నాడని, ఈ సినిమా సిఎం కెసిఆర్ చూడాలని, చూసి బంధాలు, వాటి విలువలు తెలుసుకోవాలని సలహా ఇచ్చారు. గతంలో రేవంత్‌రెడ్డిని తన బిడ్డ పెళ్లిని చూడకుండా చేసిందని మండిపడ్డారు. రాష్ట్రంలో నిరుద్యోగం తప్ప ఇంకేమి లేదని, విద్యార్థులు వారి తల్లిదండ్రులపై లాఠీచార్జ్, తెలంగాణ ప్రజలను దోచుకుంటున్న, విద్యార్థులు వారి తల్లింద్రులపై లాఠీ చార్జ్ చేసిన మూర్ఖుడన్నారు. తనకు బెయిల్ రావద్దని ఎలా సిఎం మాట్లాడుతారని, తన ఫోన్‌ను ఎవరు ఎత్తుకు వెళ్తారు, పోలీసులే తన ఫోన్‌ను దొంగిలించారని ఆరోపించారు. ప్రశాంత్ వాట్సాప్ చేస్తే తాను సాయంత్రం 5 గంటలకు చూసుకున్నానని అంటున్నారు, కాని పరీక్ష 11.30కి అయిపోయింది కదా అని అన్నారు. వరంగల్ సీపీ రంగనాథ్‌ను వదిలిపెట్టే ప్రసక్తేలేదని, ఆయన విజయవాడ, ఖమ్మం, వరంగల్‌లో ఏమేమి దందాలు చేసాడో తెలుసునని, అన్ని బయటకు తీసుకొస్తామన్నారు. అమాయకులపై ఆరోపణలు తప్పా ఇంకేవి చేయలేదని విమర్శించారు. దమ్ముంటే తనపై చేసిన ఆరోపణలకు ఆధారాలు చూపించాలని బండిసంజయ్ సవాల్ విసిరారు. వైజాగ్ ఉక్కు ప్లాంట్‌కు కెసిఆర్‌కు ఏమి అవసరమని బండి సంజయ్ ప్రశ్నించారు. నిజామ్ షుగర్ ఫ్యాక్టరీ తెరవమంటే తెరవడు, కానీ పక్కనోళ్ళవి కావాలా అని చురకలంటించారు. బయ్యారం ఫ్యాక్టరీ తెరిచి 20వేల మందికి ఉద్యోగాలు ఇస్తా అని కెసిఆర్ 2018లో హామీ ఇచ్చారని, ఇంతవరకు నెరవేర్చలేదని, అటు సింగరేణిలో 20వేల కోట్లను డైవర్ట్ చేశాడని,62వేల ఉద్యోగాల సంఖ్య ఇవాళ సగానికి తగ్గించారని మండిపడ్డారు. కాగా చిత్రం చూసిన తర్వాత విడిపోయిన కుటుంబాలు కూడా కలుస్తున్నాయి.



సోమవారం ఆర్టీసిక్రాస్‌రోడ్‌లోని సంధ్యాథియేటర్‌లో బలగం సినిమాను వీక్షిస్తున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

## అఖిల పక్షాలన్నీ ఏకమైతేనే కెసిఆర్ మెడలు వంగుతాయి

### 17న ఇందిరాపార్క్ వద్ద నిరాహార దీక్ష: వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు షర్మిల




సోమవారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో టి సేవ లోగోను ఆవిష్కరిస్తున్న షరిల తదితర నేతలు

**హైదరాబాద్, ఏప్రిల్ 10,ప్రభాతవార్త:** కెసిఆర్ మెడలు వంచాలంటే అఖిలపక్షాలన్నీ ఏకమైన రాష్ట్రప్రభుత్వంపై పోరాటం చేయాలని వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఈమేరకు సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో వైఎస్సార్‌టిపి ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. దీనికి కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్, ప్రజా గాయకుడు గద్దర్‌తోపాటు వివిధ ప్రతిపక్ష, వామపక్ష, విద్యార్థి యువజన, ప్రజాసంఘాల నాయకులు హాజరయ్యారు. ఈసందర్భంగా షర్మిల టిసేవ్ లోగోను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాజకీయ సిద్ధాంతాలను పక్కన పెట్టి కలిసి పోరాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. తెలంగాణ బిడ్డల ఉద్యోగాల కోసం పోరాటం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని అందుకే టిసేవ్ ఫోరం ఏర్పాటు చేశామన్నారు. ఈ ఔ ఫోరం ద్వారా ఉద్యోగాలు, విద్యార్థుల ఫీజు రియంబర్స్‌మెంట్ ,హాస్టల్ వసతులు తదితర అంశాలపై పోరాటం చేస్తామన్నారు. తెలం గాణలోని కొత్తజిల్లాలు, మండలాలు ఏర్పాడినప్పటి నుంచి లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాల్సి ఉందన్నారు. బిస్వాల్ కమిటీ రాష్ట్రంలో 1.91 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని చెబితే కెసిఆర్ అసెంబ్లీలో నిలబడి 80వేల ఉద్యోగాలు భర్తీ అని రెండేళ్ల క్రితం చెప్పి అందులో ఇప్పటివరకు 43వేల ఉద్యోగాలకు మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చారన్నారు. అలాగే పేపర్ లీకేజీ కారణంగా గ్రూప్1 పరీక్షలు గంగరగోళంలో పడ్డాయన్నారు. టిఎస్‌పిఎస్సీ లీకేజీ వ్యవహారంపై సిబిఐతో విచారణ జరిపించాలని ఆమె డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో ఇంటికొక ఉద్యోగం అని చెప్పికెసిఆర్ తన ఇంట్లో వారందిరికీ ఉద్యోగాలు ఇచ్చుకున్నాడని మండిపడ్డారు. ప్రతిపక్షాలన్నీ కలిసి కెసిఆర్ మెడలు వంచాల్సిన అవసరం ఉందని అందుకే ఈనెల 17న ఇందిరాపార్క్ వద్ద 48గంటల నిరాహార దీక్ష చేపట్టన్నుట్లు ప్రకటించారు.అలాగే అన్ని పార్టీలు, సంఘాలతో కలిసి సచివాలయాన్ని ముట్టడిస్తామన్నారు. ప్రజాగాయకుడు గద్దర్ మాట్లాడుతూ పార్టీ స్థాపించక ముందే నిరుద్యోగ సమస్యను భుజానెత్తుకున్న షర్మిలను అభినందించారు. టిసేవ్ పోరాటంలో అన్ని పార్టీలు ఆచరణ సారూప్యత పాటించాలని యువత ఆలోచించి ఓట్లేస్తే ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదన్నారు. కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ మాట్లాడుతూ విద్యార్థుల కోసం రాజకీయాలు పక్కకు పెట్టాలని ఫోరం ఎవరు ఏర్పాటు చేసినా అందరం కలిసి నిరుద్యోగుల పక్షాన పోరాడాలని వేదిక ఏదైనా కలిసికట్టుగా కార్యాచరణ ప్రకటించాలన్నారు.

ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు బల్మూరి వెంకట్ మాట్లాడుతూ టిఎస్‌పిఎస్సీ పేపర్లను మార్కెట్‌లో పల్లీలు అమ్మినట్లు అమ్ముతున్నారన్నారు. పేపర్ లీకేజీపై సిట్ విచారణ జరుగుతుండగానే కెటిఆర్ దోషుల ప్రకటన చేశారని సిట్ దర్యాప్తులో తెలియని దోషులు కెటిఆర్‌కు ఎలా తెలుసిన ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ వేములపల్లి వెంకటరామయ్య, పిడిఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు మహేశ్, బిసి యువజన సంఘం అధ్యక్షులు కనకాల శ్యాంకురుమ, గిరిజన శక్తి నాయకుడు శరత్ నాయక్,ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలీ తదితరులు పాల్గొన్నారు.

## భారీగా విద్యుత్ డిమాండ్

### బొగ్గు కొరత లేకుండా 156 మిలియన్ టన్నుల సరఫరా

### పూర్తి సామర్థ్యంతో థర్మల్ కేంద్రాల్లో ఉత్పత్తి

### ఈ వేసవిలో 300 గిగావాట్లకు చేరే అవకాశం

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** ఈ వేసవి కాలంలో ఇప్పటికే సాధారణ ఉష్ణోగ్రతలకు మించిన ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో విద్యుత్‌కు భారీ స్థాయిలో డిమాండ్ పెరుగుతోంది. దీంతో విద్యుత్ డిమాండ్ 300 గిగావాట్లకు చేరుకునే అవకాశం ఉందని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారులు అంచనా వేశారు. ఈ నేపథ్యంలో విద్యుత్ వినియోగం పెరుగుతున్నందున ఉత్పత్తి సంస్థలైన థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు కొరత రాకుండా ప్రభుత్వ యాజమాన్యంలోని కోల్ ఇండియా లిమిటెడ్ (సిఐఎల్) చర్యలు చేపట్టింది. దేశంలో విద్యుత్ కొరతను ఎదుర్కొనడానికి మార్చి 16 నుండి జూన్ నెల 15వ తేదీ వరకూ పూర్తి సామర్థ్యంతో దేశంలోని అన్ని థర్మల్ విద్యుత్ ప్లాంట్లు పనిచేసేందుకు స్వదేశీ బొగ్గుతో పాటుగా, దిగుమతి చేసుకున్న బొగ్గును కూడా ఉపయోగించాలని ఇప్పటికే విద్యుత్ మంత్రిత్వ శాఖ అన్ని విద్యుత్ ఉత్పత్తి సంస్థలను ఆదేశించింది. తెలంగాణతో సహా దేశంలోని పలు ప్రాంతాల్లో సాధారణ ఉష్ణోగ్రతల కారణంగా విద్యుత్ డిమాండ్ రికార్డు స్థాయిలో పెరగడంతో విద్యుత్ చట్టంలోని సెక్షన్ 11 కింద ఈ ఆదేశాలను జారీ చేసింది. దేశ వ్యాప్తంగా బొగ్గు ఆధారిత విద్యుత్ ప్లాంట్ల ద్వారా 70 నుండి 80 శాతం మేర కరెంటును ఉత్పత్తి అవుతోంది. ఈ నేపథ్యంలో ఏప్రిల్ నుండి జూన్ నెల త్రైమాసికంలో విద్యుత్ రంగానికి 156 మిలియన్ టన్నుల బొగ్గును సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది. కాగా ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు నిర్దేశించిన 610 మిలియన్ టన్నుల వార్షిక పంపిణీ లక్ష్యంలో 156 మిలియన్ టన్నుల బొగ్గు 25.6 శాతం కావడం విశేషం. విద్యుత్ రంగానికి దేశీయ బొగ్గు డిమాండ్ మొత్తం 821 టన్నుల మేర అవసరం ఉంటుందని అంచనా వేసింది. దేశీయ బొగ్గు ఉత్పత్తిలో 80 శాతానికి పైగా ఉన్న కోల్ ఇండియా విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు పొడి ఇంధనాన్ని సరఫరా చేస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే విద్యుత్ ప్లాంట్లకు కనీసం 115 టన్నుల దేశీయ బొగ్గు అందుబాటులో ఉన్నట్లు అంచనా. ఇందులో 68 టన్నుల కోల్ ఇండియా వద్ద, మరో 32 టన్నుల ప్లాంట్ల వద్ద అందుబాటులో ఉన్నట్లు బొగ్గు మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. అలాగే ప్రైవేటు సంస్థలు, గూడ్స్ షెడ్‌లు, పోర్టులు, క్యాప్టివ్ గనుల్లో దాదాపు 12 టన్నుల మేర బొగ్గు ఉన్నట్లు అంచనా వేస్తోంది. మరోపక్క మార్చి నుండి మే నెల వరకూ ఈశాన్య, తూర్పు, మధ్య, వాయువ్య భారతదేశంలోని చాలా ప్రాంతాల్లో సాధారణ కంటే మించిన ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఇప్పటికే సాధారణం కంటే ఎక్కువగా 6.5 డిగ్రీల సెల్సియస్, కొన్ని చోట్ల అంతకన్నా ఎక్కువగా గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, దీన్ని దృష్టిలో ఉంచుకుని థర్మల్ పవర్ ప్లాంట్లకు బొగ్గు సరఫరా విషయంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణతో సహా దాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించింది. కాగా గత వేసవి కాలంలో దేశంలో కరెంటు డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తి చేసే విషయంలో విద్యుత్ ఉత్పత్తి సంస్థలు బొగ్గు కొరతను ఎదుర్కొన్నాయి. అలాగే గత 2022-23లో త్రైమాసికంలో అధిక విద్యుత్ డిమాండ్ అంచనాలతో పోలిస్తే బొగ్గు సరఫరా 42.5 మిలియన్ టన్నుల డిమాండ్ తగ్గగా, గనుల నుండి బొగ్గు ఉత్పత్తి తక్కువ కారణంగా అంతకు ముందు అంచనా వేసిన దాని కంటే 15 శాతం ఎక్కువ. దీంతో థర్మల్ ప్లాంట్లకు విద్యుత్ ఉత్పత్తి నిమిత్తం 565 టన్నుల మేర బొగ్గుకు డిమాండ్ పెరిగినప్పటికీ, గత నెలాఖరు నాటికి 554 టన్నుల చొప్పున సరఫరా చేసినట్లు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారులు వెల్లడించారు.

## పూలే ఆశయాలు,కార్యాచరణ నేటికి స్ఫూర్తిదాయక: సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్10:** ఈ దేశంలో మనుషులంతా అన్ని రంగాల్లో సమానత్వంతో జీవించాలని,ఆధిపత్య విలువలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ తన జీవితాన్ని ధారపోసిన భారతీయ సామాజిక తత్వవేత్త,మహాత్మా జ్యోతిరావు గోవిందరావు పూలే ఆశయాలు, కార్యాచరణ నేటికి స్ఫూర్తిదాయకమేనని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. మహాత్మాజ్యోతిబా పూలే 197వ జయంతి సందర్భంగా ఈ దేశానికి పూలే చేసిన సేవలు,త్యాగాలను సిఎం కెసిఆర్ స్మరించుకున్నారు. వర్ణ,లింగ వివక్షకు వ్యతిరేకంగా,దళిత,గిరిజన,బహుజన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా జ్యోతిబా పూలే దాదాపు రెండు వందల ఏండ్ల క్రితమే కార్యాచరణ చేపట్టారని సిఎం అన్నారు. వారు అనుసరించిన సామాజిక సమానత్వ పంథా,నాటి భారతీయ సమాజంలో కొనసాగుతున్న సాంప్రదాయ సామాజిక విలువలను, వ్యవస్థలను సమూలంగా మార్చివేసేందుకు బాటలు వేసిందని సిఎం తెలిపారు. గుణాత్మక మార్పు దిశగా... దేశంలోని స్త్రీలు,దళిత బహుజనులు ఉద్యమించేలా పూలే కార్యాచరణ పురికొల్పిందని సిఎం కెసిఆర్ అన్నారు. మహాత్మా పూలేను డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ స్వయంగా తన గురువుగా ప్రకటించుకున్నారని సిఎం గుర్తు చేసుకున్నారు. జ్యోతిరావు పూలే వంటి మహనీయుల ఆశయాలను నెరవేర్చేదిశగా తెలంగాణ ప్రభుత్వం తన ప్రాధాన్యత క్రమాన్ని రూపొందించుకుని అభివృద్ధి సంక్షేమ కార్యాచరణను అమలు చేస్తున్నదని సిఎం కెసిఆర్ అన్నారు. జ్యోతిబా పూలే అందించిన స్ఫూర్తితో...' వికాసమే వివక్షకు విరుగుడు' అనే విధానాన్ని అనుసరిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడుతున్నదని సిఎం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో నేడు తెలంగాణలోని దళిత,గిరిజన, బడుగు,బలహీన వర్గాలు, మహిళలు... సామాజికంగా,ఆర్థికంగా,రాజకీయంగా, సాంస్కృతికంగా,విద్యాపరంగా మెరుగైన ఫలితాలు సాధించి సామాజిక సమానత్వ దిశగా పురోగమిం చాయని సిఎం పేర్కొన్నారు. అణగారిన వర్గాలు,బహుజనుల సమగ్ర వికాసానికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు వారి సామాజిక,ఆర్థిక ఆత్మగౌరవాలను ద్విగుణీకృతం చేస్తున్నాయని సిఎం అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న ఈ కృషి వెనుక మహాత్మా పూలే ఆదర్శాలు,ఆశయ సాధన లక్ష్యాలు ఇమిడి ఉన్నాయని సిఎం అన్నారు. తెలంగాణలో సాధిస్తున్న విజయాలు దేశానికి ఆదర్శంగా నిలిచిన నేపథ్యం లో భారత సమాజంలో అన్ని రంగాల్లో, అన్ని వర్గాలకు సమానత్వం ఆవిష్కరించే దిశగా తెలంగాణ ప్రభుత్వం తన కార్యాచరణను కొనసాగిస్తూనే ఉంటుందని సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు.



## కెసిఆర్ సమక్షంలో బిఆర్‌ఎస్‌లో మహారాష్ట్ర నేతల చేరికలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్10:** భారత రాష్ట్ర సమితి(బిఆర్‌ఎస్)లో చేరికల పర్వం కొనసాగుతున్నది. బిఆర్‌ఎస్ విధానాలతో ఆకర్షితులైన పలు పార్టీ నాయకులు,ప్రముఖులతో బిఆర్‌ఎస్ పార్టీ రోజురోజుకీ దేశ వ్యాప్తంగా విస్తరిస్తున్నది. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర సీనియర్ రాజకీయ నాయకులు,మాజీ ఎమ్మెల్యే,బిఆర్‌ఎస్ నాయకులు శంకర్న ధోంగే నేతృత్వంలో మహారాష్ట్రకు చెందినపలువురు సీనియర్ రాజకీయ నాయకులు,మాజీ ఎమ్మెల్యేలు,ప్రముఖులు సోమవారం ప్రగతిభవన్‌లో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సమక్షంలో గులాబికండువాలు కప్పుకొని బిఆర్‌ఎస్‌పార్టీలో చేరారు. బిఆర్‌ఎస్ పార్టీలో చేరిన వారిలో ఎన్సీపీ రాష్ట్రకార్యదర్శి ప్రదీప్ సలుంఖే,మాజీ ఎమ్మెల్యే సంగీత వి థోంబరే భర్త విజయ థోంబరే, ముఖేడ్ ఎమ్మెల్యేగా పోటీ చేసిన నానా సాహెబ్ జాదవ్, జెడ్పీ మెంబర్ శివ మొహోద్, మాజీ సభాపతి సుశీల్ ఘోటె,మాజీ జెడ్పీ మెంబర్ దేవానంద్ మూలె,నాందేడ్ కార్పొరేటర్ శ్రీనివాస్ జాదవ్‌తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, మహారాష్ట్ర బిఆర్‌ఎస్‌నాయకులు శివరాజ్‌ధోంగే తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై అఘాయిత్యం..ఇద్దరు కీచకులకు జైలు

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** తమకు పరిచయం వున్న మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడిన ఇద్దరు కీచకులకు షీ బృందాల పోలీసులు జైలుకు తరలించి న ఘటన ఇది. దీనికి సంబంధించిన వివరాలను అదనపు పోలీసు కమిషనర్ (క్రైం అండ్ సిట్) ఏ.ఆర్ శ్రీనివాస్ సోమవారం మీడియాకు వెల్లడించారు. మొదటి ఘటనలో రంగారెడ్డి జిల్లా కందుకూరుకు చెందిన ప్రదీప్‌రెడ్డి (24) అనే యువకుడు తనకు పరిచయం వున్న యువతితో సన్నిహితంగా వుంటూ తన ఇంట్లో పార్టీ వుందని పిలిచి కూల్ డ్రింక్‌లో మత్తుమందు కలిపి ఆమె స్పృహ కోల్పోయేలా చేశాడు. అనంతరం ఆమెను వివస్త్రను చేసి వీడియో తీసి బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు గుంజసా గాడు. దీనిపై బాధితురాలు షీ బృందాలకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసిన షీ బృందాల పోలీసులు నిందితుడు ప్రదీప్ రెడ్డిని అరెస్టు చేసి కోర్టులో హాజరు ప రిచారు. అనంతరం న్యాయమూర్తి ఆదేశాల మేరకు నిందితుడిని చంచల్‌గూడ జైలుకు తరలించారు.కాగా రెండవ ఘటనలో మణికొండకు చెందిన గౌతం వినయ్ (26) అనే యువకుడు తనతో స్నేహంగా వున్న యువతిని ప్రేమ పేరుతో వంచించి గర్భవతిని చేశాడు. అనంతరం ఆమెను పెళ్లి చేసుకోకుండా గర్భస్రావం చేయించాడు. దీనిపై బాధితురాలు షీ బృందాలకు ఫిర్యాదు చేయగా కేసునమోదు చేసిన షీ బృందాల పోలీసులు నిందితుడు గౌతంవినయ్‌ను అరెస్టుచేసి కోర్టులో హాజరు పరిచారు. అనంతరం న్యాయమూర్తి ఆదేశాలమేరకు నిందితుడినిచంచల్‌గూడజైలుకు తరలించారు.

### మహిళను వేధించిన ముగ్గురు జైలు పాలు

కాగా మరోఘటనలో పాత బస్తీ లోని చార్మినార్ వద్ద ఓ మహిళను ముగ్గురు వ్యక్తులు నిత్యం అదేపనిగా వేధించసాగారు. దీనిపై బాధితురాలు షీ బృందాల పోలీసులను ఆశ్ర యిం చింది. ఈఫిర్యాదుపై రంగంలో దిగిన షీబృందాలు ఆరాతీయగా బాధి తురాలు చెబుతున్నది నిజమేననితేలింది. ఈ మహిళను వేధిస్తున్న జీడిమెట్ల కుచెందిన సంతోష్ (32), చింతల్‌కుంటకు చెందన మహమ్మద్ (35), ఉప్పు గూడకు చెందిన సత్యంచారి (39)లను అరెస్టుచేశారు. ఈ ముగ్గురు ప్రైవేటు ఉద్యోగులు కావడం గమనార్హం. ముగ్గురు నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు.అనంతరం న్యాయమూర్తి ఆదేశాల మేరకు నిందితుడిని చంచల్‌గూడ జైలుకు తరలించారు. మహిళలు తమకు ఎదురయ్యే ఇబ్బందులపై ధైర్యంగా ఫిర్యాదు చేయాలని అదనపు పోలీసు కమిషనర్ (క్రైం అండ్ సిట్) ఏ.ఆర్ శ్రీనివాస్ కోరారు.

## ఇంటి నిర్మాణ అనుమతుల జాప్యం చేసిన 29 మంది అధికారులకు జరిమానా


**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్10:** రాష్ట్రంలో భవన నిర్మాణ అనుమతులను సకాలంలో అందించాలన్న టిఎస్ బిపాస్ చట్టానికి విరుద్దంగా అనుమతులకై దరఖాస్తులు అందిన 15 రోజులకు కూడా అనుమతులు జారీ చేయని 29 మంది మున్సిపల్ కమిషనర్లు,సైట్,టెక్నికల్ వెరిఫికేషన్ అధికారులకు ఒక్కొక్కరికి రూ,3000ల జరిమానా విధించి,వారి జీతాల నుంచి రికవరీ చేయాలని రాష్ట్ర మున్సిపల్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్‌కుమార్ ఆయా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. భవన నిర్మాణ అనుమతుల జారీలో నిర్ధారిత సమయాన్ని మించి జాప్యం చేసిన అధికారుల వివరాలను జిల్లా కలెక్టర్ల అధ్యక్షతన గల జిల్లా స్థాయి టిఎస్ బీపాస్ కమిటీలు ప్రభుత్వానికి పంపిన నివేదికను ప్రభుత్వం సమీక్షించింది. ఈ జాప్యానికి కారణమైన నలుగురు మున్సిపల్ కమిషనర్లు, 13 మంది సైట్ టెక్నికల్ వెరిఫికేషన్ అధికారులు, 10 మంది సైట్ వెరిఫికేషన్ అధికారులకు జరిమానా విధించాలని ఆదేశించినట్లు అర్వింద్‌కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు హను మకొండ, మేడ్చల్, మహబూబ్‌నగర్,రంగారెడ్డి, సూర్యపేట, వరంగల్,యాదాద్రి జిల్లాల కలెక్టర్లను ఆదేశిస్తూ రాసిన లేఖలో అర్వింద్‌కుమార్ పేర్కొన్నారు.

# వార్త

అర్హతలేనివారే పొగడ్తలంటే అత్యాశ పడతారు.
-ప్లూటార్క్

## మళ్లీ కరోనా ఘంటికలు!

జాగ్రత్తలు తీసుకోవడానికి, భయపడడానికి చాలా వ్యత్యాసంఉంది. జాగ్రత్తల పేరుతో భయపెట్టడం,భయపడడంఏమాత్రం సమంజసంకాదు. ఇప్పటికే మానవ జీవనాన్ని చిన్నాభిన్నం చేసిన కరోనారక్కసి మరోసారి ప్రజారోగ్యంపై దాడిచేసే అవకాశాలున్నాయని వైద్యనిపుణుల అంచనాలు ఆందోళన కలిగిస్తున్నాయి. దేశంలో ప్రస్తుతం చాపకింద నీరులా విస్తరిస్తున్న కరోనా ఇప్పటికే వేలాది మందిని అస్వస్థతపాలు చేసింది.మరణాల శాతం తక్కువగా ఉన్నా విస్తరణ మాత్రం రోజురోజుకు పెరిగిపోతున్నది. వేలాది కేసులు నమోదు అవుతున్నాయి.కొవిడ్ కేసులు క్రమంగా పెరుగుతుండడంతో కేంద్రపెద్దలు అప్రమత్తమయ్యారు. తీసుకోవాల్సిన చర్యల గూర్చి కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్సుక్ మాండవీయ మొన్న శుక్రవారం రాష్ట్రాలతో సమీక్షలు నిర్వహించారు.దేశంలోని రాష్ట్రాల ఆరోగ్య మంత్రులు, ఉన్నతస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ద్వారా చర్చించి క్షేత్రస్థాయిలో పరిస్థితులు తెలుసుకొని అనుగుణంగా తీసుకోవాల్సిన చర్యలగూర్చి సూచనలిచ్చారు.శ్వాససంబంధిత ఇన్ఫెక్షన్ కేసుల వ్యాప్తిని ప్రత్యేకశ్రద్ధతీసుకొని గమనిస్తూ ఎప్పటికప్పుడు వైరస్వ్యాపిస్తున్న ప్రాంతాలను గుర్తించి దాన్ని కట్టడిచేసేందుకు అవసరమైన అన్నిచర్యలు తీసుకోవాలని రాష్ట్రప్రభుత్వాలకు సలహా ఇచ్చారు. కొవిడ్ నిర్ధారణ పరీక్షలు పెంచడమేకాకుండా అవసరమైన వారందరికీ టీకాలు ఇవ్వాలని కూడా ఆయన ఆదేశించారు.జిల్లాల్లోని అధికార యంత్రాంగాలను ఆరోగ్యశాఖ అధికారులతో వైద్యసదుపాయాల సన్నిద్ధతపై సమీక్షించి పర్యవేక్షించాలని ఆరోగ్యశాఖ మంత్రులను కోరారు.దేశంలో కరోనా విజృంభణ సమయంలో గతంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ఎలా పనిచేశాయో ఇప్పుడు అదే స్ఫూర్తితో ముందడుగు వేయాలని సూచించారు. భారత్లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా రోజురోజుకు కరోనా కేసులు పెరుగుతున్నాయి. ఇప్పటికే అధికార అంచనాల ప్రకారమే దాదాపు తొంభైవేల కేసులకుపైగా నమోదయ్యాయి. ప్రస్తుతం విస్తరిస్తున్న వ్యాధికారణాలవుతున్నాయని అనుమానిస్తున్న ఎక్స్బీబీ1.5, బీక్యూ1, బీఎ2.5, సిహెచ్11 తదితర వేరియంట్లపై ప్రపంచ ఆరోగ్య సంస్థ నిరంతరం కొనసాగిస్తున్నది. మొన్న శుక్రవారం రికార్డు స్థాయిలో ఆరువేలకుపైగా కేసులు భారత్లో నమోద య్యాయి. పధ్నాలుగు మంది మృత్యువాతపడ్డారు. మహారాష్ట్రలో ముగ్గురు, కర్ణాటక, రాజస్థాన్లో ఇద్దరు చొప్పున, ఢిల్లీ,గుజరాత్, హర్యానా, హిమాచల్ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, పంజాబ్, కేరళలో ఒక్కొక్కరు చొప్పున ప్రాణాలు కోల్పోయినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది.ఇదే కాదు మరికొన్ని వైరస్లు కూడా విజృంభిస్తున్నాయి. సాధారణంగా పదిహేనేళ్లలోపు యువతీయువకులు యాభైఏళ్లు దాటినవారు వీటి బారినపడుతుంటారు.కానీ ఇటీవల వస్తున్న ఇన్ఫ్లుయేంజలాంటి ఈసారి వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఇంట్లో ఇద్దరో,ముగ్గురో జలుబు, దగ్గు, గొంతునొప్పి, జ్వరం, తదితర లక్షణాలతో బాధ పడుతున్నారు. దేశవ్యాప్తంగా ఇటీవలఆస్పత్రుల్లో చేరుతున్న వారిలోదాదాపు సగం మందికిపైగా శ్వాసకోశ ఇన్ఫెక్షన్తో బాధపడుతున్న వారే ఉన్నారు.వీటితోపాటు గుండెజబ్బులు, కేన్సర్లాంటి ప్రాణాంతక జబ్బులు కూడా విస్తరించి పోతున్నాయి. ఇటీవల గుండెజబ్బులతో ఇరవై ఏళ్లలోపు యువకులు కూడా మరణిస్తున్నారు. కొవిడ్ సమయంలో వాడిన మందుల కారణంగా వాటి ప్రభావంతో ఈ మరణాలు సంభవిస్తున్నట్లు కొందరు డాక్టర్లు అభిప్రాయపడుతున్నారు. స్వాతంత్య్రం వచ్చి ఏడున్నర దశాబ్దాలైనా ఎందుకోఏమోకానీ పాలకులు వైద్యంవిషయంలో నిర్లక్ష్యం చేస్తున్నారేమోనని పిస్తున్నది.కరోనావైరస్ మళ్లీ ప్రమాద ఘంటికలు మోగిస్తే దాన్నిఅడ్డుకునేందుకు అవసరమైన సిబ్బంది కానీ, మౌలిక వసతులు కానీ,ఇప్పటికీ లేవనేది వాస్తవం.కరోనా విజృంభణ సమయంలో ముఖ్యంగా రెండోదశలో ప్రాణవాయువు అందక ఎందరో ప్రాణాలుగాలిలో కలిసిపోయాయంటే మన వైద్యవ్యవస్థఎలాఉందో చెప్పకనే చెబుతుంది.వైద్యం సంగతి దేవుడెరుగు.కనీసం వ్యాధులు సోకకుండాముందు జాగ్రత్తలు తీసుకోవడంలో కూడా పాలకులు విఫలమవుతున్నారు.సాధారణ ప్రజలకన్నా నిత్యం సిగరెట్లు,బీడీలు, చుట్టా తదితర పొగాకు ఉత్పత్తులను వినియోగించే వారిలోనే కరోనావేగంగా వ్యాప్తిచెంది ప్రాణాలు హరించిందని వైద్యనిపుణులు స్పష్టం చేస్తున్నారు. కరోనా రాకముందు కేవలం పొగతాగడంవల్లనే యేటా ప్రపంచవ్యాప్తంగా ఎనభై లక్షల మందికిపైగా మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. పొగతాగేవారికంటే వారు పీల్చివదిలేసిన పొగను పీల్చినవారు కూడా అధికసంఖ్యలో రోగాలబారిన పడి మరణి స్తున్నారు.దీనికితోడు పొగాకు, దానిఉత్పత్తులు తీసుకున్న ఊపిరితిత్తుల కేన్సర్ లాంటి రోగాలు విజృంభించిపోతు న్నాయి. పొగాకు ఉత్పత్తులను నిషేధించేందుకు చర్యలు తీసుకున్నా అందువల్ల ఉపాధి కోల్పోతున్న లక్షలాదిమందికి ప్రత్యామ్నాయం చూపకపోవడంతో అవన్నీ కాగితాలకే పరి మితమౌతున్నాయి.ఆదాయం కోసం ప్రభుత్వమే లైసెన్సులు ఇచ్చి ప్రోత్సహిస్తూ మరొకపక్క పొగాకును కట్టడి చేస్తామని ప్రకటించడం ఎంతవరకు సమంజసమో ఆలో చించాలి.వైద్యఖర్చులతో యేటాసుమారు ఆరుకోట్లమందికి పైగా పేదరికం ఊబిలోకి జారిపోతున్నట్లు ప్రపంచఆరోగ్య సంస్థలెక్కలే వెల్లడిస్తున్నాయి.ప్రపంచ జనాభాలో సగం మందికి నాణ్యమైన వైద్యసేవలు అందుబాటులోలేవు. వైద్యం విషయంలో కేంద్ర,రాష్ట్రాల పాలకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కరోనా లాంటి రక్కసి విజృంభించినా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు చర్యలు తీసుకోవాలి.

మనిషి తలదాచుకోవడానికి తాటాకైనా, బంగారు రేకయినా ఒకటే.

సెనెకా

మంచి దేశాన్ని నిర్మించాలంటే ముందుగా మనం మంచి పౌరుల్ని తయారు చేయాలి.

మోక్షగుండం విశ్వేశ్వరయ్య

## ప్రజావాక్కు

### దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నాయి!

కేంద్ర, రాష్ట్ర పాలకులు అవినీతి అంతమొందిస్తామని చేస్తున్న ప్రకటనలకు నవ్వాలో ఏడవాలో ప్రజలకు అర్థంకావడం లేదు. వ్యవస్థలనుభ్రష్టుపట్టిస్తూ,అవినీతిపరులను,హంతకులను కాపాడుతున్నదెవరో ప్రజలకు తెలియదా? మీ మాటల్లో నిజాయితీ ఉంటే ప్రజాప్రతినిధులపై ఉన్న కేసులన్నింటిపై ఆరు నెలల్లో విచారణ పూర్తిచేసి రాబట్టగలరా?మీ మాటలపై మీ కుటుంబ సభ్యులకే విశ్వాసంలేదు. ప్రజలెలా నమ్ముతారు? అసలు ఏది అవినీతి,ఏదికాదు?ఇతరపార్టీల శాసనసభ్యులను తమ పార్టీలో చేర్చుకుని ఎన్నికైన ప్రభుత్వాలనే పడగొట్టడం అవినీతి కాదని ప్రధాని చెప్పగలరా? కేంద్ర, నేర దర్యాప్తు సంస్థలు ఎన్నికల సంఘాన్ని మీరు ప్రభావితంచేయడం లేదనిచెప్పే పరిస్థితి లేదు.మీరు బుకాయించినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. ఎల్లకాలంప్రజలనుమభ్యపెట్టగలమనుకుంటే భంగపాటు తప్పదు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### మద్యంతో భవిష్యత్తు అంధకారమే

రాష్ట్రంలో అధికారంలోకి వస్తే అంచెలంచెలుగా మద్యనిషేధం అమలుచేస్తామని చెప్పిన పాలకులుఅందుకు భిన్నంగా మద్యం ధరలు,అమ్మకాలు పెంచుకుంటూమహిళలను మోసం చేశారు. నాసిరకం మద్యంతో మద్యానికి బానిస అయిన వాళ్లు కాలేయ జబ్బులతో ఆస్పత్రుల పాలవుతున్నారు. ప్రభుత్వ మోసపూరిత విధానాలతో మధ్యతరగతి, పేద కుటుంబాలు దయనీయ స్థితిలోఉన్నాయి. నవరత్నాలు ఓ బూటకం. ప్రజలపై పన్నుల భారం మోపడం అందరికీ మేలు చేశామని చెప్పడం మరో దుర్మార్గం.ఇంటికి వచ్చిననేతలను ప్రజలుఎన్నికల వాగ్దాన పత్రం తీసుకురమ్మనిఅడగాలి.అప్పుడే బండారం బయటపడుతుంది.

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

### సాంకేతికత వరమా,శాపమా?

కృత్రిమ మేధ ఆధారిత పనిముట్లు ఎన్నో వచ్చాయి. రేపు మరెన్నో రాబోతాయి.అయితే అవి విస్తృతంగా వాడబడే ప్రపంచంలో మనిషి జీవించాలి అంటే వాటివల్ల కలిగే చెడు ఫలితాలు తగ్గిస్తూ, మానవాళికి ఉపయోగపడే విధంగా వాటిని ఎలా మలుచుకోవాలి అనేది అర్థం చేసుకోవలసిన అవశ్యకత పట్ల అవగాహన కలిగి ఉండాలి. లేకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుంది. సాంకేతికత వరమా, శాపమా అనేది వినియోగించువారి విజ్ఞత, ఇంగితం,బాధ్యత మీద ఆధారపడి ఉంటుంది. సాంకేతికతను మంచి కోసం ఉపయోగించుకుంటే మంచి లాభాలు ఉంటాయి. చెడుకు ఉపయోగించుకుంటే ఎన్నిటికైనా మోసమే.

-పిన్నింటి బాలాజీరావు, వరంగల్

### శిథిలమవుతున్న సాగునీటి వ్యవస్థ!

రాష్ట్రంలో పెద్ద జలాశయాల నుండి పంట కాలువల వరకు గత నాలుగు సంవత్సరాలుగా మరమ్మత్తులకు నోచుకోక శిథిలావస్థకు చేరుకున్నాయి.వరదల్లో అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయి 17నెలలు గడిచినా పాలకులు నిర్మాణం పనులు చేపట్టకపోవడంపాలకుల చిత్తశుద్ధికిఅద్దంపడుతున్నది.రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లోని ఎత్తిపోతల పథకాల నిర్వహణ, అజమాయిషీ లేక మూతపడుతున్నాయి. రిజర్వాయర్ల నుంచి పంట కాలువల వరకు గేట్లు, షట్టర్లు, లాకులు తుప్పుపట్టి పనిచేయని స్థితిలో ఉన్నాయి.వర్షాకాలం ముందుగానే మరమ్మత్తు, నిర్వహణ పనులు మొదలు పెట్టాల్సి ఉన్నా పాలకుల్లో చలనం లేదు. ఇలా అయితే రైతులు తీవ్రంగా నష్టపోతారు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### కార్మికులపై మరింత ఒత్తిడి

దుకాణాలను ప్రతిరోజూ ఇరవైనాలుగు గంటలు తెరిచి ఉంచుకోవచ్చని ప్రభుత్వం కొత్తగా అనుమతులు మంజూరు చేయడం ఆందోళనకరమైన విషయం.ఇప్పటికే రోజుకు 10గంటలు పని చేసే కార్మికులు ఇలా దుకాణాలకు 24 గంటలు తెరుచుకునే అనుమతులు లభించడం వల్ల యాజమాన్యాల నుండి వారికి మరింత ఒత్తిడి పెరిగిపోతుంది. దానితో వారు అశాంతికి గురై అలసట చెందుతారు. అనారోగ్యాలకు గురవుతారు. వారి ఆర్థిక పరిస్థితులు దిగజారిపోతాయి. దీనిని గుర్తించకుండా ప్రభుత్వం ఇటువంటి తక్షణ నిర్ణయాలు తీసుకోవడం అమానుషమే. అర్ధరాత్రి వరకు జనాలు రోడ్లపై తిరగడం వల్ల అసాంఘిక కార్యక్రమాలకు, అనర్థాలకు ఆస్కారం ఏర్పడుతుంది.

-బి.సత్యనారాయణ, హైదరాబాద్

### గురుకుల నోటిఫికేషన్లో లోపాలను సవరించాలి

మూడులక్షలమంది అభ్యర్థులు ఎంతోకాలంగాఎదురు చూస్తున్న గురుకుల నోటిఫికేషన్ని ఎట్టకేలకు గురుకుల బోర్డు విడుదల చేసింది.9231 పోస్టులకు నోటిఫికేషన్ జారీచేయడంతో దాదాపుమూడులక్షలమంది అభ్యర్థులు పోటీపడనున్నారు. గురుకుల డిగ్రీకళాశాల,జూనియర్ కళాశాలల్లో లెక్చరర్ పోస్టులు, టిజిటి, పిజిటి లైబ్రేరియన్ పోస్టులు, ఫిజికల్ డైరెక్టర్ పోస్టులు, ఆర్ట్, క్రాఫ్ట్,మ్యూజిక్తదితర పోస్టులుభర్తీ చేయనున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత 2017లో2018లో కలిపి 16వేల గురుకుల పోస్టులను భర్తీచేశారు. అప్పటోపలు లోపాలు సమస్యలు అభ్యర్థులను తీవ్రంగా పరీక్ష ఫీజు 200 ఉంటే గురుకుల బోర్డు వారు ఒక్కోపేపర్కి జనరల్ వారికి 1200తో అప్లికేషన్స్ ప్రక్రియ మొదలవుతుంది. కాబట్టి గత లోపాలను సవరించాలి.

-రావుల రామ్మోహన్ రెడ్డి, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com


## పది పరీక్షలు పంతుళ్లకు శిక్షలు!

*గతంలో పరీక్షలు జరుగుతున్న రోజులలో ఏ రోజు ఏ పరీక్షలో ఎంతమంది విద్యార్థులు కాపీచేస్తూ పట్టుబడ్డారో, ఎంతమంది డిబార్ అయ్యారో,ఎంతమంది బుక్కయ్యారో పత్రికలలో వార్తలువచ్చేవి. ప్రస్తుతం దానికి భిన్నంగా నేడు ఎక్కడ ప్రశ్నప్రతం వాట్సాప్లలో చెక్కర్లు కొడుతుందో, ఏయే గ్రూపులలో ఎంతమందికి చేరిందో, ఎప్పుడు బయటికి వచ్చిందో,ఎవరెవరికి చేరిందో,ఎంతమంది ఉపాధ్యాయులు సర్వీస్నుండి తొలగింపబడ్డారో, సస్పెండ్అయ్యారో అనేవార్తలు వెలువెత్తుతున్నాయి.ఈ వార్తలకు రేటింగ్కూడా పెరిగింది. మీడియాలో బ్రేకింగ్ స్క్రోలింగ్వార్తలుగా సంచలనం సృష్టిస్తున్నాయి.*

**తండా సదానందం**

కాలం మారింది. కాలానుగుణంగా వ్యవస్థలోని పరిస్థితులు మారుతున్నాయి. కొన్ని భిన్నంగా తలకిందులుగా కూడా అవుతున్నాయి.పూర్వం జాతి నిర్మాత, మార్గదర్శి, నూతన సమాజాన్ని తయారు చేసే శిల్పి, ఆదర్శప్రాయుడు అని ఉపాధ్యాయులను కొనియాడారు. ప్రస్తుతానికి ఇప్పటికీ అభివృద్ధి చెందిన దేశాలలో ఉపాధ్యాయునికి ప్రత్యేకమైన స్థానం గౌరవం, హోదా లభిస్తూనే ఉన్నాయి. కానీ మనదేశంలో ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయుని పరిస్థితి భిన్నంగాఉంది.గౌరవం, హోదా దిగజారిపోయాయి. ఉపాధ్యాయులు అంటే ఒక చులకన భావం ఏర్పడంది. ప్రతి చిన్నదానికి ఉపాధ్యాయులను ఇబ్బందులు పెట్టే కార్యక్రమాలు ఎక్కువ అయ్యాయి. విద్యారంగం అన్నా, ఉపాధ్యాయులన్నా నిరాదరణ, నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. ఉపాధ్యాయుల పనికి విలువ లేకుండాపోతుంది. దీనికంతటికి కారణం వ్యవస్థ, పాలకవర్గాల విధానాలు, కొంతమేరకు ఉపాధ్యాయుల పనితీరు కూడా కావచ్చు. ఇటీవల ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలలో పేపర్ లీకుల ఆరోపణలతో ఉపాధ్యాయులను సర్వీస్ నుండి తొలగించడం, సస్పెండ్ చేయడం జరుగుతుంది. చిన్న పిల్లలు రాసే పరీక్షలు కూడా ఉద్వేగ పూరితమైన వాతావరణంలో జరుగుతుండడం ఆశ్చర్యకరం.తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ లీకుల వ్యవహారం ఇంకాస్త వేడిని పుట్టించింది. అధికారులైతే ప్రతిదీ అనుమానాస్పదంగా చూడటం, పరీక్షలలో అవకతవకలు జరుగుతాయని పదేపదే అధికారులను అప్రమత్తం చేయడంపెరిగింది.కానీ ఏదైతే జరగకూడదు అనుకున్నారో అదే జరుగుతుంది. గతంలో లాగా పరీక్షలు మాదిరిగా సుహృద్భావవాతావరణంలో జరగకుండా రాజకీయ రంగం కూడా ప్రవేశించినట్లు ఆరోపణలు ఎదురవుతున్నాయి. గతంలో పరీక్షలు జరుగుతున్న రోజులలో ఏ రోజు ఏ పరీక్షలో ఎంత మంది విద్యార్థులు కాపీ చేస్తూ పట్టుబడ్డారో, ఎంత మంది డిబార్ అయ్యారో, ఎంత మంది బుక్కయ్యారో పత్రికలలో వార్తలు వచ్చేవి. ప్రస్తుతం దానికి భిన్నంగా నేడు ఎక్కడ ప్రశ్నప్రతం వాట్సాప్లలో చెక్కర్లు కొడుతుందో, ఏయే గ్రూపులలో ఎంత మందికి చేరిందో, ఎంత సమయానికి బయటికి వచ్చిందో, ఎవరెవరికి చేరిందో,ఎంతమంది ఉపాధ్యాయులు సర్వీస్ నుండి తొలగింపబడ్డారో, సస్పెండ్ అయ్యారో అనే వార్తలు వెలువెత్తుతున్నాయి.ఈ వార్తలకు రేటింగ్ కూడా పెరిగింది. మీడియాలో బ్రేకింగ్ స్క్రోలింగ్ వార్తలుగా సంచలనం సృష్టిస్తున్నాయి.

పదవ తరగతి విద్యార్థులుపరీక్షలు రాసేవారు బెంబేలెత్తుతున్నారు. వారి తల్లిదండ్రులు కూడా తమ పిల్లల భవిష్యత్తు ఎలా ఉంటుందోనని ఆందోళనతో ఉన్నారు.గతంలో ఎంసెట్ లీక్తో చాలామంది విద్యార్థుల భవిష్యత్తు తలకిందులైంది. మంచి ర్యాంకు పొంది డాక్టర్ అవుతారని కలలు కన్నవారికలలు తారుమారయ్యాయి. తెలంగాణ పబ్లిక్సర్వీస్ పరీక్షల పేపర్ల లీక్ కారణంగా గ్రూప్స్ పరీక్షలన్నీ రద్దు అవ్వగా నిరుద్యోగ అభ్యర్థులు పడుతున్న బాధలు వర్ణనాతీతం. తాజాగా పదవ తరగతి విద్యార్థులు రాసే పరీక్షలలో కూడా చిన్నచిన్న అవకతవక సంఘటనలు జరుగుతుండడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అయోమయంలో పడ్డారు.విధులు నిర్వహించే ఉపాధ్యాయులు కూడా కలవరపడుతున్నారు. నిత్యం భయాందోళనతో విధులు నిర్వహిస్తుండడం జరుగుతుంది. విధులు



నిర్వహించే ఉపాధ్యాయులంతా సీనియర్ ఉపాధ్యాయులుదాదాపు దశాబ్దంపైబడి నిర్వర్తిస్తూ వస్తున్నవారే కావడం గమనార్హం. కానీ ఈ విద్యాసంవత్సరం పరీక్షలు అందరినీ భయాందోళనలకు గురిచేస్తుండడం ఆశ్చర్యకరం. ఉపాధ్యాయులకైతే ఉద్యోగ సంకటంగా మారింది. కరోనా పరిస్థితులలో డిజిటల్ పాఠాల పేరిట మొబైల్ ఫోన్లు అందుకున్న విద్యార్థులు వాటిని మంచికి ఉపయోగించడం కన్నా చెడువైపు ఎక్కువగా వాడటం జరిగింది. తద్వారా చదువు పట్ల ఆసక్తి తగ్గి, పుస్తక పఠనం మర్చిపోయారు.వారిని సరైన మార్గంలో పెట్టుటకు పాఠ్యాంశాలవైపు మళ్లించుటకు ఉపాధ్యాయులు పాట్లు ఇంతఅంతా కావు.ఇలాంటి పరిస్థితుల్లో విద్యార్థుల మానసిక పరిస్థితిని బట్టి పలు సంసిద్ధత కార్యక్రమాలు చేపట్టి, కౌన్సిలింగ్ తరగతులు నిర్వహించి, ప్రేరణ కల్పించే విధంగా చర్యలు చేపట్టవలసిన తరుణంలో అవిఏమీ లేకుండా పదవ తరగతి ఫలితాలపై దృష్టిపెట్టడం, రకరకాల షెడ్యూల్స్ తయారు చేసి ఒత్తిడిపెంచడంతో ఉపాధ్యాయులు, విద్యార్థుల మానసిక స్థాయిని బట్టికాక సిలబస్ పూర్తి కావాలనే విధంగా సిలబస్ పూర్తి చేయడం, రకరకాలుగా పరీక్షలు తరగతులనునిర్వహించి పరీక్షలకు సంసిద్ధుల్ని చేయడంలో తలమునకలు అయ్యారు. ఈ ఒత్తిడిని తట్టుకోలేని విద్యార్థులు పాఠశాలకు రాకుండా తప్పించడం,వచ్చినా ప్రశాంతంగా ఉండకుండా పాఠ్యాంశాలపై దృష్టిపెట్టకుండా, రాయవలసిన నోట్స్ రాయకుండా రకరకాల ఆటంకాలు సృష్టించడం, దురుసుగా ప్రవర్తించడం లాంటి విపరీత ధోరణులు ప్రదర్శించడం జరిగింది. వీటన్నింటిని ఎదుర్కొని పరీక్ష నిర్వహణ దగ్గరికివస్తే, ఇవికూడా ప్రశంతంగా ప్రారంభం కాకుండా ఉద్వేగా పూర్తి వాతావరణంలో ప్రారంభంకావడం విచారకరం.ఆదిలోనే హంసపాదు లాగా ప్రశ్నపత్రం లీక్అయిందని ఆరోపణలు,అరెస్టులు, ఎంక్వయిరీలు జరగడం, విధులు నిర్వహించే ఉద్యోగులను సర్వీస్నుండి తొలగింపు, సస్పెండ్లు, ఇలాంటి సంచలన వార్తలు అన్ని టీవీ ఛానల్లో రేటింగును పెంచాయి. రెండవ రోజు హిందీ పేపర్ కూడా వాట్సాప్లలో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడం, అది కాస్త రాజకీయ రంగు పులుముకోవడంతో ఇంకాస్త ఆసక్తిగా మారి సంచలనరీతిలో చర్చనీయాంశంగా మారింది.చివరికి సాయంత్రం వరకు వరంగల్ జిల్లా కమలాపూర్ పాఠశాల సెంటర్లోకి ఒక వ్యక్తి చెట్టు ఎక్కి ప్రవేశించి కిటికి దగ్గరకూర్చున్న విద్యార్థిని బెదిరించి ఫొటోతీసుకొని పారిపోయి వైరల్చేయడం జరిగిందనిపోలీసు ఉన్నతాధికారులు తెలిపారు.దీంతో వెంటనే విద్యాశాఖ ఉన్నతాధికారులు ఆ సెంటర్ చీఫ్ సూపరిండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లను సస్పెండ్ చేయడం, విద్యార్థిని ఏకంగా ఐదేళ్లు డిబార్ చేయడం, ఆ గదిలో విధులునిర్వహించిన ఇన్విజిలేటర్ను సర్వీస్నుండి తొలగిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.పూర్తిఎంక్వయిరీ తర్వాత దోషులను శిక్షించాల్సి ఉండిపోయి సిసిఏ రూల్స్కుభిన్నంగా ఉపాధ్యాయురాలిని ఉద్యోగం నుండి తొలగించడం ఎంతవరకు సమంజసం అని ఉపాధ్యాయ సంఘాలు గగ్గోలుపెడుతున్నాయి. పరీక్షసెంటర్ వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది. దానికి బందోబస్తు కల్పించవలసిన బాధ్యత పోలీసులది.రెవెన్యూవారిది.సెంటర్కు ఒకపోలీసుఉద్యోగి మాత్రమే బందోబస్తు నిర్వహించడం జరుగుతుంది. పోలీసు కానిస్టేబుల్ ఒకరు 144సెక్షన్ను ఎలా అమలు చేయగలుగు తారు? నిర్దోషులను శిక్షించడం సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధం.●

## నాటోలోకి ఫిన్లాండ్తో చేష్టలుడిగిన రష్యా

**కనుమ ఎల్లారెడ్డి**

ఫిన్లాండ్ ఐరోపాలో ఉన్న బాల్టిక్ రాజ్యం. ఇది పూర్వపు రష్యాలో ఓ భాగం. 1917 డిసెంబరు 6వ తేదీ స్వేచ్ఛ పొందింది. 1919లో రిపబ్లిక్గా మారింది. అప్పటి నుంచి దేశాలతో మైత్రి కొనసాగిస్తూ తన పట్టు నిలుపుకుంటోంది. ఫిన్లాండ్ రాజధాని హెల్సింకి. ఫిన్లాండ్ పరిశ్రమలకు ప్రసిద్ధి. ఇటీవల ఫిన్లాండ్ వార్తలలో నిలిచింది ఎందుకంటే నాటోలో చేరిపోయింది. ఫిన్లాండ్ చేరికతో నాటోలో సభ్య దేశాల సంఖ్య 31కి చేరింది. నాటోలో ఫిన్లాండ్ చేరడం రష్యాకు భారీషాక్. కేవలం ఉక్రెయిన్నే టార్గెట్ చేసుకున్నరష్యా ఫిన్లాండ్ విషయంలో ఎందుకు మెత్తబడింది. ఆ దేశం పట్ల ఎటువంటి వైఖరి ప్రదర్శించలేదు. ఒకవేళ రష్యా అడ్డుకుంటే దానికి తగిన ప్రణాళిక, ముందు జాగ్రత్తచర్యలు కూడా తీసుకోవడానికి ఫిన్లాండ్ సిద్ధపడింది. రాజధాని హెల్సింకిలో భారీ పరిశ్రమలు ఉన్నాయి.పరిశ్రమలు ఎక్కువగా ఉండటంతో ఆ దేశంలో నిరుద్యోగం కూడా అంతగా లేదు. కార్మికులు కష్టించి పనిచేస్తారు. వారి శ్రమే ఆ దేశ ప్రధాన ఆదాయ వనరు. నాటోలో ఫిన్లాండ్ చేరికపై రష్యా ఏమాత్రం స్పందించలేదు. ఎందుకంటే ఇప్పటికే ఉక్రెయిన్తో యుద్ధం చేస్తూ అప్రతిష్టను మూటకట్టుకుంది. యుద్ధం అంతా ఒక వారం లేదా పది రోజులలో ముగుస్తుంది అనుకుంటే యుద్ధం ఇంకా కొనసాగుతూ దాదాపు సంవత్సరం దాటింది. అయినా ఇంకా మాస్కోకు కీవ్పై పట్టు చిక్కలేదు. ఉక్రెయిన్ ప్రతిఘటన రష్యాను నివ్వెర పరుస్తోంది. ఉక్రెయిన్ దేశ సైనికులేకాక ఆ దేశ సామాన్య పౌరులు కూడా యుద్ధంలో పాల్గొంటున్నారు. ఉక్రెయిన్పై యుద్ధం ప్రకటించి పెద్దతప్పిదం చేశానేమోనని రష్యా పశ్చాత్తాప ధోరణిలో ఉన్నట్లు ఉంది. అదీకాక ఈ మధ్యకాలంలో చైనా, రష్యాకు దగ్గర అవ్వడం రష్యాకు కొత్త ఉత్సాహం వచ్చినట్లు అయింది. లేకపోతే మునుపెన్నడూ లేని అంతగా లేని సంబంధాలు ఈ మధ్య కాస్త దృఢమయ్యాయి. అందుకు ప్రధాన కారణం ఉక్రెయిన్కు అగ్రదేశం మద్దతు ఇస్తుండడమే కారణం. అమెరికా మద్దతు, అండ ఉండగా ఉక్రెయిన్ ఏమాత్రం బెదరడం లేదు. అమెరికా అండ ఉక్రెయిన్కు పూర్తిగా ఉంది. అది తెలిసే ఫిన్లాండ్ కూడా ఆలస్యం చేయక నాటోలో చేరిపోయింది. ఫిన్లాండ్ చేరికతో రష్యా చేష్టలుడిగి చూస్తూ ఉండిపోయింది. ఫిన్లాండ్ను నిలు వరించాలనే మరో తప్పు రష్యా చేయడం లేదు. నాటోలో చేరడం వల్ల ఫిన్లాండ్కు ఏమాత్రం ఇబ్బంది కాని సమస్య కాని లేదు. దేశరక్షణ నిమిత్తం పౌరుల భద్రతకు నాటోలో చేరడమే శ్రేయస్కరమని అది భావించింది. ఇది రష్యాకు తెలిసినా మిన్నకుండిపోయింది. ఇప్పుడు ప్రధాన సమస్య ఏమిటంటే రష్యా, ఉక్రెయిన్ యుద్ధంలో పై చేయి ఎవరిది? అనే విషయం ఎవరూ స్పష్టంగా చెప్పలేకపోతున్నారు. రెండు కూడా పోటాపోటీగా యుద్ధం చేస్తున్నాయి. ఉక్రెయిన్ చాలావరకు నష్టపోయినా, అంతే రీతిలో రష్యా కూడా నష్టపోయింది. అయితే రష్యా త్వరగా కోలుకోగలదు. ఎగుమతులు పెంచి దెబ్బతిన్న ప్రాంతాలను పునర్నిర్మించుకునే శక్తి రష్యాకు ఉంది. కాని ఉక్రెయిన్ అలా కాదు. అమెరికా భారీ సహాయం చేస్తున్న అదంతా చాలా వరకు యుద్ధ నిర్వహణకే ఖర్చుపెడుతోంది. ఎటు తిరిగి రష్యాపై ఆధిపత్యం సాధించి చరిత్ర సృష్టించాలని ఉవ్విళ్లూరుతోంది. ఇప్పుడు యుద్ధం ఆగిపోవాలంటే ఉక్రెయిన్ నాటోలో చేరికకు రష్యా సుముఖం చూపడం లేదా యుద్ధం పూర్తిగా విరమించి ఉక్రెయిన్తో ఎటువంటి సంబంధం కలిగి ఉండకపోవడం. ఫిన్లాండ్ నాటోలో చేరినప్పుడు మిన్నకుండిన రష్యా ఉక్రెయిన్ చేరాలి అనుకుంటే ఎందుకు రాద్ధాంతం చేస్తుందో అర్థంకాని విషయం. అదే ఆ దేశవాసుల ప్రశ్న. లేకపోతే రష్యా పెద్ద మనస్సు చేసుకుని ఉక్రెయిన్తో స్నేహం కలిగి ఉండటం. ఇది అసాధ్యమే కాని మారుతున్న పరిస్థితుల దృష్ట్యా రష్యా పునరాలోచించుకోవాలి. ఇప్పటి యుగం యుద్ధాలది కాదు. శాంతి, స్నేహాలతో మెలగవలసిన సమయం. అందుకే వాస్తవాలను చూడాలి. ఇప్పుడు ఉక్రెయిన్ ప్రశ్న ఒక్కటే నాటోలో ఫిన్లాండ్ చేరినప్పుడు ఎందుకు రష్యా అభ్యంతరం పెట్టలేదని. అంటే ఆ దేశంలో కార్మికులు ఎక్కువగా అనే ఉద్దేశ్యంతో వెనుకంజ వేసిందా! లేక సామ్యవాద దేశం అయిన రష్యా అక్కడ కార్మికులు ఎక్కువ అని వాళ్లతో అనవసర జోక్యానికి,యుద్ధానికి దిగకూడదని ఫిన్లాండ్ చేరికను చేష్టలుడిగి చూస్తున్నదా అనేది తెలియాలి. ●

## కాళేశ్వరంతో జలవిద్యుత్ ఉత్పత్తికి పునరుజ్జీవం!


కనుకుల యాదగిరిరెడ్డి

తెలంగాణ ప్రాంతంలో సింగూరు, నిజాంసాగర్, శ్రీరాం సాగర్ ప్రాజెక్టులపై కలిపి మొత్తం 61 మెగావాట్ల స్థాపిత సామర్థ్యం జలవిద్యుత్ కేంద్రాలున్నాయి. 21 కోట్ల యూనిట్లని ప్రతి యేటా ఉత్పత్తి చేసుకోవచ్చు. ఈ ప్రాజెక్టుల వద్ద నీటిలభ్యత తక్కువే కనుక చిన్నచిన్న విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు చేశారు. అదే ఖమ్మం జిల్లా చింతూరు మండలంలో సహజంగా వర్షపాతం అధికమే. పైగా కొండలు, గుట్టలు, పచ్చని అటవీ ప్రాంత లోయల గుండా ప్రవహించే సీలేరు నదిపై 460 మెగావాట్ల స్థాపిత సామర్థ్యం గల జలవిద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని రష్యా దేశ టెక్నాలజీ సహకారంతో 1978లో నిర్మించుకున్నాం. సీలేరు నది గోదావరికి నదికి ఉపనదిగా ఉన్న శంబరి నదికి ఉపనది. ఏ జలవిద్యుత్ కేంద్రమైనా ఒక సంవత్సర కాలంలో 70 నుండి 120 రోజులు వర్షపాతం, నీటి లభ్యతను బట్టి నడిపిస్తారు. అదే ఈ దిగువ సీలేరు జలవిద్యుత్ కేంద్రం 300 రోజులు నడిపించే అవకాశం ఉంది. అందుకే ప్రతియేటా వెయ్యి మిలియన్ యూనిట్లపైనే (100 కోట్ల యూనిట్లు) ఉత్పత్తి జరుగుతుంది. సాధారణంగా జలవిద్యుత్ ఉత్పత్తికి ఒక యూనిట్కి కేవలం 70 పైసల నుండి ఒక రూపాయి మాత్రమే ఖర్చు అవుతుంది. 2022-23 ఆర్థిక సంవత్సరం వ్యయాల లెక్కల ప్రకారం అదే మిగతా బొగ్గు,గ్యాస్,అణువిద్యుత్ కేంద్రాలలో ఒక యూనిట్ ఉత్పత్తికి మూడు నుండి నాలుగు రూపాయలు ఖర్చు అవుతుంది. అయితే ఈ జలవిద్యుత్ కేంద్రాల మాదిరిగానే అణువిద్యుత్ కేంద్రాలలో కాలుష్యం తక్కువ.దీర్ఘకాలంలో ఒక యూనిట్ ఉత్పత్తికి 90పైసల నుండి ఒక రూపాయి ఖర్చు అవుతుంది. ఉదాహరణకి మహారాష్ట్రలోని తారాపూర్ అణువిద్యుత్ కేంద్రాన్ని గమనించవచ్చు. ఇంత చక్కటి దిగువ సీలేరు తూర్పుగోదావరికి (ఆంధ్రప్రదేశ్)కి వెళ్లిపోయింది. ఆంధ్ర, తెలంగాణ విభజన చట్టం అనుసరించి ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలు ఆంధ్ర ప్రాంతంలో కలిపివేశారు. దీనిలోని దిగువ సీలేరు కేంద్రం ఉన్న చింతూరు మండలం కూడా ఉంది. ఆంధ్రప్రదేశ్ రికనైజేషన్ యాక్ట్ 2014 అనుసరించి ఆగస్టులో అటు వెళ్లిపోయింది. మనకి మిగిలింది కేవలం 210 మిలియన్ యూనిట్లు (21 కోట్ల యూనిట్లు) విద్యుత్ని ప్రతియేటా అందించే సింగూరు, నిజాంసాగర్, శ్రీరాంసాగర్, జలవిద్యుత్ కేంద్రాలే. అయితే నీరు బహు తక్కువగా లభిస్తున్న కారణంగా వంద మిలియన్ యూనిట్లు(10 కోట్ల) విద్యుత్ ఉత్పత్తే గగనమైంది. శ్రీరాంసాగర్ డ్యామ్ దగ్గర స్థాపిత సామర్థ్యం గల జలవిద్యుత్ కేంద్రం ద్వారా ప్రతియేటా అంటే ఒక ఆర్థిక సంవత్సరం 2022 ఏప్రిల్ 1 నుండి మార్చి 31 2023. ఇలా స్థాపిక సామర్థ్యం మిలియన్ యూనిట్లు (10కోట్ల 50 లక్షల యూనిట్లు) నీరు సమృద్ధిగా రాని కారణంగా ప్రతియేటా 70 (7కోట్లు) నుండి 100 మిలియన్ యూనిట్లు దాటడం లేదు. నిజాం సాగర్ డ్యామ్ దగ్గర పది ఎమ్డబ్ల్యూఇ స్థాపిత సామర్థ్యం గల జలవిద్యుత్ కేంద్రం ద్వారా 27మిలియన్ యూనిట్ల (2కోట్ల 70లక్షల యూనిట్లు) విద్యుత్కి అవకాశం ఉంది. కాని 10 నుండి 15 మిలియన్ యూనిట్లు దాటడం లేదు.సింగూర్ డ్యామ్ స్థాపిత సామర్థ్యం గల జలవిద్యుత్ కేంద్రం ద్వారా ఒక యేడాదిలో 35 మిలియన్ యూనిట్లు (మూడు కోట్ల 50 లక్షల యూనిట్లు) విద్యు



త్ని ఉత్పత్తి చేసుకొనే అవకాశం ఉంది. కాని నీరు ఎక్కువ లేని కారణంగా 16 నుండి 20 మిలియన్ యూనిట్లు అంటే (1 కోటి 60లక్షల నుండి 2కోట్లు)లోపే ఉత్పత్తి జరుగుతుంది.50 టిఎంసిల నీటినిల్వ సామర్థ్యం గల కొమరవెల్లి మల్లన్న సాగర్ నుండి రెండు ప్రధాన కాలువలు బయలు దేరుతాయి.దీనిలో ఒకటి లింక్ ఆరులో భాగంగా ఉన్న ప్యాకేజీ 13 నుండి ఈ ప్రధాన కాలువ ప్రారంభమై కూడవెల్లి వాగును దాటిన అనంతరం 18కిలోమీటర్లు సొరంగ మార్గంలో ప్రయాణించి ఆ తరువాత హల్దివాగును దాటుతూ కొన్ని కిలోమీటర్లు ప్రయాణించి మంజీరా నదిని దాటి సింగూరు డ్యామ్ని చేరుకుంటుంది. గోదావరికి ఉపనదిగా ఉన్న ఈ మంజీరా నదిపైనే సింగూరు,నిజాంసాగర్ డ్యామ్లున్నాయి. ఈ కాలువలు మొత్తం 581 కిలోమీటర్ల గ్రావిటి ద్వారానే కాళేశ్వరం నీరు ప్రవహింప చేయడం రీ డిజైనింగ్ అద్భుతం. ఈ ప్యాకేజి-13, 17,18,19 లలో మొత్తం మూడు లక్షల 29వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందటంతోపాటు జలవిద్యుత్ ఉత్పత్తికి పునరుజ్జీవం కల్పించారు. సింగూరు డ్యామ్ని 1989లో 30 టిఎంసిల నీటినిల్వ సామర్థ్యంతో నిర్మించారు. 40వేల ఎకరాలకి సాగునీరు అని హైదరాబాద్ నగరానికి తాగునీటికి ప్రతియేటా 35 మిలియన్ యూనిట్లవిద్యుత్ (మూడుకోట్ల 50 లక్షల) ఉత్పత్తికి ఉపయోగపడేలా నిర్మించారు. కానీ 2022 నాటికి అంటే 33సంవత్సరాలలో కనీసం ఐదువేల ఎకరాలకి మించి నీరు ఇవ్వలేకపోవడమేగాక, 1999నుండి 2021వరకు అంటే 23 సంవత్సరాల కాలంలో కేవలం మూడుసార్లు మాత్రమే ఒక ఆర్థిక సంవత్సరంలో 20 మిలియన్ యూనిట్లు (2కోట్ల)కి మించి ఉత్పత్తి చేస్తున్నాం. 2000-01 ఆర్థిక సంవత్సరంలో 21.97 మిలియన్ యూనిట్లు 2010-11లో 25.68 మిలియన్ యూనిట్లు. మరల కాళేశ్వరం నీరు, అధిక వర్షాలతో 2022 జులై 22నే విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించి అక్టోబర్-30 నాటికి 27.54 మిలియన్ యూనిట్లు ఉత్పత్తి చేసి రికార్డు సృష్టించారు. 2023 మార్చి 31 నాటికి 35 మిలియన్ యూనిట్లని ఉత్పత్తి చేసి సరికొత్త రికార్డు దిశగా ప్రయానిస్తుంది.సాధారణంగా వర్షాలు పడే ఖరీఫ్ సీజన్లో జులై నెల నుండి నవంబర్ నెల వరకు విద్యుత్ని ఉత్పత్తి చేసి నిలిపివేస్తారు. ఈ కాలంలో దాదాపు 25 మిలియన్ యూనిట్లు ఉత్పత్తి జరుగుతుంది. ఇక యాసంగి పంటలకి (రబీసీజన్)లో జనవరి నెల నుండి మార్చి చివరి వరకు ఘన్పూర్ ఆయకట్టుకి, సంగారెడ్డి పట్టణానికి, గ్రామాలకి తాగునీటికి మంజీరా రిజర్వాయర్కి ఈ మూడు నెలలకాలంలో నాలుగు నుండి ఆరు టిఎంసిలనీటిని దశలవారీగా విద్యుత్ని ఉత్పత్తిచేస్తూ విడుదల చేస్తారు. ఒక టిఎంసి నీటితో 14 లక్షల యూనిట్లు విద్యుత్ని ఉత్పత్తి చేస్తున్నామని అధికారులు పేర్కొంటున్నారు. మంజీరా నదిపై మహారాష్ట్రలో బ్యారేజ్లు ఎక్కువగా నిర్మించుకున్న మూలంగా మన సింగూరుకి నీటి ప్రవాహం తగ్గింది. అందుకే 2015-16 ఆర్థిక సంవత్సరంలోనూ, 2019-20లో కూడా ఒక్క యూనిట్ కూడా ఉత్పత్తి చేసుకోలేకపోయాం. నీరుతక్కువగా రావడం మూలంగా ప్రతియేటా మేము నిర్దేశించుకున్న లక్ష్యం పది మిలియన్ యూనిట్లు మాత్రమే. ఇప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా ఒకవైపు మల్లన్నసాగర్ నుండి మాత్రమేగాక ఎంతో ముందుచూపు తో రీ డిజైన్లో భాగంగా కొండపోచమ్మ రిజర్వాయర్ ప్రధాన కాలువ నుండి ఒక అప్రోచ్ ఛానల్ ద్వారా సిద్ధిపేట జిల్లా వర్గల్ మండలంలో 2021 ఏప్రిల్ ఆరవ తేదీ రోజు రంగారెడ్డి కాలువకు అక్కడి నుండి హల్దివాగులోకి నీరు విడుదల చేయడం జరిగింది. అంటే లింక్ ఆరుతో అనుసంధానించారు. ఈ హల్దివాగు నుండి మంజీరా నదికి ఇక్కడి నుండి నిజాంసాగర్ డ్యామ్కి కేవలం పది రోజుల్లోనే కాళేశ్వరం నీరు చేరుకుంటుంది. నిజాంసాగర్ నిండిన తర్వాత ఈ కాళేశ్వరం నీరు శ్రీరాంసాగర్కి చేరుకుంటుంది. ఇలా కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా వివిధ మార్గాల ద్వారా సింగూర్, నిజాంసాగర్, శ్రీరాంసాగర్ డ్యామ్లకి జలకళతో పునరుజ్జీవాన్ని ఇచ్చి ఆయకట్టు స్థిరీకరణతోపాటు ప్రతి యేటా ప్రస్తుతం ఉత్పత్తి చేసుకుంటున్న 100 మిలియన్ యూనిట్ల (10కోట్ల)నుండి పూర్తి స్థాయిలో 210 మిలియన్ యూనిట్లు (21 కోట్ల) జలవిద్యుత్ ఉత్పత్తి చేసుకొనే మహా అవకాశం కాళేశ్వరం ప్రాజెక్టు రీ డిజైన్, రీ ఇంజినీరింగ్ వల్లనే సాధ్యపడింది. ●

# సిఎం అభ్యర్థిపై కాంగ్రెస్‌లో అంతర్గత పోరు!



**బెంగళూరు, ఏప్రిల్ 10:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ తేదీ సమీపిస్తున్నకొద్దీ ప్రధాన పార్టీల్లో రాజకీయాలు జోరందుకుంటున్నాయి. ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరన్న అంశంపై ఇప్పటినుంచే కసరత్తులు మొదలయ్యాయి. అధికార బిజెపిలో ఈ పోటీ కొంత చాపకింద నీరులా కొనసాగుతున్నా ప్రతిపక్ష కాంగ్రెస్‌లో మాత్రం వేడందుకుంది. ముఖ్యమంత్రి రేసులో తానునాన్నని మాజీ సిఎం సిద్ధరామయ్య ప్రకటించిన తర్వాత మరిన్నిపేర్లు ఇపుడు తెరపైకి వస్తున్నాయి. ఎఐసిసి అద్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గేను కర్ణాటక ముఖ్యమంత్రి అభ్యర్థి రేసులోకి తీసుకువస్తున్నారు. పిసిసి అధ్యక్షుడు డికె శివకుమార్ ఇందుకు సంబంధించిన చేపట్టిన కార్యాచరణ ఇపుడు పార్టీలో తీవ్రచర్చకు తెరలేపింది. కెపిసిసి చీఫ్ డికె సిద్ధరామయ్యను కట్టడిచేసేందుకే ఖర్గేను తెరపైకి తెస్తున్నారన్న వాదన వినిపిస్తోంది. అంతేకాకుండా మొదటిసారి దళిత సిఎంను కర్ణాటకకు నియమించాలన్న లక్ష్యం కూడా ఆయనలో కనిపిస్తుంది. అంతేకాకుండా ఇపుడు ముఖ్యమంత్రి అభ్యర్థిత్వం రేసులో వలసవాది, స్థిరనివాసి వాదాన్ని కూడా తెరపైకి తెచ్చారు. మల్లిఖార్జున్‌ఖర్గే ముఖ్యమంత్రి అయితే ఆయనతో కలిసి పనిచేసేందుకు ఎంతో ఇష్టపడతామని డీకే ఇటీవల చేసిన వ్యాఖ్యలు సంచలనం కలిగించాయి. దళితనేత వృద్ధనేత అయిన ఆయనకు గతంనుంచి అన్యాయం జరుగుతోందని అయితే పార్టీనిర్ణయానికి కట్టుబడి ఉంటానని ఆయన తెలిపారు. ఎఐసిసి అధ్యక్షుడు, సీనియర్ నాయకుడుగా ఖర్గే ఉన్నారు. ఆయన సిఎంపోస్టును ఎప్పుడూ అడగలేదు. కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నదే ఆయన ఆకాంక్షగా పనిచేసారు. శృంగేరిలో మీడియాతోమాట్లాడిన డికెశివకుమార్ పార్టీనిర్ణయాన్ని శిరసావహిస్తామని, ఖర్గే పార్టీ హైకమాండ్‌అని తాను పార్టీనిర్ణయానికే వదిలివేస్తున్నట్లు తెలిపారు. డికెశివకుమార్; సిద్ధరామయ్య ఇద్దరూ కూడా ఇపుడు సీఎం రేసులో పోటీపడుతున్నారు. తరచూ ఒకరిపై ఒకరు ఆధిపత్యంకోసం పోటీపడుతున్నారు. ఖర్గేను సిఎం అభ్యర్థిగా ప్రకటిస్తే మీరు పనిచేస్తారా అన్న మీడియా ప్రశ్నపై ఆయన మాట్లాడుతూ ఆయన మానాయకుడు, ఎఐసిసి అధ్యక్షుడు, ఆయనకిందపనిచేసేందుకు తానెప్పుడూ ఇష్టపడతానని అన్నారు. ఆయన రాష్ట్రానికి, కేంద్రపార్టీకి ఒక ఆస్థి వంటివారన్నారు. పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని, ఆయన నాకు 20 ఏళ్ల సీనియర్ అని చెపుతూ ఆయన ఆకాంక్షలకు కట్టుబడి ఉంటానన్నారు. ఖర్గేపరంగాచూస్తేముఖ్యమంత్రిరేసులో మూడు సార్లు భంగపడ్డారు. 1999లో ఎస్ఎం కృష్ణ, 2004లో ఎన్‌ధరమ్‌సింగ్, 2013లో సిద్ధరామయ్యల కారణంగా ఆయనకు సిఎంపదవి దక్కలేదు. అయితే రాష్ట్రారాజకీయాల్లోకి ఖర్గే రావడం అనేది ఉండకపోవచ్చని కొందరు చెపుతున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలపైనే ఖర్గే ఫోకస్ ఉన్నదని అందువల్ల రాష్ట్రరాజకీయాల్లోకి మళ్లీ రాకపోవచ్చనిచెపుతున్నారు. దళితనేత అయిన 80ఏళ్ల ఖర్గే ఒకప్పుడు దళిత సిఎం కావాలన్న నినాదాన్ని కూడా తెచ్చారు. గతంలో జి పరమేశ్వర, కెహెచ్‌మునియప్పలు కూడా సిఎం రేసులోకి వచ్చి భంగపడ్డారు. కర్ణాటకలో ఇప్పటివరకూ దళితులు ఎవ్వరూ సిఎం కాలేదు. కాంగ్రెస్‌లోని ఒక వర్గంనుంచి ఇప్పటికీ ఆ డిమాండ్ ఉంది. ఈపదవికి రేసులో తానుకూడా ఉన్నానని పరమేశ్వర ఇటీవలే చెప్పారు. పరమేశ్వర కాంగ్రెస్‌జెడిఎస్ సంకీర్ణ ప్రభుత్వంలో డిప్యూటి సిఎంగాపనిచేసారు. సుదీర్ఘకాంపాటు కెపిసిసి చీఫ్‌గా పనిచేసారు. మునియప్పకోలార్‌నుంచి ఏడుసార్లుఎంపిగా గెలిచారు. పార్టీలో సీనియర్‌నాయకుడు. 2013:18 కాలంలో సిద్ధరామయ్య సిఎంగాపనిచేసారు. 2006లో జెడిఎస్‌నుంచి బహిష్కరణకు గురయిన సిద్ధరామయ్య కాంగ్రెస్‌పార్టీలోచేరి అనంతరం సిఎం అయ్యారు.

# అరుణాచల్ ప్రదేశ్‌కు అమిత్‌షా

## చైనా అభ్యంతరం!



**చైనా, ఏప్రిల్ 10:** కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సోమవారం ఈశాన్య భారతంలోని కీలక రాష్ట్రమైన అరుణాచల్ ప్రదేశ్‌లో పర్యటించనుండడంపై చైనా అసహనం వ్యక్తం చేసింది. అక్కడ అధికారిక కార్యక్రమాలు చేపట్టడం చైనా సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించడమేనని పేర్కొంది. సోమవారం అమిత్‌షా ఆ రాష్ట్రంలో చైనా సరిహద్దున ఉన్న కిబితూ గ్రామంలో వైబ్రెంట్ విలేజ్ ప్రోగ్రాం (వివిపి)ను ప్రారంభించనున్నారు. ఆయన ఇప్పటికే అస్సోంలోని దిబ్రూగఢ్‌కు చేరుకొన్నారు. అరుణాచల్ ప్రదేశ్‌లో రెండు రోజుల పాటు ఆయన పర్యటన కొనసాగనుంది. దీనిలో భాగంగా ఆయన ఐటిబిపి ప్రాజెక్టును ప్రారంభించనున్నారు. భారత్-చైనా మధ్య అరుణాచల్‌ప్రదేశ్‌పై మాటల యుద్ధం జరుగుతున్న సమయంలో షా ఆ రాష్ట్రంలో పర్యటించనుండడం విశేషం. ఏప్రిల్ 2వ తేదీన చైనా అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్రంలోని 11 ప్రదేశాలకు మాండరీన్ పేర్లను పెట్టింది. ఈ విషయాన్ని చైనా పౌరవ్యవహారాల శాఖ ప్రకటించింది. ఈ మేరకు అరుణాచల్‌కు దక్షిణ టిబెట్‌గా చూపిస్తున్న మ్యాప్‌ను విడుదల చేసింది. ఈ నేపథ్యంలో షా పర్యటనపై ఓ సంస్థ చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి వాంగ్ వెన్‌బిన్‌ను ప్రశ్నించింది. దీనికి ఆయన స్పందిస్తూ జాంగ్‌నన్ చైనా భూభాగం. అక్కడ భారత అధికారులు పర్యటించడం మా భౌగోళిక సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించడమే. ఈ చర్య శాంతికి ఏ మాత్రం తోడ్పడదు అని పేర్కొన్నారు. అమిత్‌షా తన పర్యటనలో భాగంగా తొమ్మిది మైక్రో హైడల్ ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. దీంతోపాటు అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, కేంద్రపాలిత ప్రాంతమైన లడఖ్‌లలోని 19 జిల్లాలో 46 బ్లాక్స్‌లో 2,967 గ్రామాల్లో వివిపి పథకం కింద పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నారు.

# అమెరికాలో ముగ్గురి కాల్చివేత - పోలీసుల కాల్పుల్లో నిందితుడి హతం

**వాషింగ్టన్,ఏప్రిల్ 10:** అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రంలో ఘోరం జరిగింది. ఓ ఇంట్లో చిన్నారిసహా ముగ్గురిని ఓ దుండగుడు కాల్చి చంపాడు. వారిని కాపాడటానికి వచ్చిన పోలీసులపైనా కాల్పులు జరిపాడు. పోలీసులు జరిపిన ఎదురు కాల్పుల్లో ఆ దుండగుడు హతమయ్యాడు. ఓర్లాండో నగరంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఆదివారం రాత్రి 2..25 గంటల సమయంలో ఓ ఇంట్లో గొడవ జరుగుతున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. ఆ సమయంలో ఇంట్లో నుంచి కాల్పుల శబ్దం వచ్చింది. ఆ తర్వాత బయటకు వచ్చిన నిందితుడు పోలీసులపైనా కాల్పులు ప్రారంభించాడు. దాంతో, పోలీసులు జరిపిన ఎదురు కాల్పుల్లో అతడు మరణించాడు. మృతుల వివరాలను పోలీసులు వెల్లడించలేదు. మరోవైపు డెలావర్ రాష్ట్రంలోని క్రిష్టియానా మాల్‌లో ఓ వ్యక్తి జరిపిన కాల్పుల్లో ముగ్గురు గాయపడినట్లు పోలీసులు తెలిపారు. వారిని ఆస్పత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నామని పేర్కొన్నారు. నిందితుడి కోసం గాలిస్తున్నామని తెలిపారు.



## కారునంబరుకు రూ.132 కోట్లధర

# అబూదాబి వేలంలో రికార్డు ధర పలికిన నంబర్‌ప్లేట్

**దుబాయి, ఏప్రిల్ 10:** ఎమిరేట్స్‌లో విఐపి కారునెంబర్లకోసం జరిగిన వేలంలో పి:7 అనే నంబరుకు రికార్డుస్థాయిలో ధరపలికింది. ఇందుకోసం ఎమిరేట్స్ ఆక్షన్ ఎల్ఎల్‌సి నిర్వహించిన వేలంలో పి7 నెంబరుకు అక్షరాలా 123 కోట్లు ధరపలికింది. ఎమిరేట్స్ కరెన్సీలో అయితే 55 మిలియన్ దిర్హమ్స్, డార్లలో అయితే 15 మిలియన్ డాలర్లు అని ఆక్షన్‌వేసిన సంస్థ ప్రకటించింది. కారు లైసెన్సు ప్లేట్ నంబరుకు ఇంత భారీ ధర పలకడం ఇదే మొదటిసారి. ఎమిరేట్స్ ఆక్షన్ ఎల్ఎల్‌సి ఈ నంబరును మొట్టమొదటిసారే ఇంతధరకు విక్రయించింది. ఏడు నంబరుకు సౌదీలో ఎంతోప్రాధాన్యతనిస్తారు. ఈ వేలంద్వారా వచ్చిన మొత్తం దుబాయి రాజు షేక్‌మహ్మద్ బిన్ రషీద్ గ్లోబల్ ఫుడ్ ఇనీషియేటివ్‌కు చేరవేస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ సంస్థద్వారానే వన్‌బిలియన్ మీల్స్ విరాళం కార్యాచరణను కొనసాగిస్తున్నారు. సంపన్నులు వినియోగించే కార్లకు ఉపయోగించే హోదా కలిగిన నంబర్లకు వేలం వేయడం తరచూ జరుగు తుంటుంది. వారి హోదా, సంపదలను తెలియజేసేందుకు వీలుగా ఈనంబర్లను కూడా జోడించుకుంటారు. 2008లో కూడా సౌదీ వ్యాపారి సయీద్ అబ్దుల్ గఫార్ ఖౌరీ ఒక నంబర్‌వన్ అని ఉన్న కారుప్లేట్‌కోసం 52.2 మిలియన్ల దిర్హమ్‌లు చెల్లించాడు. మధ్యప్రాచ్యంలో నిర్వహించే వేలం పాటల్లో వానిటీ ప్లేట్లకు భారీ ధర పలుకుతుంది. సింగిల్ అక్షరం ఆర్‌ప్లేట్‌కు హాంకాంగ్‌లో ఈ ఏడాది తొలినాళ్లలోనే 25.5 మిలియన్ల హాంకాంగ్ డాలర్లు ధరపలికింది. అంటే అమెరికా డాలర్లలో 3.2 మిలియన్ డాలర్లకు సమానం. దుబాయిలో పన్నురహిత జీవనశైలి అమలులో ఉండటంతో తరచూ మెగా బిలియనీర్లు ఈతరహా వేలంపాటల్లోతమకు నచ్చినవి దక్కించుకుంటుంటారు. 2016లో బిజినెస్‌మాన్ బల్వీందర్ సింగ్ సాహ్నీ డి5కు 33 మిలియన్ దిర్హమ్‌లు చెల్లించాడు.

## పాకిస్థాన్‌లో మరో సంక్షోభం

# నిరంతరం గ్యాస్ సరఫరా చేయలేమన్న పెట్రోలియం మంత్రి

**ఇస్లామాబాద్, ఏప్రిల్ 10:** పాకిస్థాన్ ఇప్పటికే ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతోంది. నిత్యవసర వస్తువుల ధరలు పెరిగిపోవడం, కరెంట్ కోతలు లాంటి పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పుడు తాజాగా పాకిస్థాన్ పెట్రోలియం శాఖ సహాయమంత్రి ముసాదిక్ మాలిక్ మరో షాకింగ్ విషయాన్ని ప్రకటించారు. దేశంలో 24 గంటలు గ్యాస్ సరఫరా అందించడం సాధ్యంకాదని పేర్కొన్నారు. గ్యాస్ నిల్వలు చాలా వరకు తగ్గిపోయాయని, సెహ్రీ, ఇఫ్తార్ సమయంలో గ్యాస్ లోడ్ షెడ్డింగ్ కూడా ముగుస్తుందని వెల్లడించారు. ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న గ్యాస్ సరఫరా సమస్యను పరిష్కరించేందుకు తాను కరాచీకి వస్తానని తెలిపారు. గ్యాస్ బిల్లును కూడా పేద, ధనిక కుటుంబాలు వేరుగా ఉంటాయన్నారు. ధనికులు గ్యాస్ బిల్లులు ఎక్కువగా కట్టాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అయితే ఇటీవల గ్యాస్ సరఫరా అంశంపై పాకిస్థాన్ ప్రధాన మంత్రి షెబాజ్ షరీఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రక్రియను పరిశీలించాలని, ఎటువంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని తెలిపారు. అలాగే గ్యాస్ సరఫరాకు అంతరాయం కలకగకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. కానీ గత వారం గ్యాస్ తగ్గిపోవడం వల్ల పవర్ ప్లాంట్లకు, పరిశ్రమలకు గ్యాస్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు సుయి సౌతర్న్ గ్యాస్ కంపెనీ ప్రకటించింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం గ్యాస్ సరఫరా కొరతపై ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (కెసిసిఐ) స్పందించింది. దీనిపై వెంటనే ప్రభుత్వ చర్యలు తీసుకోవాలని కోరింది. గ్యాస్ లేకుండా పరిశ్రమలు నడపలేమని బలవంతంగా వాటి ఉత్పత్తిని ఆపాల్సి వస్తుందని తెలిపింది. ప్రస్తుతం దేశంలో అనేక సవాళ్లు ఎదుర్కొంటున్నప్పటికీ కరాచీ వ్యాపారాల వల్ల 54శాతం ఎగుమతి చేస్తున్నామని 68శాతం ఆదాయాన్ని అందిస్తున్నామని కెసిసిఐ అధ్యక్షుడు మహమ్మద్ తారిఖ్ యూసుఫ్ తెలిపారు.

## జంషెడ్‌పూర్‌లో రెండు వర్గాల మధ్య ఘర్షణ

## 50మందికిపైగా అరెస్ట్, 144 సెక్షన్ విధింపు

**జంషెడ్‌పూర్,ఏప్రిల్ 10:** జార్ఖండ్‌లోని జంషెడ్‌పూర్‌లో ఇరు వర్గాల మధ్య చెలరేగిన హింసాత్మక ఘటనలకు సంబంధించి 50 మందికిపైగా నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టయినవారిలో రాష్ట్ర బిజెపి నేత అభయ్ సింగ్ కూడా ఉన్నారని ఎస్ఎస్‌పి ప్రభాత్‌కుమార్ తెలిపారు. ఆదివారం జంషెడ్‌పూర్‌లోని శాస్త్రి నగర్‌లో రెండు వర్గాల మధ్య ఘర్షణలు జరిగాయి. ఆరుగురు గాయపడ్డారు. అల్లరి మూకలను చెదరగొట్టేందుకు పోలీసులు బాష్ప వాయువు ప్రయోగించారు. నగరంలో 144 సెక్షన్ కింద నిషేధాజ్ఞలు విధించారు. జంషెడ్‌పూర్‌లో శనివారం రాత్రి హిందూ మతానికి చెందిన జెండాకు మాంసం ముక్క కట్టి ఉండటం కనిపించింది. దాంతో, ఆ మతానికి చెందినవారు తమకు అవమానం జరిగిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశంపై శాస్త్రినగర్‌లో ఆదివారం సాయంత్రం రెండు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. ఆందోళనకారులు పరస్పరం రాళ్లు, ఇటుకలు రువ్వుకున్నారు. రెండు దుకాణాలతో పాటు ఓ ఆటోరిక్షాకు నిప్పంటించారు. దాంతో, పోలీసులు బాష్పవాయువు ప్రయోగించి ఆందోళనకారులను అదుపు చేశారు.

# అమృత్‌పాల్ సన్నిహితుడు పపల్‌ప్రీత్‌సింగ్ అరెస్ట్

## పక్కా సమాచారంతో వలవేసి పట్టుకున్న పోలీసులు


**చండీగఢ్, ఏప్రిల్ 10:** ఖలిస్థాన్ సానుభూతిపరుడు అమృత్‌పాల్‌సింగ్ అత్యంత సన్నిహితుడిగా భావిస్తున్న పపల్‌ప్రీత్‌సింగ్‌ను పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. హోషియార్‌పూర్‌లో కౌంటర్ ఇంటెలిజెన్స్ విభాగం, పోలీసులు సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్‌లో అతడిని అదుపులోకి తీసుకున్నారు. అమృత్‌పాల్‌ను అరెస్ట్ చేయడానికి పంజాబ్ పోలీసులు మార్చి 18న చేపట్టిన ఆపరేషన్ విఫలమైన విషయం తెలిసిందే. ఆరోజు పోలీసుల కళ్లుకప్పి అమృత్‌పాల్ పారిపోయాడు. ఆ సమయంలో అతడి వెంట పపల్‌ప్రీత్ కూడా ఉన్నాడన్నది గమనార్హం. పరారీ తర్వాత పలు సిసిటివి ఫుటేజ్‌ల్లో వీరిద్దరూ కలిసి కనిపించారు. ఇటీవల వీరి ఫోటో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ నేపథ్యంలో పపల్‌ప్రీత్



హోషియార్‌పూర్‌లో ఉన్నట్లు సమాచారం అందడంతో పోలీసులు వలవేసి పట్టుకున్నారు. అమృత్‌పాల్‌కు కుడిభుజంగా పపల్‌ప్రీత్‌కు పేరుంది. అమృత్‌పాల్‌ను పోలీసులకు చిక్కకుండా తప్పించడంలో పపల్‌ప్రీత్‌ది కీలక పాత్రగా గుర్తించారు. పపల్‌కు పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్ఐతో సన్నిహిత సంబంధాలున్నాయని తెలుస్తోంది. పంజాబ్‌లో ఖలిస్థాన్ ఉద్యమాన్ని విస్తరించాలని ఐఎస్ఐ నుంచి ఎప్పటికపుడు అతడికి ఆదేశాలు అందుతున్నట్లు నిఘావర్గాలు గుర్తించాయి. ఇటీవల అమృత్‌పాల్‌కు సంబంధించిన ఓ వీడియో కూడా బయటకు వచ్చింది. తాను దేశం విడిచి పారిపోలేదని, త్వరలోనే ప్రపంచం ముందుకు మళ్లీ వస్తానని ఆ వీడియోలో అమృత్‌పాల్ పేర్కొన్నాడు. వైశాఖీ పర్వదినం సందర్భంగా పంజాబ్‌లో అల్లర్లు సృష్టించేందుకు అమృత్‌పాల్ వస్తాడనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. దాంతో, ఆ రాష్ట్ర పోలీసులు అప్రమత్తమయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా భారీ బందోబస్త్ ఏర్పాటు చేశారు. పోలీసులకు సెలవులు కూడా రద్దు చేశారు.

# ఐఎన్ఎస్ బ్రహ్మపుత్రలో ప్రమాదం ఓ యువ అధికారి మృతి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:** భారత నౌకాదళానికి చెందిన గైడెడ్ మిస్సైల్ ఫ్రిగేట్ ఐఎన్ఎస్ బ్రహ్మపుత్రలో ప్రమాదం జరిగిన విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. ఈ ప్రమాదంలో 23 యేళ్ల యువ అధికారి మోహిత్ ప్రాణాలు కోల్పోయారు. ఈ నౌక తీరరక్షణ విధుల్లో ఉండగా, ప్రమాదం చోటుచేసుకున్నట్లు సమాచారం. దీనిపై నౌకాదళ సీనియర్ అధికారి మాట్లాడుతూ 'ఏప్రిల్ 8న ఐఎన్ఎస్ బ్రహ్మపుత్ర సముద్రంలో విధులు నిర్వహిస్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో మోహిత్ అనే హాల్ ఆర్టిఫిసియర్ 4 అధికారి తీవ్రంగా



గాయపడి ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదానికి కారణాలపై నౌకాదళం దర్యాప్తు చేపట్టింద్షి అని పేర్కొన్నారు. నౌకాదళంలో హాల్ ఆర్టిఫిసియర్ 4కు పెట్టీ ర్యాంక్ హోదా ఉంటుంది. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన మోహిత్‌కు నౌకాదళం నివాళి అర్పించింది.' నౌకాదళ చీఫ్ అడ్మిరల్ ఆర్.హరికుమార్, ఇండియన్ నేవీ సిబ్బంది మోహిత్‌కు నివాళి అర్పించారు. ఆ ధీశాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం అని నేవీ ట్వీట్ చేసింది. భారత నౌకాదళంలోని ఐఎన్ఎస్ రణ్‌వీర్ 2022 జనవరిలో ముంబయి తీరంలో ఉండగా పేలుడు జరిగి ముగ్గురు సిబ్బందితోపాటు 12మంది చనిపోయారు. 2021 అక్టోబర్‌లో ఐఎన్ఎస్ రణ్‌విజయ్ విశాఖపట్టణంలో ఉండగా జరిగిన అగ్ని ప్రమాదంలో నలుగురు మృతిచెందారు.



# 40యేళ్లు పదవులు అనుభవించి నెహ్రూగాంధీ కుటుంబంపై విమర్శలా?

## గులామ్‌నబీ ఆజాద్‌పై జమ్ముకాశ్మీర్‌నేతల ఆగ్రహం

**శ్రీనగర్, ఏప్రిల్ 10:** కాంగ్రెస్‌పార్టీపైనా, రాహుల్‌గాంధీపైని కేంద్ర మాజీ మంత్రి మాజీ కాంగ్రెస్‌నేత గులామ్‌నబీ ఆజాద్‌చేసిన వ్యాఖ్యలపై శ్రీనగర్ కాంగ్రెస్‌నేతలు మండిపడుతున్నారు. నాలుగుదశాబ్దాలపాటు నెహ్రూగాంధీ కుటుంబం బిక్షతో పలు పదవులు, హోదాను అనుభవించిన నాయకుడు ఇపుడు నాలుక తిప్పుకుని మాట్లాడుతున్నాడంటూ ఆగ్రహం వ్యక్తంచేసారు. ఆజాద్ పార్టీపైనా, నెహ్రూగాంధీ కుటుంబంపైనా చేసిన విమర్శలు విద్రోహం కిందకే వస్తాయని ఆయన నెహ్రూగాంధీ కుటుంబ విదేయుడు అనడానికి ఎలాంటి అవకాశం లేదని పేర్కొన్నారు.

# బిల్లుల ఆమోదంపై కేంద్రం, రాష్ట్రపతికి తమిళనాడు అసెంబ్లీ తీర్మానం

- సిఎన్‌రవి వైఖరిపై ఫిర్యాదుల పరంపర
- తీర్మానం వెనువెంటనే ఆన్‌లైన్‌గేమింగ్ నిషేధ బిల్లుకు గవర్నర్ ఆమోదం

**చెన్నై, ఏప్రిల్ 10:** ఆన్‌లైన్ గేమ్‌లక్రమబద్ధీకరణ, ఆన్‌లైన్‌గేమింగ్ వ్యవస్థలపై నిషేధం విధించే బిల్లుకు ఎట్టకేలకు తమిళనాడు గవర్నర్ సిఎన్‌రవి ఆమోదం తెలిపారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ ప్రవేశపెట్టిన తీర్మానం వెనువెంటనే గవర్నర్ ఈ బిల్లులకు ఆమోదం తెలిపారు. అసెంబ్లీలో ఆమోదించిన బిల్లులకు నిర్దిష్ట కాలవ్యవధిలో గవర్నర్లు ఆమోదం తెలిపేవిధంగా చర్యలు తీసుకోవాలనికోరుతూ తమిళనాడు అసెంబ్లీ సోమవారం తీర్మానం ఆమోదించింది. అంతేకాకుండా త తీర్మానాన్ని కేంద్రం, రాష్ట్రపతికి కూడా పంపించాలనినిర్ణయించింది. గవర్నర్ గతనెలలోనే ఈ బిల్లును తిప్పిపంపించారు. 131రోజులపాటు ఈ బిల్లు గవర్నర్ వద్దనే పెండింగ్‌లో ఉందని తమిళనాడు ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అసెంబ్లీలో రెండోసారి ఆమోదించి పంపించినా తిప్పిపంపించారని రాష్ట్ర ప్రభుత్వం వాదిస్తోంది. అంతేకాకుండా సివిల్‌సర్వీస్ అభ్యర్థులతో మాట్లాడుతూ ఈ బిల్లులను ఒక స్వచ్ఛమైన విధానంలోనే తిరస్కరించామని, ఈ బిల్లులు డెడ్‌బిల్లులని ఆయన వ్యాఖ్యలు చేయడంపై తమిళనాడు డిఎంకెప్రభుత్వం మండిపడింది. ఆన్‌లైన్ గేమింగ్‌లో సుమారు 41 మంది చనిపోయారు. వీరంతా భారీ మొత్తాలు పోగొట్టుకోవడం వల్లనే ఆత్మహత్యలు పాలయ్యారని అందువల్లన ఈ బిల్లును తక్షణమే నిషేధించాలని కోరుతూ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బిల్లుకు ఆమోదం లభించింది. ఎఐఎడిఎంకప్రభుత్వం కూడా ఇదేతరహా బిల్లును ఆమోదించింది. ఆన్‌లైన్‌గేమ్‌లను క్రమబద్ధీకరించాలని నిర్ణయించింది. కోర్టు ఉత్తర్వులు ఈ బిల్లును రద్దుచేసాయి. ఆ తర్వాత వచ్చిన డిఎంకెప్రభుత్వం ఈ బిల్లునురూపొందించి ప్రత్యేకించి జస్టిస్ కె చంద్రు అద్యక్షతన ఉన్న కమిటీ నివేదిక ఆధారంగా కొత్తబిల్లునురూపొందించి అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. ఆ తర్వాత గవర్నర్‌వద్దనే ఈ బిల్లులు ఆగిపోయాయి. రాష్ట్రగవర్నర్ నిరవధికంగా బిల్లులను పెండింగ్‌లో ఉంచుతూ తమిళనాడుప్రజల సంక్షేమాన్ని విస్మరిస్తున్నారన్నారు.



అంతేకాకుండా అసెంబ్లీ గౌరవాన్ని కించపరిచే వ్యాఖ్యలుచేస్తున్నారని, శాసనవ్యవస్థ గొప్పతనాన్ని ఆయన తక్కువచేస్తున్నారని, పార్లమెంటరీ ప్రజాస్వామ్యవ్యవస్థలో శాసనవ్యవస్థకు ఉన్న గొప్పదనం ఆయనకు తెలియందికాదని స్టాలిన్ అన్నారు. ఈ బిల్లుతోపాటే గవర్నర్ వద్ద 20కిపైగా ఇతర బిల్లులు కూడా పెండింగ్‌లోఉన్నాయి. వీటిలోనే యూనివర్సిటీలకు ఛాన్సలర్‌గా ఆయన్ను తొలగించే బిల్లుకూడా ఉంది. గతంలో ఈ వ్యవహారశైలిని ప్రశ్నించిన మీడియాకు గవర్నర్ సమాధానం చెపుతూ రాజ్యాంగం కల్పించిన అధికారాలప్రకారమే కొనసాగుతున్నట్లు వివరణ ఇచ్చారు. బిజెపి అధికారంలో లేని రాష్ట్రాల్లోకూడా ఇదే విధంగా గవర్నర్ వర్సెస్‌ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వం అన్నట్లు నడుస్తున్నాయి. వీటిలో ఢిల్లీ సిఎం అరవింద్‌కేజ్రీవాల్, పశ్చిమబెంగాల్‌ముఖ్యమంత్రి మమతా బెనర్జీలు కూడా ఇదేవిదమైన సవాళ్లు ఎదుర్కొంటున్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను కూలదోసేందుకు గవర్నర్లపై ఒత్తిడితెస్తున్నారని, కేంద్రం గవర్నర్లను తమ చెప్పుచేతల్లో ఉంచుకుంటున్నదని మండిపడుతున్నారు. నాగాలాండ్ గవర్నర్‌గా ఉన్న కాలంలో కూడా సిఎన్‌రవి విమర్శలు ఎదుర్కొన్నారు.

# ప్రపంచదేశాల్లో 65.78కోట్లకుపెరిగిన కేసులు 68.37 లక్షలకుచేరిన మరణాలు

**జెనీవా, ఏప్రిల్ 10:** ప్రపంచదేశాల్లో కరోనా ఉధృతి మరింతగాపెరుగుతోంది. చిన్నచిన్న దేశాల్లో మరింత ఆందోళన వ్యక్తం అవుతోంది. సోమవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 68.49 కోట్లమందికికరోనా సోకి వారిలో 68.37 లక్షలమంది చనిపోయారు. మరో 39,687 మంది పరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 65.78 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.03 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.81 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.32 లక్షలమంది చనిపోయారు. మరో 6419 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 22.47 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.58 కోట్లమందికి కరోనాసోకి వారిలో 16.24 లక్షలమంది చనిపోయారు. మరో 6973 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.15 కోట్లకుపైగా నమోదుకాగా మరో 27.25 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నట్లు తేలింది. ఆసియా దేశాల్లో మొత్తం 21.57 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.42 లక్షలమందిచనిపోయారు. మరో 15,504 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.41 కోట్లమందివరకూ ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణాఫ్రికా దేశాల్లో మొత్తం 6.84 కోట్లమందికికరోనాసోకి వారిలో 13.53 లక్షలమందిచనిపోయారు. మరో 10,170 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 6.28 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికాదేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,672 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,73,775 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఇక 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.40 కోట్లకు పైగాబాధితులు వెలుగులోకి రాగా వారిలో 26,792 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,50,279 మందిపరిస్థితి ఆందోళనకరంగామారింది.

# బాలుడితో అనుచిత ప్రవర్తన - దలైలామా క్షమాపణలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:** బౌద్ధమత గురువు దలైలామా ఓ బాలుడి పెదాలపై ముద్దు పెట్టడం, తన నాలుకను నోటితో తాకాలని కోరడం తీవ్ర వివాదాస్పదమైంది. ఆయన తీరుపై పెద్దఎత్తున విమర్శలు వ్యక్తమవడంతో దలైలామా స్పందించారు. ఆ బాలుడికి, అతడి కుటుంబానికి క్షమాపణలు తెలిపారు. ఈ మేరకు తన ట్విట్టర్ ఖాతాలో అధికారిక ప్రకటన విడుదల చేశారు. మిమ్మల్ని హగ్ చేసుకోవాలని ఉంది అని ఓ బాలుడు దలైలామాను కోరారు. ఆ సమయంలో వారి మధ్య జరిగిన సంభాషణకు సంబంధించిన విడియో క్లిప్ ఒకటి ప్రస్తుతం వైరల్ అవుతోంది. అందులో ఆయన చేసిన వ్యాఖ్యలు ఎవరినైనా తనను కలిసే వ్యక్తులు, ముఖ్యంగా చిన్నారులతో దలైలామా సరదాగా ఉంటారు. కొన్ని సార్లు వారిని ఆటపట్టిస్తుంటారు. బహిరంగ సభల్లో అయినా, కెమెరాల ముందైనా ఆయన అలాగే ఉంటారు. అయితే జరిగిన దాడికి ఆయన విచారం వ్యక్తం చేస్తున్నారు అని దలైలామా బృందం ఆ ప్రకటనలో వెల్లడించింది. తన వద్ద ఆశీర్వాదం తీసుకునేందుకు వచ్చిన ఓ భారతీయ బాలుడిని దగ్గరకు తీసుకొని అతడి



పెదవులపై దలైలామా ముద్దు పెట్టిన విడియో ఒకటి ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ విడియోలో బౌద్ధ గురువు తన నాలుకను బయటపెట్టి,' నీ నోటితో నా నాలుకను తాకుతావా' అని అడగడం వినిపించింది. దీంతో ఆయన తీరుపై నెటిజన్లు తీవ్రంగా మండిపడ్డారు. ఇలాంటి ప్రవర్తనను సహించకూడదని పలువురు సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టారు.

# పెళ్లివేడుకల్లో వధువు సెలబ్రిటీ ఫైరింగ్ - గాలిలోకి నాలుగురౌండ్ల కాల్పులు

## పోలీస్ కేసు నమోదు: విస్తృత దర్యాప్తు

**లక్నో,ఏప్రిల్ 10:** ఉత్తరప్రదేశ్‌లోని హాత్రాస్‌లో జరిగిన ఒక వివాహంలో వధువు రివాల్వర్ చేతబూని గాలిలోకి నాలుగు రౌండ్లు కాల్పులుజరపడంపై యుపి పోలీసులు తీవ్రంగా పరిగణిస్తున్నారు. పెళ్లిలో వధువు వేదికపైనే రివాల్వర్‌ను తీసుకుని ఐదు సెకన్లపాటు గాలిల్లో నాలుగురౌండ్లు గాలిలోకి కాల్పులుజరిపింది. దీనిపై పోలీసులు దర్యాప్తుప్రారంబించడంతో ఇపుడు ఆ మహిళ పరారీలో ఉన్నట్లు తేలింది. ఇపుడు ఈ విడియోనెట్టింట వైరల్ కావడంతో ప్రభుత్వం కూడా తీవ్రంగా పరిగణించింది. ఈ విడియోలో ఒక వ్యక్తి వధువుకు లోడ్‌చేసిన రివాల్వర్ అందిస్తున్నాడు. వరుడు పక్కనే కూర్చుని ఈ వధువు వేడుకలకు చిహ్నంగా గాలిలోకి కాల్పులు జరిపింది. ఈమెకాల్పులపై వరుడు కూడా కొంతమేర భయకంపితుడయి కలవరపాటుకు గురయినట్లు కనిపించింది. ఆ తర్వాత రివాల్వర్‌ను ఆ వ్యక్తికి ఇచ్చేసింది. మరో వ్యక్తి వెనుకనిలుచుని నవ్వుతుండటం కనిపించింది. హాత్రాస్ జంక్షన్ ప్రాంతంలోని సలేమ్‌పూర్‌గ్రామంలోని ఒక గెస్టు హౌస్‌లో ఈ వేడుకలు నిర్వహించారు. జైమాల్ వేడుక తర్వాతనే ఈ సంఘటన



జరిగింది. అక్కడ వధూవరులు ఇద్దరూ దండలు మార్చుకుని కూర్చున్నతర్వాత వారిని బంధువులు ఆశీర్వదించడం ప్రారంభించి ఫోటోలకు ఫోజులిచ్చారు. నల్లటి షర్టులో ఉన్న ఒక వ్యక్తి వధువు కుటుంబీకులనుంచి ముందుకువచ్చి వేదికపైకి రాగానే వధువు పక్కనే నిలుచున్నాడు. తనవద్దనున్న రివాల్వర్‌ను తీసి వధువుకు ఇచ్చాడు. వెనువెంటనే వధువు కాల్పులు జరిపింది. హాత్రాస్ అదనపు ఎస్‌పి అశోక్ కుమార్‌సింగ్‌మాట్లాడుతూ ఇందుకు సంబంధించి విడియో ఆధారంగా కేసు నమోదు చేసామని, వధువు కుటుంబీకులను ఇంటారాగేట్‌చేస్తామన్నారు. అలాగే తుపాకి ఇచ్చిన వ్యక్తికోసం కూడా గాలిస్తున్నట్లు తెలిపారు. సెలబ్రిటీల వేడుకల్లో జరిగే ఈ కాల్పులకు తరచూ గాయపడుతున్న సంఘటనలు జరుగుతున్నాయి. చట్టప్రకారం వీటిపై నిషేధం ఉంది. సెలబ్రేటరీ ఫైరంగ్ చట్టవిరుద్ధమని లైసెన్సు ఉన్నా ఇలా చేసేందుకు వీలులేదన్నారు.



సోమవారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు, పక్కన మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తదితరులు

## స్వతంత్ర వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్న కేంద్రం

### సుప్రీం కోర్టులో కేసులు వేస్తే తప్ప బిల్లులు పాస్ అయ్యే పరిస్థితి లేదు

### గవర్నర్ రాష్ట్రప్రగతికి సహకరించకుండా మోకాలడ్డుతున్నారు : మంత్రి హరీష్‌రావు

**కొండపాక, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** కేంద్రం స్వతంత్ర వ్యవస్థలను రాజకీయంగా వాడుకుంటూ నిర్వీర్యం చేస్తుందని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖమంత్రి తన్నీరు హరీష్‌రావు మండిపడ్డారు. సిద్దిపేట జిల్లా కుకునూర్‌పల్లి మండలం మంగోలు శివారులో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతో కలిసి మాట్లాడారు. అసెంబ్లీలో బిల్లులు పాస్ చేసిన 7 నెలల నుంచి గవర్నర్ అమోదించడం లేదని దీని వెనుక రాజకీయం ఏమిటి అనేది అందరికీ తెలుసన్నారు. సుప్రీం కోర్టులో కేసులు వేస్తే తప్ప బిల్లు పాస్ అయ్యే పరిస్థితి లేదన్నారు. రాష్ట్ర ప్రగతిని అడ్డుకోవడానికి కేంద్రసర్కారు కుట్రలు చేస్తుందన్నారు. ఫారెస్ట్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తే అ బిల్లును అడ్డుకొని రాష్ట్రపతి పరిశీలనకు పంపడం ఏమిటని ఇది ప్రగతిని అడ్డుకోవడం కాదా అన్నారు. కామన్ రిక్రూట్మెంట్ ద్వారా ఉద్యోగాలు ఇస్తామంటే 7నెలలు అపి ప్రస్తుతం రాష్ట్రపతి పరిశీలనకు పంపడం సరికాదన్నారు. బీహార్, జార్ఖండ్ రాష్ట్రాలలో 1961నుంచి కామన్ రిక్రూట్మెంట్ బోర్డు లున్నాయన్నారు. గవర్నర్ చర్యలను తెలంగాణ సమాజం అసహించుకుంటుం దన్నారు. గవర్నర్ రాష్ట్ర ప్రగతికి సహకరించడం మాని మోకాల్లడ్డం పెడుతున్నారని మండిపడ్డారు. సరైన సమయంలో కేంద్రానికి తెలంగాణ సమాజం గుణపాఠం చెబుతుందన్నారు. మూడుబిల్లులు పాస్ చేసినందులకు గవర్నర్‌కు మంత్రి కృతజ్ఞతలుతెలిపారు. సమావేశంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, డీసీసీబీచైర్మన్ చిట్టిదేవేందర్‌రెడ్డి, గ్రంధాలయ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంపిపి ర్యాగలసుగుణ, వైస్‌ఎంపిపి దేవి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## వివేకా హత్య కేసు: హైకోర్టులో అవినాష్ రెడ్డి మరో పిటిషన్

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో కడప ఎంపి అవినాష్ రెడ్డి తెలంగాణ హైకోర్టులో మరో పిటిషన్ దాఖలు చేశారు. గత నెల 14వ తేదీన సిబిఐ అధికారులు తనను విచారించిన సమయంలో తీసిన ఆడియో, వీడియోను కోర్టుకు సమ ర్పించేలా చూడాలని ఆయన తన పిటిషన్‌లో కోరారు. తనను సిబిఐ అధికారులు విచారించే సమయంలో ఆడియో, వీడియో రికార్డింగ్ చేసేలా చూడాలని, వీటిని ఎప్పటి కప్పుడు కోర్టుకు ఇచ్చేలా చూడాలని ఆయన తన పిటిషన్‌లో కోరారు.

## నష్టాల్లో మార్క్‌ఫెడ్

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** తెలంగాణ సహకార మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్‌కు (మార్క్‌ఫెడ్) నష్టాలు వెంటాడుతున్నాయి. ప్రతీ ఏటా మార్క్‌ఫెడ్ మొక్కజొన్న, కంది, పెసర, మినుము, శనగలు, పొద్దుతిరుగుడు, జొన్నలు తదితర వాటిని మద్దతు ధరకు కొనుగోలు చేస్తోంది. అయితే ఈ పంట ఉత్పత్తుల సేకరణలో వస్తున్న నష్టాలను ప్రభుత్వం సర్దుబాటు చేయకపోవడంతో తొమ్మిదేళ్లలో నష్టాలు పెరుగుతూ వస్తున్నాయి. ఈ నేపథ్యంలో వివిధ పంటల సేకరణకు సంబంధించి మార్క్‌ఫెడ్‌కు 2,100 కోట్ల నష్టం వాటిల్లింది. కాగా రాష్ట్రం ఏర్పాటు అయినప్పటి నుండి మొక్కజొన్నలను కొనుగోలు చేసిన మార్క్‌ఫెడ్ రెండేళ్ల నుండి దాన్ని నిలిపివేసింది. అలాగే 2022-23 వానాకాలంలో కంది, జొన్నలు, పెసర, మినుము, శనగలు తదితర పంట ఉత్పత్తులను సేకరణ చేయ లేదు. ప్రస్తుత యాసంగి లో కేంద్రం అనుమతించిన మేరకు 45వేలటన్నుల శనగల సేకరణ చేపట్టింది.

## రూ.4 వేల కోట్లతో రెండు ట్రాన్స్ మిషన్ ప్రాజెక్టులు

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** దేశంలో రెండు ట్రాన్స్ మిషన్ ప్రాజెక్టులను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వ యాజమాన్యంలోని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ నిర్ణయించింది. ఈ రెండు ప్రాజెక్టుల నిమిత్తం దాదాపు 4,071 కోట్ల రూపాయల మేర పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్ కూడా ఇచ్చినట్లు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ఈ రెండు ట్రాన్స్ మిషన్ ప్రాజెక్టుల్లో ఒకటి ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు విండ్ ఎనర్జీ జోన్, సోలార్ ఎనర్జీ జోన్‌లో పార్ట్ ఎ, పార్ట్ బి కింద 3,546.94 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఆమోదం లభించింది.

## కొనసాగుతున్న జెఇఇ మెయిన్ పరీక్షలు

### 15 వరకు కొనసాగనున్న రెండో విడత పరీక్షలు

### 9.40 లక్షల మంది దరఖాస్తు

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** దేశంలోని ఐఐటీ, ఎన్ఐటీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామ్(జేఈఈ) మెయిన్-2023 రెండో విడత పరీక్షలు దేశ వ్యాప్తంగా కొనసాగుతున్నాయి. ఈ నెల 6 నుంచి ప్రారంభమైన పరీక్షలు దేశంలోని 330 నగరాల్లోన ఈ నెల 15 వరకు కొనసాగనున్నాయి. జేఈఈ మెయిన్ మొదటి విడత కంటే రెండో విడతలో దరఖాస్తులు ఎక్కువ వచ్చాయి. జనవరిలో జరిగిన జేఈఈ మెయిన్ పరీక్షలకు 8.60 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. ప్రస్తుతం జరుగుతున్న రెండో విడతకు 9.40 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ నెల 6, 8, 10 తేదీల్లో జరగాల్సిన పరీక్షలు ముగిశాయి. 11, 12, 13, 15 తేదీల్లో జరగాల్సిన పరీక్షలు మిగిలి ఉన్నాయి. జేఈఈ మొదటి విడత, రెండో విడతలో వచ్చిన స్కోర్‌లో ఉత్తమమైన దాన్ని పరిగణనలోకి తీసుకొని ఆలిండియా ర్యాంకులను కేటాయిస్తారు. సామాజిక వర్గాల వారీగా కటాఫ్ మార్కులను కేటాయిస్తారు. కటాఫ్ మార్కుల ఆధారంగా జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు 2.50 లక్షల మందిని అర్హులుగా ప్రకటించనున్నారు.

## టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన హాష్ ఆయిల్ స్మగ్లర్లు

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులకు ఇద్దరు హాష్ ఆయిల్ స్మగ్లర్లు దొరికిపోయారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి పది సీసాలలో వున్న 71 గ్రాముల హాష్ ఆయిల్‌ను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి గుమ్మి చక్రవర్తి సోమవారం మీడియాకు వెల్లడించారు. ఓల్డ్ బోయిన్‌పల్లికి చెందిన నవీన్ అలియాస్ చిన్నా బ్యాండ్ మేళంలో సభ్యుడుగా వున్నాడు. అయితే ఇందులో వచ్చే ఆదాయం కుటుంబ పోష ణకు సరిపోక పోవడంతో దారితప్పాడు. ఇదే సమయంలో చెడు వ్యసనాలకులోనై హాష్ ఆయిల్ స్మగ్లర్‌గా మారాడు. విజయవాడలో తనకు పరిచయం వున్న ఓ వ్యక్తి ద్వారా హాష్ ఆయిల్‌ను ఇతను తెప్పించి దానిని అధిక ధరకు హైదరాబాద్‌లో తనకు బాగా నమ్మకం వున్న వారికి అమ్మేవాడు. ఈ క్రమంలో అంబర్‌పేట్‌లోని వడ్డెరబస్తీకి చెందిన సాయిరాం అనే వ్యక్తిని తన వెంట కలుపుకుని అతనితో కలిసి హాష్ ఆయిల్‌ను అమ్మసాగాడు. ఇటీవల విజయవాడ నుంచి పది సీసాల హాష్ ఆయిల్‌ను నవీన్ తెప్పించి అందులో ఐదు సీసాలను సాయిరాంకు ఇచ్చాడు. మిగతా వాటిని తన వద్ద వుంచుకున్నాడు. కాగా దీని గురించి పక్కా సమాచారం అందుకున్న తూర్పు మండల టాస్క్‌ఫోర్స్ ఇన్ స్పెక్టర్ సంతోష్ కుమార్ నేతృత్వంలోని పోలీసు బృందం ఆదివారం నిఘా వుంచగా మొదట అంబర్‌పేట్‌లోని వడ్డెరబస్తీలో సాయిరాం ఐదు సీసాల హాష్ ఆయిల్‌తో దొరికిపోగా ఆ తరువాత నవీన్ మరో ఐదు సీసాల హాష్ ఆయిల్‌తో పట్టుబడ్డాడు. పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ నిమిత్తం నల్లకుంట పోలీసులకు అప్పగించారు.

# 13 నుంచి 18 కేంద్రాల్లో ఎస్ఎస్‌సి మూల్యాంకనం

### నేటితో ముగియనున్న టెన్త్ ప్రధాన పరీక్షలు

### సామాన్యశాస్త్రం పరీక్షలో 7 మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరుగుతున్న ఎస్ఎస్‌సీ పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం ఈ నెల 13నుంచి ప్రారంభం కానుంది. రాష్ట్రవ్యాప్తంగా 18 కేంద్రాల్లో మూల్యాంకనాన్ని నిర్వహించనున్నారు. గత ఏడాది 12 కేంద్రాల్లో మూల్యాంకనం నిర్వహించగా ఈ ఏడాది అదనంగా మరో 6 కేంద్రాల్లో కలిపి మొత్తం 18 కేంద్రాల్లో నిర్వహించనున్నారు. ఈ ఏడాది నుంచి ఎస్ఎస్‌సీ విద్యార్థులకు 11 పేపర్లకు బదులుగా కేవలం 6 పేపర్లతోనే పరీక్షలను నిర్వహించగా వాటికి సంబంధించిన జవాబుపత్రాల మూల్యాంకనం ప్రక్రియను వారం రోజుల్లో అంటే 20 లోపు పూర్తి చేయాలని అధికారులు భావిస్తున్నారు. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ ఇప్పటికే డీఈవోలకు జారీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎస్‌సీ పరీక్షలకు 4,64,620 మంది దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఈ నెల 3 నుంచి ప్రారంభమైన 10వ తరగతి పరీక్షలు నేటి(మంగళవారం)తో ముగియనున్నాయి. నేటితో ప్రధాన పరీక్షలు ముగియనున్నప్పటికీ 12న ఓఎస్ఎస్‌సీ సంస్కృతం, అరబిక్ పేపర్-1, ఒకేషనల్ కోర్సు థియరి పరీక్ష, 13న ఓఎస్ఎస్‌సి సంస్కృతం, అరబిక్ పేపర్-2 పరీక్షలతో మొత్తం ఎస్ఎస్‌సీ పరీక్షలు పూర్తి కానున్నాయి. సోమవారం జరిగిన సామాన్య శాస్త్రం పరీక్షకు 3 గంటలపాటు కాకుండా 3గంటల 20నిమిషాల సమయం కేటాయించారు. ఉదయం 9.30 గంటలకు ప్రారంభమైన పరీక్ష మధ్యాహ్నం 12.50 గంటలకు ముగిసింది. సోమవారం జరిగిన సామాన్యశాస్త్రం పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా 99.61 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా 7 మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదైనట్లు ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ లింగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో ఒక ఇన్విజిలేటర్‌ను సస్పెండ్ చేసినట్లు చెప్పారు. అలాగే విధుల నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు హనుమకొండ జిల్లాలో ఒక సీఎస్‌ను, ఒక డిపార్ట్‌మెంటల్ అధికారిని విధుల నుంచి తప్పించినట్లు తెలిపారు. నేడు(మంగళవారం) సాంఘిక శాస్త్రం పరీక్ష యధావిధిగా 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటలవరకు కొనసాగనుంది.

# 3 లక్షలు దాటిన ఎంసెట్ దరఖాస్తులు

### గత ఏడాది కంటే పెరిగిన సంఖ్య

### అపరాధ రుసుం లేకుండా ముగిసిన గడువు

### రూ. 5000 అపరాధ రుసుంతో మే 2 వరకు అవకాశం

### ఇప్పటి వరకు 3,05,185 మంది దరఖాస్తు

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం నిర్వహిస్తున్న ఎంసెట్-2023కి దరఖాస్తులు 3లక్షలు దాటాయి. అపరాధ రుసుంతో గడువు ముగిసిన సోమవారానికే గత ఏడాది కంటే ఎక్కువ దరఖాస్తులు వచ్చాయి. గత ఏడాది అపరాధరుసుంతో దరఖాస్తు గడువు ముగిసే నాటికి 2,66,714 మందిదరఖాస్తు చేసుకున్నారు. కానీ సోమవారంతో అపరాధ రుసుం లేకుండా దరఖాస్తె గడువు ముగిసిన సమయానికే 3,05,185 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ సంఖ్య అపరాధ రుసుంతో కలిపితే ఇంకా పెరిగే అవకాశం ఉంది. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లోని ఇంజనీరింగ్ కోర్సులతోపాటు.. అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎంసెట్-2023కి సోమవారం సాయంత్రం వరకు 3,05,185 మంది దరఖాస్తు చేసుకున్నట్టు ఎంసెట్-2023 కన్వీనర్ ప్రొఫెసర్ డీన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో ఇంజనీరింగ్‌కి 1,95,515 మంది దరఖాస్తు చేసుకోగా అగ్రికల్చర్, పార్మసీకి 1,08,457మంది తమ దరఖాస్తులను అప్‌లోడ్ చేసినట్టు కన్వీనర్ తెలిపారు. ఇంజనీరింగ్‌తోపాటు. అగ్రికల్చర్ ఫార్మసీ పరీక్షలు రెండింటికి కలిపి 333మంది దరఖాస్తుచేశారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఫీజు రూ.500గా నిర్ణయించగా, ఇతరులకు రూ.900గా నిర్ణయించారు. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు విద్యార్థులు రెండు పరీక్షలను రాయాలనుకుంటే రూ. 1000 చెల్లించాలని అదేఇతరులు రెండు పరీక్షలను రాయాలనుకుంటే మాత్రం రూ.1800 చెల్లించాలని సూచించారు. అపరాధ రుసుం లేకుండా సోమవారంతో గడువు ముగిసింది. అపరాధ రుసుం రూ. 250తో నేటి(మంగళవారం) నుంచి ఏప్రిల్ 15 వరకు రూ. 500తో ఏప్రిల్ 20 వరకు, రూ. 2500తో ఏప్రిల్ 25 వరకు, రూ. 5000 అపరాధ రుసుంతో మే 2 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఏప్రిల్ 30 నుంచి విద్యార్థులు తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలను మే 10, 11 తేదిల్లో నిర్వహించనున్నారు. ఇంజనీరింగ్ పరీక్షలను మే 12 నుంచి 14 వరకు రెండు సెషన్‌లలో నిర్వహంచనున్నారు.

# తెలంగాణలో తగ్గిన మామిడి విస్తీర్ణం

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** ప్రకృతి వైపరీత్యాలు, ప్రభుత్వ ప్రోత్సాహం లేకపోవడం వంటి కారణాలతో తెలంగాణలో మామిడి తోటల పట్ల రైతాంగం ఆసక్తి కనపరచడం లేదు. ఫలితంగా రాష్ట్రంలో మామిడి తోటల విస్తీర్ణం గణనీయంగా తగ్గుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల ఎకరాల్లో మామిడి తోటలు ఉండగా, ఇప్పుడవి 3 లక్షల ఎకరాకు పడిపోంయాయి. వాతావరణంలో చోట చేసుకుంటున్న మార్పుల వల్ల మామిడి చెట్లకు పూత, పిందె నిలవడం లేదు. చెట్టు ఒక ఏడాది కాస్తే, మరో ఏడాది కాయడం లేదు. ఒక వేళ పిందెలు నిలబడినా అకాల వర్షాలు, వడగండ్లు, ఈదురుగాలులతో పూత, పిందె, కాయలు పడిపోవడం, చెట్లు విరిగిపోవడం, అన్నీ బాగున్నా తెగుళ్లు వ్యాపించడం, మరోవైపు కోతల బెడద కూడా ఎక్కువ కావడంతో మామిడి రైతులు భారీగా నష్టాలను చవిచూస్తున్నారు. వీటన్నింటినీ అధిగమించిన తదుపరి చివరకు ఎంతోకొంత దిగుబడి వచ్చినా వాటిని అమ్ముకునేందుకు మార్కెటింగ్ సౌకర్యాలు లేక గిట్టుబాటు ధరలు లభించడం లేదు. దీంతో ఇతర రాష్ట్రాల్లోని కర్నూల్, బీదర్, గుల్బర్గా, నాగ్‌పూర్ తదతర మార్కెట్లకు మామిడి కాయలను తరలించినా అక్కడికి తీసుకెళ్లాక ధర ఉంటే లాభం వస్తుండగా, లేదంటే నష్టమే మిగులు తోందని రైతులు నిరాస చెందుతున్నారు. మరోవైపు మామిడి రైతులకు ప్రభుత్వం నుండి ఎలాంటి ప్రోత్సాహకాలు అందడం లేదు. దీంతో మామిడి రైతులు నష్టాల పాలవుతుండటంతో చివరకు తోటలను తీసేస్తున్నారు. దీనికి బదులుగా మామిడి రైతులు పామాయిల్ తదితర పంటలను సాగు చేస్తున్నారు.

## ప్రధాని మోడీ మద్దతు లేకుండా అదానీ వ్యాపారమే లేదు: నారాయణ

### నెల రోజులపాటు సాగే బిజెపికి హటావో.. దేశ్‌కి బచావో యాత్ర పోస్టర్ ఆవిష్కరణ




సోమవారం హైదరాబాద్‌లో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నారాయణ తదితరులు

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** రైళ్లు, రైల్వేస్టేషన్లు, పోర్టులను ప్రజా సొమ్ముతో అభివృద్ధి చేసిన తరువాత.. వాటిని కార్పొరేట్ శక్తులకు అమ్మేందుకు మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ విమర్శించారు. మోడీ మద్దతు లేకుండా అదానీ వ్యాపారమే లేదన్నారు. సీపీఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఈ నెల 14 నుంచి మే 15 వరకు చేపట్టనున్న బీజేపీకి హటావ్.. దేశ్‌కి బచావో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను పార్టీ రాష్ట్ర కార్యాలయం ముగ్ధూమ్ భవన్‌లో సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనం నేని సాంబశివరావుతో కలిసి సోమవారం హైదరాబాద్‌లో నారాయణ ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లా డుతూ లాభాలను చూపించి, ప్రైవేటుపరం చేసేందుకే కేంద్ర ప్రభుత్వం వందేభారత్ రైలును తీసుకొచ్చిందని విమర్శించారు. ఒకవైపు ఎయిర్ ఇండియాను ప్రైవేటుపరం చేసి.. మరోవైపు ప్రజాసొమ్ముతో వంద ఎయిర్ పోర్ట్‌లను ఎవరికోసం నిర్మిస్తున్నారని మోడీ ప్రభుత్వాన్ని నారాయణ నిలదీశారు. ఎయిర్‌పోర్టులను కూడా కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు.

రూ. 15 లక్షల కోట్ల ఆస్తులు కలిగిన బీఎస్ఎన్ఎల్ సంస్థకు కేవలం రూ. 35 కోట్ల అప్పును కూడా కేంద్రం ఇవ్వలేదని విమర్శించారు. ప్రధాని పదవికి చదువుకు సంబంధం లేకపోయినా చదువుకున్న డిగ్రీ అంశంలో కూడా మోడీ అబద్ధాలు చెబుతూ అనైతికంగా వ్యవహరిస్తూ ప్రధాని స్థాయిని దిగజార్చుకున్నారని నారాయణ మండిపడ్డారు. అదానీ బంగారు చిలక అని.. కూపీలాగితే మోడీ, అమిత్ షాలు బయటకు వస్తారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ప్రధాని మోడీ అవినీతి గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు.

దేశాన్ని సర్వనాశనం చేస్తున్న మోడీలాంటి ప్రధానిని తానెప్పుడు చూడలేదన్నారు. పేపర్ లీకేజీ కేసులో అరెస్ట అయిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ లాంటి దొంగల ముఠాకు మోడీ నాయకునిగా వ్యవహరిస్తూ.. నేను ఉన్నా.. గో హెడ్ అని మోడీ అంటున్నారని కూనంనేని విమర్శించారు. ఈ నెల 14 నుంచి వచ్చే నెల 15 వరకు బీజేపీ హటావో.. దేశ్ కి బచావో నినాదంతో చేపట్టనున్న ప్రజల వద్దకు సీపీఐ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు.

# రైల్వేల అభివృద్ధికి సహకరించని టిఎస్ సర్కార్

### కేంద్రం నిధులు ఇస్తున్నా రాష్ట్ర వాటా విడుదలలో జాప్యం

### బిఆర్ఎస్‌పై విరుచుకుపడిన బిజెపి సీనియర్ నేత గూడూరు నారాయణరెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రాజెక్టుల అమలు విషయంలో తెలంగాణకు కేంద్రం సాయంపై ప్రజలను మోసం చేయడం మానుకోవాలని బిజెపి సీనియర్ నేత గూడూరు నారాయణరెడ్డి ప్రభుత్వానికి సూచించారు. సోమవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యంగా రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టులకు కేంద్రం సహాయం చేస్తుందని టిఎస్ ప్రభుత్వం తన బాధ్యతలను పూర్తిచేయడంలో బాధ్యతారాహిత్యంగా అసత్య ప్రచారం చేస్తుందని వాస్తవాలను కప్పిపుచ్చుతోందని ఆయన ఆరోపించారు. రైల్వే ప్రాజెక్టులకు మ్యాచింగ్ గ్రాంట్‌లు విడుదల చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై అనవసరంగా ఆరోపణలు చేస్తోందన్నారు. ఎంఎంటిఎస్ ఫేజ్ 2 కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.544 కోట్లు ఇవ్వాల్సి ఉండగా, రాష్ట్ర ఇప్పటి వరకు రూ.279 కోట్లు మాత్రమే విడుదల చేసిందన్నారు. ఇన్నాళ్లు నిధుల విడుదల కోసం కేంద్రం లేఖలు పంపుతున్నా తెలంగాణ ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు. రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని ఇది సూచిస్తుందన్నారు. రైల్వే ప్రాజెక్టుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇంకా రూ.986 కోట్లు డిపాజిట్ చేయాల్సి ఉందన్నారు. ప్రాజెక్టులను చేపట్టేందుకు మొత్తం రూ.7350 కోట్లు అంచనా వేయగా, టిఎస్ ప్రభుత్వం రూ.2265 కోట్లు జమ చేయాల్సి ఉందన్నారు. వాస్తవాలు ఇలా ఉండగా, ప్రాజెక్టులు అమలులో జాప్యంపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై పదేపదే ఆరోపణలు చేస్తుందన్నారు. మ్యాచింగ్ గ్రాంట్‌లను జమ చేయడంలో రాష్ట్రంలో అడ్డుపెడుతుంటే, రైల్వేలు ప్రాజెక్టులు ఎలా పూర్తి చేస్తారని ప్రశ్నించారు. మరోవైపు రాయదుర్గంనుంచి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు వరకు రూ.6250 కోట్లతో మెట్రో రైలును నిర్మిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించిందన్నారు. ఎంఎంటిఎస్ ఫేజ్ 2కి రూ.544 కోట్లు చెల్లించలేదని ప్రభుత్వం రూ.6250కోట్లు ఎట్లా భరిస్తుందన్నారు. ఇది ప్రజలను మోసం చేయడం తప్ప మరొకటికాదు, వేల కోట్ల రూపాయల విలువైన వాగ్ధానాలు, ప్రాజెక్టులను తుంగలో తొక్కి వాటిని మరిచిపోవడం టిఎస్ ప్రభుత్వానికి అలవాటుగా మారిందన్నారు. ఎయిర్‌ఫోర్టును వినియో గించుకునే ప్రయాణికుల సంఖ్యచాలా తక్కువగాఉంటుందని, ఎయిర్‌పోర్టు మెట్రోరైలు ప్రాజెక్టు ఆచరణ సాధ్యంకాదన్నారు. ప్రాజెక్టు ప్రారంభించిన తరువాత హైదరాబాద్ మెట్రో రైలునిర్వహణ వ్యయంతో 25శాతం కూడా ఉండగపోవచ్చునన్నారు. మంత్రికెటిఆర్ ఉద్దేశ్యపూర్వకంగా భారీప్రాజెక్టులు ప్రకటిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. కానీ రాష్ట్రఆర్థిక పరిస్థితి, ప్రాజెక్టుల నిర్వహణలో దానిసమర్థత వంటివాస్తవాలు ఈ వాగ్ధానాలను తుంగలో తొక్కులో తొక్కుతున్నారన్నారు.

# కన్నకుమార్తెలకు విషమిచ్చిన కసాయి తండ్రి

### ఆస్పత్రికి తరలిస్తుండగా పెద్దకూతురు మృతి

**పాలకుర్తి ప్రభాతవార్త :** కన్న కూతర్లను కడతేర్చడానికి కన్న తండ్రే విషమిచ్చిన దారుణ సంఘటన జనగామ జిల్లా జానకిపురం గ్రామంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలో జానకిపురం గ్రామానికి చెందిన గుండె శ్రీను, ధనలక్ష్మిలకు ముగ్గురు సంతానం పెద్ద కుమార్తె నాగప్రియ(9), చిన్న కుమార్తె నందిని(5), రక్షిత్ తేజ్(4)లు కలరు వృత్తి రీత్యా శ్రీను తాపీ మేస్త్రీ పని చేస్తుంటాడు. మధ్యానికి బానిస అయిన శ్రీను రోజు భార్య ధనలక్ష్మీని వేధిస్తుండేవాడు. అతనిపై తన భార్య పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వగా జైలు శిక్షను అనుభవించి బెయిల్‌పై విడుదల అయ్యాడు. గ్రామ పెద్ద మనుషుల సమక్షంలో పంచాయితీ చేసుకుని తన కుటుంబాన్ని మంచిగా పోషించుకుంటాను అని ఒప్పుకుంటాడు. ఇందుకు ధనలక్ష్మి తన ముగ్గురు సంతానం కలిసి శ్రీను దగ్గరే ఉంటున్నారు. ఈ నెల 6న మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో శ్రీను కూల్‌డ్రింక్, చికెన్ కూరలో పురుగుమందును కలిపి ఏమీ తెలియనట్టు తన కుమార్తెలకు తినిపించాడు. అది తిన్న ఇద్దరు కుమార్తెలు వాంతులు విరేచనాలతో అస్వస్థతకు గురవుతారు. ధనలక్ష్మి వారిని జనగామ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అక్కడి వైద్యులు మెరుగైన వైద్యం చేయించాలని సూచించగా వరంగల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పెద్దకుమార్తె నాగప్రియ సోమవారం మృతి చెందింది. చిన్నకూతురు నందిని ఆరోగ్యంకూడా విషమించడంతో మైరుగైన వైద్యం కోసం హైదరాబాద్ గాంధీఆస్పత్రికి తరలించారు. శ్రీను భార్య ధనలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



న్యూఢిల్లీలో ప్రదర్శనను తిలకిస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

## ఫైన్ ప్రదర్శనలో ఆకట్టుకున్న జిల్లా విద్యార్థినిల ప్రదర్శనలు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** రాష్ట్రపతి భవన్ సాంస్కృతిక కేంద్రం (ఆర్‌బిసిసి) ఢిల్లీ వేదికగా 4 రోజుల పాటు నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక ఫైన్ ప్రదర్శనలో జిల్లా విద్యార్థినీల ఎగ్జిబిట్స్ విశేషంగా ఆకట్టుకున్నాయని జిల్లా విద్యాశాఖాధికారి డి.మాధవి తెలిపారు. రాష్ట్రపతి భవన్‌లో ఎన్ఐఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్రపతి ద్రౌపదిముర్ము చేతుల మీదుగా ప్రతిష్టాత్మక ఫెస్టివల్ ఆఫ్ ఇన్నోవేషన్ అండర్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ 2023 కార్యక్రమం సోమవారం అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా తెలంగాణ స్టాల్స్‌ను రాష్ట్రపతి ప్రత్యేకంగా తిలకించారు. జిల్లాకు చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చందనాపూర్ విద్యార్థిని దాసరి హార్షిత, అల్ఫోర్స్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ముస్త్యాల పూజశ్రీల ప్రదర్శనలను తిలకించి రాష్ట్రపతి ఈ మేరకు ఎగ్జిబిట్స్ వివరా లను విద్యార్థినీలను అడిగితెలుసుకున్నారు. రాష్ట్రంనుంచి ఈ ప్రదర్శనలో మొత్తం 8మంది పాల్గొంటుండగా ఉమ్మడి కరీంనగర్‌జిల్లా నుంచి ఈ ఇరువురు విద్యార్థినీలు హాజరవుతున్నారు. జిల్లాకలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ ఫైన్‌లో పాల్గొంటున్న విద్యార్థినీలకు, ఉపాధ్యాయ బృందాన్ని సోమవారం ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి బి.రవినందన్‌రావుతోపాటు గైడ్ టీచర్ సంపత్ కుమార్ తదితరులున్నారు.



## టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

### నిరుద్యోగులకు ప్రభుత్వం భరోసా కల్పించాలి

### ఏఐఎస్ఎఫ్ నిరసన దీక్షలో వక్తలు

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) నిర్వహించిన పోటీ పరీక్షల పేపర్ లీకేజీపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్(ఏఐఎస్ఎఫ్) నిర్వహించిన నిరసన దీక్షలో పాల్గొన్న వక్తలు డిమాండ్ చేశారు. టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీ అంశంపై ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ నాయకత్వంలో హిమాయత్‌నగర్‌లో నిరసన దీక్ష చేపట్టారు. దీక్షకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మద్దతు ప్రకటించి నిరసన దీక్షలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోని 30 లక్షల మంది నిరుద్యోగులకు భరోసా కల్పించేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. టెన్త్ పేపర్ లీకేజీలో ఏ1గా ఉన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎంపీ బండి సంజయ్‌పై న్యాయ విచారణ జరిపించి పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేసి.. క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కూనంనేని డిమాండ్ చేశారు. దీక్షకు మద్ధతు తెలిపిన సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా విద్యా కాషాయీకరణ, కార్పొరేటీకరణకు దోహద చేసే విధంగా నూతన జాతీయ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి బలహీన వర్గాలకు విద్యను దూరం చేసే కుట్రలను బీజేపీ చేస్తోందని మండిపడ్డారు. సినీ నటుడు, దర్శక, నిర్మాత ఆర్ నారాయణ మూర్తి దీక్షకు సంఘీభావం తెలిపి మాట్లాడుతూ విద్యార్థులే దేశానికి భవిష్యత్తు అన్నారు. వారి జీవితాలతో ప్రభుత్వాలు చెలగాటం ఆడటం దారుణమన్నారు. సమస్యలు పరిష్కరిం చుకోవడానికి పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఏఐఎస్ఎఫ్ చేపట్టిన దీక్షకు ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, పీడీఎస్‌యూ, పీడీఎస్ యూ(విజృంభణ) సంఘాలు మద్ధతు ప్రకటించాయి.

## టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన గంజాయి, చరస్ స్మగ్లర్

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో మాదకద్రవ్యాల స్మగ్లర్ల ఆగడాలు ఆగడం లేదు. ఓవైపు పోలీసు, అబ్కారీ శాఖ అధికారులు వరుసగా మాదకద్ర వ్యాల స్మగ్లర్లను అరెస్టు చేస్తున్నా మరోవైపు కొత్తవారు వస్తూనే వున్నారు. ఈ క్రమంలోనే తూర్పు మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఓ స్మగ్లర్‌ను అరెస్టు చేసి అతని వద్ద నుంచి 183 గ్రాముల చరస్, 340 గ్రాముల గంజాయిని జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి గుమ్మి చక్రవర్తి సోమవారం మీడియాకు వెల్లడించారు. శివార్లలోని కాటేదాన్‌కు చెందిన సయ్యద్ షర్ఫుద్దీన్ (23) కొంత కాలంగా చరస్, గంజాయిని స్మగ్లింగ్ చేయసాగాడు. మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌కు చె ందిన ఇతను కొంతకాలం క్రితం హైదరాబాద్‌కు మకాం మార్చి మాదకద్రవ్యాల స్మగ్లర్‌గా మారాడు. మొదట మాదకద్రవ్యాలకు బానిసగా మారిన ఇతను ఆ తరువాత స్మగ్లర్ అవతారం ఎత్తాడు. స్థానికంగా వుండే స్మగ్లర్ల నుంచి వీటిని కొంటూ అధిక ధరకు ఇతరుఅకు అమ్మసాగాడు. ఏడాది క్రితం ఓసారి ఇతను రాంగోపాల్‌పేట్ పోలీ సులకు మాదకద్రవ్యాల కేసులో అరెస్టయి జైలుకు వెళ్లాడు. జైల్లో వున్న తరుణంలో అక్కడ పరిచయం అయిన మహారాష్ట్రకు చెందిన మాదకద్రవ్యాల స్మగ్లర్లతోనూ పరి చయం పెంచుకుని వారితోనూ నేరాలు చేయసాగాడు. తాజాగా ఇతను మహారాష్ట్రలోని తనకు పరిచయం అయిన స్మగ్లర్ల నుంచి గంజాయి, చరస్ వంటి మాదకద్రవ్యా లను తక్కువ ధరకు కొనుగోలు చేసి వాటిని కాటేదాన్, మైలార్‌దేవుపల్లిలో ఎక్కువ ధరకు అమ్మసాగాడు. కాగా ఇతని గురించి పక్కా సమాచారం అందుకున్న తూర్పు మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ సంతోష్ కుమార్ నేతృత్వంలోని పోలీసు బృందం ఆదివారం నిఘా వుంచగా కాటేదాన్‌లో దొరికిపోయాడు. ఈ సందర్భంగా ఇతని వద్ద వన్న 183 గ్రాముల చరస్, 340 గ్రాముల గంజాయిని, రెండు తుకం యంత్రాలను జప్తు చేశారు. వీటి విలువ నాలుగు లక్షల 57 వేల రూపాయలుగా తేలింది. ప ట్టుబడ్డ నిందితుడిని తదుపరి విచారణ నిమిత్తం మైలార్‌దేవుపల్లి పోలీసులకు అప్పగించారు.

## హోటళ్లు, రెస్టారెంట్లు స్వచ్ఛ తాగునీటిని ఉచితంగా అందించాలి

### మున్సిపల్ శాఖ ప్రత్యేక కార్యదర్శి అరవింద్ కుమార్ ఆదేశం

**హైదరాబాద్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** గ్రేటర్ పరిధిలోని అన్ని హోటళ్లు, రెస్టారెంటు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, వీధి వ్యాపారులు తప్పని సరిగగా జలమండలి సరఫరా చేసే తాగునీటిని, ఆర్ఓ వాటర్, శుద్ధి చేసిన నీటిని తప్పని సరిగాఉచితంగా అందించాలని ప్రభుత్వ మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి అరవింద్‌కుమార్ ఆదేశించారు. ఈమేరకు తగిన చర్యలు తీసుకోవాలని జిహెచ్ఎంసి కమిషనర్‌ను ఆదేశాలు జారీ చేశారు. ఒకవేళ హోటళ్లు, రెస్టారెంట్‌లలో తప్పనిసరి పరిస్థితుల్లో వాటర్ బాటిళ్లను సరఫరా చేస్తే ఆయా బాటిల్స్‌పై ముద్రించిన గరిష్ట ధరనుమాత్రమే వసూలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# ఏకమవుతున్న కెసిఆర్ వ్యతిరేక శక్తులు

4లక్షల కోట్ల అప్పుల లెక్కలు మా దగ్గరున్నాయ్, తెలంగాణ అప్పులపాలైంది.. నీ కుటుంబం బంగారమైంది

యాగాలు.. హోమాలు చేసినా కెసిఆర్ నెవరూ రక్షించలేరు, తండ్రీ కొడుకులను విశ్వసించి నిలువునా మోసపోయా,

పార్టీ నుండి బహిష్కరించినందుకు కృతజ్ఞతలు: ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంచలన వ్యాఖ్యలు



సోమవారం మీడియాతో మాట్లాడుతున్న పొంగులేటి సుధాకర్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం** కసిఆర్ కుటుంబాన్ని నమ్ముకుని దగాపడ్డ నేతలంతా ఒకే తాటిమీదకు వస్తున్నారని ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రస్తుతం ఆ పార్టీలో కొనసాగుతున్న కొందరు ప్రజా ప్రతినిధులు కూడా అవమానాల నడుమ నలుగుతున్నారని.. అసంతృప్త నేతలందరినీ త్వరంలో స్క్రీన్‌పై చూడొచ్చని పొంగులేటి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ నుండి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని బహిష్కరిస్తూ ఆ పార్టీ నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో సోమవారం ఆయన ఖమ్మంలో మీడియాతో మాట్లాడారు. మీ జాతీయ పార్టీకి ఏ మాత్రం నియమ నిబంధనలు ఉండవా అంటూ ఆయన ప్రశ్నించారు. షోకాజ్ నోటీస్ లేకుండా ఏకంగా బహిష్కరణలు చేయడం బీఆర్ఎస్‌కే చెల్లిందని ఎద్దేవా చేశారు. పార్టీ నుండి బహిష్కరించినందుకు కృతజ్ఞుడను.. రావణాసుర కౌగిలి నుండి బయటపడినట్లయింది అని ఆయన వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వద్ద ఆత్మాభిమానం ఉన్న ఏ ఒక్క నేతా ఆరు నెలలకు మించి పనిచేయలేరని కానీ రాజకీయ పరిస్థితులు దృష్ట్యా నాతో పాటు అనేక మంది నేతలు నలిగిపోయి ఉన్నారని అన్నారు. కేసీఆర్ చేతిలో మోసపోయి, అవమానాలకు, అన్యాయానికి గురైన బాధితులంతా త్వరలో ఒకే వేదికపైకి చేరుతారని అన్నారు. ప్రస్తుతం ఆ పార్టీలో కొనసాగుతున్న కొందరు ప్రజాప్రతినిధులు కూడా తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారని అన్నారు. ప్రజాబలాన్ని ఎవరూ ఆపలేరని చెప్పడానికి హుజురాబాద్ ఉప ఎన్నికే నిదర్శనమని, మీ పార్టీలో ఉన్న ముఖ్య నేతలు, మంత్రులు ఎమ్మెల్యేలు ఎంత మంది చిత్తశుద్ధితో మీరు గెలవాలని చూస్తున్నారో పరిశీలించుకోవాలని హితవు పలికారు. మీ సొంత పార్టీ నాయకులే మీ మీద తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, కొద్దిరోజుల్లో అది స్పష్టం చూడబోతున్నారని అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ నిధులన్నింటినీ తన కుటుంబానికే మరల్చుకున్నారని ఆరోపించారు. బంగారు తెలంగాణ పేరుతో తెచ్చిన నాలుగు లక్షల కోట్ల అప్పులు ఎవరిపాలయ్యాయో తమకు తెలుసునని అక్రమాలకు సంబంధించి అన్ని ఆధారాలు త్వరలో ప్రజల ముందు పెడతామని అన్నారు. వైసీపీలో రాష్ట్ర అధ్యక్షుడి హోదాలో ఉన్న తనను పార్టీలోకి బతిమిలాడి ఆహ్వానించారని, తనతో పాటే మరో ముగ్గురు ఎమ్మెల్యేలను కూడా పార్టీలో చేర్పించుకున్నారని, వందలాది ప్రజా ప్రతినిధులు సైతం తమతో కలిసొచ్చారన్నారు. పాలేరు ఉప ఎన్నికల సందర్భంగా కేటీఆర్ తన ఇంటికి వచ్చి టీఆర్ఎస్‌లో చేరి బంగారు తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆహ్వానించినట్లు తెలిపారు. వారి మాటలు నమ్మి తనతో పాటు ఉన్న ప్రజా ప్రతినిధులు, శ్రేణులు కలిసి టీఆర్ఎస్ పార్టీలో చేరామన్నారు. అనంతరం పాలేరు ఉప ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిని కనీవినీ ఎరుగని రీతిలో గెలిపించుకున్నామన్నారు. ఆ తర్వాత వీరి నిజస్వరూపం బయటపడిందన్నారు. పార్టీలోకి చేరిన సమయంలోనే తోటి ఎంపీలు కొత్తపెళ్లికొడుకంటూ వ్యాఖ్యానిస్తుంటే తనకు అర్థం కాలేదని పార్టీలో చేరిన కొత్తలో సీఎం కేసీఆర్ కొత్తపెళ్లికొడుకులా చూసి ఆ తరువాత అసలు స్వరూపం చూపిస్తారని ఆనాడు తనతో తోటి ఎంపీలు చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. అయితే తనకు మాత్రం ఐదు నెలల కాలంలోనే జ్ఞానోదయమైందని అన్నారు. తనను, తనను నమ్ముకున్న వారిని నిలువునా మోసగించిన బీఆర్ఎస్ పార్టీకి గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైందని, ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి బీఆర్ఎస్ తరపున ఒక్క శాసనసభ్యుడు కూడా అసెంబ్లీ గేటు తాకబోరని శపథం చేశారు. తనకు రాజకీయంగా అవకాశం కల్పించిన ఏపీ సీఎం జగన్ ప్రస్తుత రాజకీయాల విషయంలో ఏనాడూ దిశా నిర్దేశం చేయలేదని ఆయన ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. తన రాజకీయ భవిష్యత్‌పై త్వరలో ప్రకటన చేస్తానని అన్నారు.

## డేటా చోరీ కేసులో 21 కంపెనీలకు నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్10:** డేటా చోరీ కేసులో సిట్ దర్యాప్తు ముమ్మరం చేసింది. ఈ కేసులో మొత్తం 21 కంపెనీలకు సిట్ నోటీసులు జారీ చేసింది. 8 కంపెనీలుమ డీసీపీ కమలేశ్వర్ ఎదుట విచారణకు హాజరవ్వగా మరో తేదీలో విచారణకు హాజరవుతామని రెండు కంపెనీలు తెలిపాయి. ఈ విచారణలో ఓ కంపెనీ నేరం ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఇదే కంపెనీపై బెంగుళూరులోనూ కేసు నమోదు కావడం గమనార్హం. సైబరాబాద్ పోలీసులు దర్యాప్తులో లభ్యమైన డేటాను సంస్థ ప్రతినిధులతో కలిసి సిట్ పరిశీలిస్తోంది. సంస్థల్లోని లోపాల కారణంగా డేటా చోరీ అయ్యిందా అనే కోణంలో సిట్ దర్యాప్తు చేస్తోంది. డేటా చోరీ కేసులో మరో నిందుతుడికి పోలీసులు నోటీసులు జారీ చేశారు. వ్యక్తిగత డేటా అమ్ముతున్న మరో 20 వెబ్‌సైట్స్‌ను సైబరాబాద్ సిట్ గుర్తించింది.

## తెలంగాణకు మూడో వందే భారత్ ఎక్స్‌ప్రెస్... త్వరలో ప్రారంభం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్10:** తెలంగాణ రాష్ట్రానికి మరో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు రాబోతుంది. సికింద్రాబాద్-విశాఖపట్నం మధ్య తొలి రైలు పరుగులు పెట్టగా, ఏప్రిల్ 8వ తేదీన సికింద్రాబాద్ తిరుపతి మధ్య రెండో వందే భారత్ రైలును ప్రధాని మోడీ ప్రారంభించారు. అయితే త్వరలో మూడో రైలు ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్-బెంగుళూరు మధ్య వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించే యోచనలో కేంద్ర ప్రభుత్వం ఉంది. ఈ మేరకు తెలంగాణ బిజెపి నేతలకు ప్రధాని మోడీ చెప్పినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి త్వరలో అధికారిక ప్రకటన రానుందని తెలుస్తోంది. కర్ణాటకలో ఎన్నికల ప్రచారంలో వందే భారత్ రైలు హామీపై నేతలు ఇప్పటికే ప్రచారం చేస్తున్నారు. వందే భారత్ ఎక్స్‌ప్రెస్ స్లీపర్ వెర్షన్ కోసం ఇప్పటికే రైల్వే బడ్జెట్ నుంచి రూ.1800 కోట్లు కేటాయింపులు చేశారు. రాబోయే రెండేళ్లలో దేశంలోని అనేక మార్గాల్లో వందే భారత్ స్లీపర్ వెర్షన్‌కు చెందిన 400 రైళ్లను ప్రారంభించనున్నారు.

# దళితబంధు పెట్టాలంటే ఖలేజా ఉండాలి

పథకంతో దళితుల జీవితాల్లో అనూహ్య మార్పులు

బండి సంజయ్‌కు తెల్లారి లేస్తేనే మతం పంచాయితీలు

రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామరావు



అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి కెటిఆర్

**సిరిసిల్ల బ్యూరో, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** దళిత బందు లాంటి పథకం పెట్టాలంటే దైర్యం ఉండాలని రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని తంగళపల్లి, ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట మండలాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థా పనలు, ప్రారంబోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ సంపద సృష్టిస్తూ సాహసోపేతమైన ప్రభుత్వ పథకాలతో ఆ సంపదను పేద ప్రజలకు పంచుతూ వారి జీవితాలను మెరుగు పర్చేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. దళిత బందు, కంటి వెలుగులాంటి కార్యక్రమాలు దేశంలో ఎక్కడైనా ఉందా అని ప్రశ్నించారు. దేశంలో ఎక్కడ లేని విదంగా రాష్ట్రంలోని 12,769 గ్రామ పంచాయితీలలో వైకుంఠదామాలు, నర్సరీలు, డంపింగ్ యార్డ్‌లను ఏర్పాటు చేశామని తెలిపారు. దేశంలోనే అత్యుత్తమ, ఆదర్శ గ్రామాలకు నెలవు తెలంగాణనే అని ఈ విషయం కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు. సమైఖ్య రాష్ట్రంలో కరెంట్ పీక్ డిమాండ్ 13 వేల 117 మెగావాట్‌లు ఉండేదని స్వరాష్ట్రంలో 16 వేల మెగా వాట్‌లు దాటిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కరెంట్ కోసం 10 వేల కోట్లు వెచ్చిస్తున్నామని మంత్రి తెలిపారు. 50 వేల కోట్ల ఖర్చుతో రైతుల పండించిన వడ్లను కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాడు ఎకరం రేటు ఎంత...ప్రస్తుతం ఎకరం రేటు ఎంత అందరికి తెలిసిందేనన్నారు. కెసిఆర్ పాలనలో నీల్లు, కరెంట్, రైతుకు ప్రభుత్వ సాయం అందడం వలనే భూములు రేట్లు పెరిగాయని మంత్రి తెలిపారు. గృహ లక్ష్మీ కార్యక్రమం కింద ప్లాట్ ఉండి ఇండ్లు లేని వారికి 3 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తామని తెలిపారు. గత ఎన్నికల్లో వినోద్‌కుమార్‌ను గెలిపించి ఉంటే రైలు వచ్చేదని వచ్చే ఎన్నికల్లోనైనా గెలిపించాలని కోరారు. మూలవాగు, మానేరు వాగులపై 24 చెక్‌డ్యాంలు నిర్మించామని ఇంకా అవసరమైతే ఏర్పాటుకు సిద్దంగా ఉన్నామని తెలిపారు. మధ్యమానేరు జలాశయం వద్ద ఏర్పాటు చేయనున్న 350 ఎకరాలలో అక్వాహబ్ ఏర్పాటు చేయనున్నామని అందులో స్థానిక పిల్లలకే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలోనే మొదటి సారిగా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 9 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పిజీయోథెరపీ సేవలు అందుబాటులోకి రానున్నాయని కెటిఆర్ తెలిపారు. ఈ కార్యక్రమాలలో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, రాష్ట్ర పవర్‌లూం డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, సెస్‌చైర్మన్ చిక్కాల రామరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, రైతు బందు సమితి అద్యక్షులు గడ్డం నర్సయ్య, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## కోడికత్తి కేసు విచారణ నుంచి మినహాయింపు ఇవ్వండి

విజయవాడ ఎన్ఐఎ కోర్టుకు ఎపి సిఎం జగన్ అభ్యర్థన

**విజయవాడ,ఏప్రిల్10,ప్రభాతవార్తప్రతినిధి:**విశాఖపట్టణం ఎయిర్‌పోర్టులో అప్పటి విపక్షనేత,నేటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిపై జరిగిన కోడికత్తి కేసులో విచారణ నుంచి మినహాయింపు ఇవ్వాలని ఎన్ఐఏ కోర్టును ఆయన అభ్యర్ధించారు. సోయవారం విచారణకు సిఎం జగన్ తరపున ఆయన పిఎ కెఎన్ఆర్ విచారణకు హాజరైనట్లు సమాచారం. తీవ్ర సంచలనం సృష్టించిన ఈ కేసులో సీఎం జగన్ తరపున రెండు పిటిషన్లు దాఖలయ్యాయి.సీఎం జగన్‌కు వ్యక్తిగత హాజరు మినహాయింపు ఇచ్చి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారించాలని లాయర్ వెంకటేశ్వర్లు పిటిషన దాఖలు చేసారు. ఈ కోడికత్తి ఘటనలో కుట్ర కోణం దాగి ఉందన్నారు. దీనిప ఎన్ఐఎ సమగ్ర విచారణ జరపాలంటూ మరో పిటిషన్ దాఖలు చేసారు.కోడికత్తి శ్రీనుపై స్వగ్రామంలో 2017లో కేసు ఉందని న్యాయస్ధానానికి లాయర్ వెంకటే శ్వర్లు తెలిపారు.స్వయంగా విచారణకు హాజరు కావాలంటూ సీఎం జగన్‌కు గత వాయిదాలో మెజి స్ట్రేట్ సూచించారు. ఈ నేపథ్యంలో తాజాగా జగన్ తరపున న్యాయవాది రెండు పిటిషన్లు వేసారు. అడ్వకేట్ కమీషనర్ ద్వారా సాక్ష్యం నమోదుకు అవ కాశం ఇవ్వాలని పిటిషన్‌లో ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా బాధ్యతలను నిర్వర్తిం చాల్సి ఉందన్నారు.పేదలకు అందించే సంక్షేమ పథకాలపై సమీక్షా సమావేశాలు నిర్వహించాల్సి ఉందని పిటిషన్‌లో జగన్ పొందుపరిచారు.కోర్టు సీఎం హోదాలో హాజరైతే భ ద్రత కోసం వచ్చే వాహనాలతో ట్రాఫిక్ సమస్యలు కుడా తలెత్తాయని పేర్కొన్నారు.అందుకే అడ్వకేట్ కమీషనర్‌ను నియమించి ఆయన సాక్ష్యంతో నమోదు చేయాలని పిటిషన్‌లో సిఎం జగన్ ఎన్ఐఏ కోర్టును అభ్యర్థిం చారు. ఈ కేసు దర్యాప్తును కుడా మరింత లోతుగా జరపాలంటూ మరోపిటిషన్ కుడా జగన్‌వేసారు.ఈ రెండు పిటిషన్లపై గురువారం విచారణ జరుపుతామని ఎన్ఐఏ కోర్టు స్పష్టం చేసింది.2018 అక్టోబరులో ప్రతిపక్షనేతగా ఉన్న వైఎస్ జగన్‌పై కోడికత్తితో దాడి జరిగింది.ఈ కేసును ఎన్ఐఏ దర్యాప్తు చేస్తోంది.ఈ కేసు విచారణకు బాధితుడిగాను,సాక్షిగాఉన్న జగన్‌కుడా హాజరు కావాలని కోర్టు ఆదేశించింది.తనకు వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని,అడ్వకేట్ కమిషనర్ ద్వారా సాక్ష్యం నమోదు చేయాలని ఎన్ఐఎ కోర్టును సిఎం జగన్ అభ్యర్థించారు. పౌరులకు కుడా హక్కులుంటాయని కోడికత్తి కేసు నిందితుడు తరపు న్యాయవాది సలీం ఎన్ఐఎ కోర్టులో వాదించారు.ఈకేసు విచారణకు తప్పనిసరిగా సిఎం జగన్ కోర్టు విచారణకు రావాలన్నారు. సిఎం, పీఎం ఎవరైనా రూల్‌ఆఫ్‌లాను అనుస రించి కోర్టుకువచ్చి సాక్ష్యంచెప్పాలన్నారు.ఈ కేసులో ఈ నెల13న కోర్టులో కౌంటర్ వేస్తామని నిందితుని తరపు న్యాయవాది సలీం కోర్టును కోరారు.

# ఒకే ఒక్క బంతి..ఒకే ఒక్క పరుగుతో లక్నోజట్టు విజయం

చివరివరకూ ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో వికెట్ తేడాతో ఆర్సీబీ ఓటమి



**బెంగళూరు:** ఐపిఎల్ 2023సీజన్‌లో భాగంగా 15 వ మ్యాచ్‌గా సోమవారం జరిగిన ఉత్కంఠభరితమైన పోరులో రాయల్‌ఛలెంజర్స్ బెంగళూరుపై లక్నోసూపర్‌జెయింట్స్ ఒకే ఒక్క వికెట్ తేడాతో విజయం సాధించింది. మొత్తం 20 ఓవర్లలో చివరి బంతికి అనుకున్న లక్ష్యాన్ని ఛేదించిన ఎల్ఎస్జీ వికెట్‌తేడాతో బయటపడింది. తొలుత బ్యాటింగ్‌చేపట్టిన ఆర్సీబీ రెండు వికెట్ల నష్టానికి 212 పరుగులుచేసింది. తదనంతరం ఛేదనకు దిగిన ఎల్ఎస్జీ జట్టు తొమ్మిది వికెట్ల నష్టానికి 213 పరుగులతో బయటపడింది. తొలుత బ్యాటింగ్‌చేసిన ఆర్సీబీ జట్టులో విరాట్‌కోహ్లీ 44 బంతుల్లో 61 పరుగులుచేసాడు. గుప్లెసిస్ 790 పరుగులుచేసపి నాటౌట్‌గా నిలిచాడు. గ్లెన్ మ్యాక్స్‌వెల్ 20 బంతుల్లో 59 పరుగులుచేసి సిక్సర్ల వర్షం కురిపించారు. లక్నో బౌలర్లలో మార్క్‌వుడ్, అమిత్‌మిశ్రాలు చెరొక వికెట్‌తీసారు. మ్యాచ్లఓ టాస్ గెలిచిన లక్నో కెప్టెన్ కెఎల్‌రాహుల్ ఫీల్డింగ్ ఎంచుకున్నాడు దాంతో కెప్టెన్ డుప్లెసిస్‌తో కలిసి బెంగళూరు ఇన్నింగ్స్‌ప్రారంభించిన కోహ్లీ మొదటినుంచే భారీ షాట్లు ఆడాడు. మార్క్‌వుడ్, ఆవేశ్‌ఖాన్‌బౌలింగ్‌ను పవర్‌ప్లేలో ఉతికి ఆరేసాడు. ఈక్రమంలో అర్ధసెంచరీ నమోదుచేసిన కోహ్లీ టీమ్ స్కోరువద్ద 96పరుగులతో అమిత్‌మిశ్రా బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. తర్వాత డుప్లెసిస్ జోరందుకోగా గ్లెన్‌మాక్స్‌వెల్ స్లాగ్ ఓవర్లలో గేర్‌మార్చి చెలరేగాడు. దాంతో ఈజోడికి రెండో వికెట్‌కు 115 పరుగులు భాగస్వామ్యం వచ్చింది. ఇక లక్నోజట్టులో నికోలస్ పూరన్ 19 బంతుల్లోనే 62 పరుగులుచేసాడు. నాలుగు ఫోర్లు ఏడుసిక్సర్లుతో విధ్వంసం సృష్టించాడు. దాంతో లక్నోసూపర్‌విక్టరీ అందుకుంది. మార్కస్ స్టొయినిస్ 30 బంతుల్లో 65 పరుగులుచేసాడు. ఆరుఫోర్లు, ఐదు సిక్స్‌లు అర్ధశతకంతో దంచికొట్టాడు. చివరి ఓవర్‌లో లక్నో విజయానికి ఐదు పరుగులు అవసరం అయ్యాయి. తొలి బంతికి సింగిల్‌రాగా రెండో బంతికి మార్క్‌వుడ్ క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. మూడో బంతికి రవిబిష్ణోయ్ రెండుపరుగులు చేసాడు. నాలుగోబంతికి సింగిల్ తీసిన తర్వాత లక్నో విజయ సమీకరణం చివరి రెండు బంతులకు ఒకే ఒక్కపరుగు అవసరం అయింది. స్ట్రైకింగ్ ఎండ్‌లో ఉన్న జైదేవ్ ఉనద్కత్‌భారీషాట్‌కువెళ్లి ఔట్ అయ్యాడు. దాంతో విజయం ఒక బంతికి ఒకపరుగు అన్నట్లుగా మారిపోయింది. సూపర్ ఓవర్‌కు చేరుతుందేమో అని అంతా అనుకున్నారు. హర్షల్ పటేల్ వేసిన చివరి బంతిని ఆవేశ్‌ఖాన్ కొట్టలేకపోయాడు. దాంతో బంతి కీపర్‌చేతిలోకివెళ్లింది. అయితే దినేశ్‌కార్తీక్ బంతిని క్యాచ్‌చేయడంలో విఫలం అయ్యాడు. ఫంబుల్ అవడం, నిదానంగా బంతిని తీసుకుని వికెట్లవైపునకు విసిరాడు. అప్పటికే ఇరువురు బ్యాటర్లు కూడా క్రీజులోకి చేరారు. దాంతో ఉత్కంఠభరిత పోరులో లక్నోసూపర్ జెయింట్స్ ఒకే ఒక్కపరుగుతో విజయం సాధించింది.

## కలిమిశ్రీకి గుర్రం జాషువా 'సాహితీ కళా తపస్వి' అవార్డు

**విజయవాడ,ఏప్రిల్10,ప్రభాతవార్తప్రతినిధి:**నవ యుగ కవి చక్రవర్తి పద్మభూషణ్ గుర్రం జాషువా గౌరవ పురస్కారం విజయవాడకు చెందిన కలిమికొండ సాంబశివరావు (కలిమిశ్రీ)కి లభిం చింది. గుంటూరు జిల్లా దుగ్గిరాలకు చెందిన పద్మ భూషణ్ గుర్రం జాషువా స్మారక కళా పరిషత్ అధ్యక్షుడు పెద్దింటి యోహన్ ఈ విషయాన్ని లేఖారూపంగా కలిమిశ్రీకి తెలియ చేసారు. కలిమిశ్రీకి ఈ నెల 23న తెనాలిలో జరిగే వేడుకల్లో "సాహితీ కళా తపస్వి"బిరుదుతో పాటు జాషువా పురస్కారాన్ని అందజేస్తారు. కలిమిశ్రీ నాలుగు దశాబ్దాలుగా పాత్రికేయరంగంలో ఉన్నారు. సాహితీ వేత్తగా, సాహిత్య కార్యక్రమాల నిర్వహకునిగా గుర్తింపు పొందారు.నవమల్లెతీగ సాహిత్యమాస పత్రికకు సంపాదకునిగా,మల్లెతీగ సాహిత్య, సాంస్కృతి కళాసమితి అధ్యక్షునిగాను, నవ్యాంధ్ర రచయితల సంఘం ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. ఆయన రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కార గ్రహితగా ఉన్నారు.మల్లెతీగ పురస్కారంతో గత 10 ఏళ్ళుగా ఎంతోమంది కవుల్ని ప్రోత్సహిస్తున్నారు. కవి సమ్మేళనాలు, కథ, కవిత, గజల్ సాహిత్య ప్రక్రి యలపై కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. సాహిత్య రంగంలో ఉద్దండులైన ఆచార్య రాచ పాలెం చంద్రశేఖరరెడ్డి, కె.శివారెడ్డి. ఆచార్య కొలక లూరి ఇనాక్, పాపినేని శివశంకర్, విహారి,గోరేటి వెంకన్న,గజల్ శ్రీనివాస్, జి.లక్ష్మీనర్శయ్య, కె.శివా రెడ్డి, రసరాజు, కొప్పర్తి, దివంగత అద్దేపల్లి రామ్మోహనరావుకు గతంలో ఈ పురస్కారం అందజేశారు.

# శ్రీవారి లడ్డూప్రసాదం నాణ్యతపై ప్రత్యేక దృష్టి!

మరింత రుచిగా తయారీ



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** సాక్షాత్తు శ్రీవేంకటేశ్వరస్వామి దివ్యమంగళరూపాన్ని దర్శించుకున్న తరువాత భక్తులు అంతే పవిత్రంగా భావించే లడ్డూ ప్రసాదాల నాణ్యతపై తిరుమల తిరుపతి దేవస్థానం మరింత దృష్టి సారించనుంది. అనాదికాలం నుంచి తిరుమల లడ్డూప్రసాదాన్ని దిట్టం ప్రకారం ఆలయ పోటు కార్మికులు తయారుచేస్తున్నారు. యాలకులు, కలకండ, జీడిపప్పు,ఎండుద్రాక్ష, పచ్చకర్పూరం కుంకుమపువ్వు, చక్కెర మిశ్రమంతో పాటు పచ్చి శెనగపిండితో లడ్డూలను తయారుచేస్తారు. 24 గంటలూ పోటులో ఈ లడ్డూలు ప్రతిరోజూ 4లక్షలవరకు తయారవుతాయి. ఈ లడ్డూలు నాణ్యతలేదని, చక్కెర ఎక్కువగా ఉంటుందని, గట్టిగా ఉన్నాయని ఇటీవల పలువురు భక్తులు డయల్ యువర్ ఇఒకు ఫిర్యాదు చేశారు. దీంతో స్వామివారికి నైవేద్యంగా నివేదిస్తున్న లడ్డూలను మరింత నాణ్యతగా తయారుచేసేందుకు టిటిడి పోటు కార్మికులకు సూచనలు చేస్తున్నారు. ప్రతి రోజూ తిరుమలకు వస్తున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని 4లక్షల నుంచి 4.50లక్షల వరకు 50 రూపాయలు లడ్డూలు అందుబాటులోకి తెస్తు న్నారు. ఏరోజు లడ్డూలు అదేరోజు వితరణశాల కౌంటర్లకు చేర్చి విక్రయాలు జరుగుతున్నాయి. వారంలో ఐదురోజులు లడ్డూలు ఫ్రెష్‌గా (మెత్తగా) ఉంటున్నవే భక్తులకు విక్రయాలు జరుగుతూ న్నాయి. లడ్డూతయారీలో కీలకమైన బూందీ తయారుపోటులో 50కోట్ల రూపాయలతో అత్యాధు నిక సాంకేతిక పరిజ్ఞానంతో యంత్రాల వ్యవస్థ అందుబాటులోకి తీసుకువస్తున్నారు. ఏడుకొండల వెంకన్న దర్శనం తరువాత అంతటి ప్రాధాన్యత, పవిత్రత ఉన్న లడ్డూప్రసాదం అందుకునేందుకు ప్రతి భక్తుడు ఉవ్విళ్ళూరు తుంటారు. ప్రస్తుతం టిటిడి అమలుచేస్తున్న విధానంలో గోవిందుని దర్శనం చేసుకున్న ప్రతి భక్తునికి ఒక ఉచిత లడ్డూ అందిస్తున్నారు.

ఇలా రోజుకు సరాసరి 70వేల వరకు లడ్డూలు సరిపోతున్నాయి.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తయారవుతున్న లడ్డూలు నెలలో 1కోటి పైగా విక్రయాలు జరుగుతుండటం విశేషం. గత ఏడాది 12కోట్ల వరకు లడ్డూలు విక్రయాలు జరిగాయంటే లడ్డూప్రసాదానికి ఉన్న పవిత్రత అర్థం చేసుకోవచ్చు. 50రూపాయలు ప్రోక్తం లడ్డూలు (చిన్నలడ్డూలు)తో పాటు 200 రూపాయలు కల్యాణోత్సవం లడ్డూలు (పెద్దవి) 2వేల వరకు, వడలు 1500వరకు తయారు చేస్తు న్నారు.

ఇప్పుడు భక్తులనుంచి వస్తున్న అసంతృప్తి, డిమాండ్‌కు తగ్గట్లు నాణ్యతతో రుచిగా లడ్డూ ప్రసాదాల తయారీపై టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు.

## దళిత సాహిత్య అకాడమీ ఎపి అధ్యక్షుడిగా డాక్టర్ మట్టా ప్రభాత్‌కుమార్

**విజయవాడ, ఏప్రిల్10, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి దళిత సాహిత్య అకాడమీ రాష్ట్ర అధ్యక్షునిగా విజయవాడకు చెందిన డాక్టర్ మట్టా ప్రభాత్ కుమార్ నియమితులయ్యారు. ఢిల్లీ కేంద్రంగా భారత దివంగత ఉప ప్రధాని భారతీయ దళిత్ సాహిత్య అకాడమీని ఏర్పాటు చేసారు.ప్రతి ఏటా డిసెంబరులో జాతీయ,అంతర్జాతీయ స్ధాయిలో దళితసాహిత్యంతో పాటుగా,సామాజిక స్పృహతో కూడిన రచనల్లో మంచి ప్రతిభను కన్పర్చిన కవులు, రచయితలకు జాతీయ పురస్కారాలను,ఫెలోషిప్‌ను అందజేస్తోంది. ఈ అకాడమీకి రాష్ట్ర విభాగం అధ్యక్షుడిగా మట్టాప్రభాత్‌కుమార్‌ను నియమిస్తూ అకాడమీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఎస్పీ సుమనా స్కార్ నియామక పత్రాలను పంపించారు.మట్టా ప్రభాతకుమార్ క్రైస్తవ సాహిత్యంలో మంచి గుర్తింపు పొందిన రచయిత,విమర్శకుడు.ఆయన ప్రస్తుతం ఎపీ క్రైస్తవ సాహిత్య అకాడమీ అధ్య క్షునిగా వ్యవహరిస్తున్నారు.



## వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌కు రెడీ..


'నటసింహ' నందమూరి బాలకృష్ణ హీరోగా, దర్శకుడు గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'వీరసింహారెడ్డి', మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్‌లు సంయుక్తంగా నిర్మించిన ఈచిత్రం థియేటర్లలో విడుదల ప్రేక్షకులను, అభిమానులను విశేషంగా ఆకట్టుకుంది.. ఈ చిత్రం బాక్సాఫీసు వద్ద మంచి వసూళ్లను రాబట్టిన చిత్రంగా నిలిచింది.. ఇపుడు ఈచిత్రం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌కు రెడీ అవుతోంది.. త్వరలో 'స్టార్‌మా'లో ఈచిత్రం వరల్డ్ టెలివిన్ ప్రీమియర్‌గా బుల్లితెర ప్రేక్షకులను అలరించనుంది.. శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటించింది.. వరలక్ష్మీశరత్‌కుమార్, హనీరోజ్, దునియా విజయ్ కీలకపాత్రల్లో అలరించిన సంగతి తెలిసిందే. థమన్ సంగీతం అందించారు.

## 'కిసీకా భాయ్ కిసీకి జాన్'



బాలీవుడ్ స్టార్‌హీరో సల్మాన్‌ఖాన్‌తాజాగా ఈ ఈద్‌కు కిసీకా భాయ్ కిసీకి జాన్ అనే ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌తో ప్రేక్షకులముందుకు రాబోతున్నారు. పూజా హెగ్డే హీరోయిన్‌గా నటించింది. ఈచిత్రం అజిత్ వీరమ్‌కి అధికారిక రీమేక్. తాజాగా సోమవారం చిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు. రామ్‌చరణ్‌తో సహ కొన్ని పాటలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సల్మాన్‌తో మంచి బాండింగ్‌ను పంచుకున్న విక్టరీ వెంకటేష్ కీలకపాత్రలో నటించారు. ఫర్హాద్ సంజీ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. సల్మాన్‌ఖాన్ ఫిల్మ్స్ బ్యానర్‌పై సల్మాన్‌ఖాన్ బిగ్గని నిర్మించారు. భూమిక, జగపతిబాబు, షెహనాజ్ గిల్, విజేందర్ సింగ్, పాలక్ తివారీ కీలకపాత్రలో నటించారు.

## 'వకీల్ సాబ్2' కన్ఫర్మ్!



పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ తన కెరీర్‌లోనే భారీగ్యాప్ తీసుకుని మళ్లీ సినిమాల్లోకి బ్లాస్టింగ్ లాంటి రీ ఎంట్రీ ఇచ్చిన మూవీ 'వకీల్‌సాబ్‌న.. వేణు శ్రీరామ్ ఈచిత్రాన్ని తెరకెక్కించిన సంగతి తెలిసిందే.. ఈ సోషల్ డ్రామా పవన్ ఫ్యాన్స్‌కు కావాల్సినంత సాలిడ్ మూమెంట్స్, ఎక్కడా మిస్ కాకుండా వచ్చింది.. దీంతో వేణు శ్రీరామ్‌ను మాస్‌గాడ్‌గా అనుకుంటూ అప్పటి నుంచి అలా పిలవటం మొదలెట్టారు. అప్పట్లో ఈచిత్రం భారీ వసూళ్లనే రాబట్టింది. తాజాగా ఈచిత్రం రిలీజై రెండేళ్ల పూర్తిచేసుకుంది.. కాగా ఆయన అభిమానులు వేణు శ్రీరామ్‌తో ఓ ట్విట్టర్ స్పేస్ నిర్వహించుకోగా, అందులో వకీల్ సాబ్2 పై వేణు క్లారిటీ ఇవ్వటం ఇపుడు క్రేజీగా మారింది.. ఈసినిమాకు సీక్వెల్ ఉందని ప్రస్తుతం స్క్రిప్టు రాస్తున్నానని తెలిపారు. ఈమేరకు కన్ఫర్మ్ చేశారు. దీంతో వకీల్ సాబ్2 ట్యాగ్ ట్విట్టర్‌లో దేశవ్యాప్తంగా ట్రెండవుతోంది..

## 'విరూపాక్ష' ప్రీరిలీజ్ ఈవెంట్ సన్నాహాలు



మెగా హీరో సాయిధరమ్‌తేజ్ హీరోగా, దర్శకుడు కార్తీక్ దండు దర్శకత్వంలో తెరకెక్కుతున్న యాక్షన్ థ్రిల్లర్ విరూపాక్ష... సంయుక్త మీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.. ఇప్పటికే ఈచిత్రం నుంచి విడుదలైన ప్రచార చిత్రాలకు మంచి స్పందన వచ్చింది..తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ప్రీరిలీజ్ ఈవెంట్‌పై మేకర్స్ అధికారిక ప్రకటన చేయటం జరిగింది.. ఈచిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఏలూరులోని సిఆర్ రెడ్డి కళాశాల మైదానంలో ఏప్రిలన 16 నిర్వహించనున్నట్టు మేకర్స్ తెలిపారు. సాయంత్రం 4గంటల నుంచి ఈ వేడుక ప్రారంభం అవుతుందని అన్నారు.. శ్రీ వెంకటేశ్వర సినీచిత్రం పతాకంపై బివిఎస్ఎన్‌ప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారు. ఏప్రిల్ 21న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

## 'జవాన్'లో గెస్ట్ రోల్ షూట్ కంప్లీట్?!



బాలీవుడ్ స్టార్‌హీరో షారూఖ్‌ఖాన్ తాజా చిత్రం 'జవాన్'. ఈచిత్రంలో ముఖ్యమైన పాత్ర కోసం ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌ను తీసుకుంటున్నారని అప్పట్లో వైరల్ అయ్యాయి.. అయితే ప్రస్తుతం అల్లు అర్జున్ జవాన్‌లో గెస్ట్‌రోల్‌కోసం ఇప్పటికేషూటింగ్ పూర్తిచేసినట్టు తెలిసింది.. బన్నీ 'జవాన్'లో తన పాత్రకు సంబంధించిన షూట్ కావటం మాత్రమే కాకుండా, త్వరలో విడుదల కానున్న ఈచిత్రం టీజర్‌లో కన్పించే అవకాశం ఉన్నట్టు తెలి సింది.. ఇది ప్రస్తుతానికి ఇది ఊహాగానం మాత్రమే అని తెలుస్తోంది. అధికారిక ప్రకటన రావాల్సి ఉంది..

## 'ఆస్కార్' విజేతల సన్మానసభకు పిలుపులేవీ?

తెలుగు చిత్ర పరిశ్రమ తరపున ఆదివారం జరిగిన ఆస్కార్ విజేతల సన్మాన సభను మొక్కుబడిగా నిర్వహించినట్టుగా ఉందని ప్రముఖ నిర్మాత , డిస్ట్రిబ్యూటర్, ఎగ్జిబిటరన నట్టి కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం హైదరాబాద్‌లో తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఆర్ఆర్ఆర్ సినిమాకు అత్యంత ప్రతిష్టాత్మక ఆస్కార్ అవార్డు లభించటం చాలా సంతోషం అన్నారు. తెలుగు చిత్ర పరిశ్రమకు చాలా గర్వించదగ్గ అంశమన్నారు. ఈ తరుణంలో ఆస్కార్ విజేతలకు తెలుగు చిత్ర పరిశ్రమ సన్మానం జరిపిన తీరు మాత్రం విమర్శలకు తావిస్తోందన్నారు. తెలుగు ఫిలిం ఛాంబర్,తెలుగు నిర్మాతల మండలి వాళ్లు అంతా హడావుడిగా , మొక్కు బడిగా ఈ వేడుకను నిర్వహించాల్సిన అవసరం ఏమొచ్చిందని తాను ప్రశ్నిస్తున్నానని అన్నారు. చిత్ర పరిశ్రమలోని వివిధ శాఖల కు, వివిధ



### నట్టి కుమార్ ఆగ్రహం

అసోసియేషన్లకు, వివిధ ప్రము ఖులకు, సాంకేతిక నిపుణులకు పిలుపులు లేకుండా ఎవరో థర్డ్ పార్టీ ఆర్గనైజర్లకు వేడుక నిర్వహించమని చేతులు దులిపేసు కోవటం ఎంతవరకు కరెక్ట్ అన్నారు. నిర్మా తల మండలిలో జాయింట్ సెక్రటరీగా ఉన్న తనకు ఆదివారం వేడుక అయితేశుక్రవారం మీటింగ్‌లో వేడుకకు రమ్మని బాధ్యతలు పంచుకోమని చెప్పారని,దీంతో వారి నిర్వహణ తీరు నచ్చక, నేను వేడుకకు అసలు పోదలచుకోలేదని అన్నారు. ఇతర నిర్మాతలను, ఇతర ప్రముఖు లను పిలకవపోవటం అటుంచి కనీసం ఆర్ఆర్ఆర్ హీరోలు కానీ నిర్మాత కానీ హాజరుకాలేదంటే, వారి వీలు చూసుకోకుండా అంత అర్జెంట్‌గా పెట్టాల్సిన అవసరం ఎందుకొచ్చిందన్నారు. అలాగే వేదికపై తెలంగాణ మంత్రులు, ఎఫ్‌డిసి ఛైర్మన్ వంటి ప్రముఖులు హాజరుకాటం సంతోషం అన్నారు. అయితే ఎపి ప్రభుత్వానికి సంబంధించిన మంత్రులు, ఎఫ్‌డిసి ఛైర్మన్, ఎలక్ట్రానిక్ మీడియా ఛైర్మన్ వంటి ప్రముఖులు ఎందుకు హాజరుకాలేదో చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఇది ఓ రకంగా ఎపి ప్రభుత్వాన్ని అవమానించినట్టుగా తాను భావిస్తున్నానని అన్నారు.



న్యూ ఫొటో లుక్: అనన్యా పాండే

## టిఎఫ్‌సిసి నంది అవార్డుల వేడుక

తెలంగాణ ప్రభుత్వ సహకారంతో తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్సు ఆధ్వర్యంలో టిఎఫ్‌సిసి నంది అవార్డులు సౌత్ ఇండియా-2023 వేడుకలు దుబాయ్‌లో ఘనంగా నిర్వహించేందుకు డాక్టర్ ప్రతాని రామకృష్ణగౌడ్ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈసందర్భంగా కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్‌ను సోమవారం ఫిలింఛాంబర్‌లో ప్రముఖ రచయిత, రాజ్యసభ సభ్యుడు విజయేంద్రప్రసాద్ చేతులమీదుగా ఆవిష్కరణ గావించారు.. కార్యక్రమంలో ఆర్ఆర్ఆర్ సినిమాటోగ్రాఫర్ కెకె సెంథిల్‌కుమార్‌ను ఘనంగా సన్మానించారు.. విజయేంద్రప్రసాద్, కెకె సెంథిల్‌కుమార్, టిఎఫ్ఐసి ఛైర్మన్ గ్యాదరి బాలమల్లు, ప్రసన్నకుమార్, కెఎల్ఎన్‌ప్రసాద్, శంకర్ గౌడ్, అశోక్



గౌడ్,వంశీ శ్రీశైలం, నటి శుభశ్రీ తదితరులు పాల్గొన్నారు. విజయేంద్రప్రసాద్ మాట్లాడుతూ, గత కొన్నేళ్లుగా నిలిచిపోయిన నంది అవార్డులను మళ్లీ ప్రతాని గారుప్రభుత్వ సాయంతో ఇవ్వటం సంతోషదాయకం అన్నారు. అయితే తెలంగాణ సంస్కృతిని ప్రతిబింభించేలా తీసేచిత్రాలకు స్పెషల్‌గా నంది అవార్డులు కేటాయిస్తే బావుంటుందనేది తన ఆలోచనగా చెప్పారు.తెలంగాణలో అద్భుతమైన టూరింగ్ స్పార్ట్స్ ఉన్నాయన్నారు.వాటిని బేస్ చేసుకుని 90శాతం అక్కడే షూటింగ్ చేసే సినిమాలకు నందిఅవార్డులతోపాటు నగదు ప్రోత్సాహకాలిస్తే మరిన్ని చిత్రాలు రూపొందించటంతోపాటు తెలంగాణలోటూరిజమ్ పెరిగే అవకాశం ఉంటుందన్నారు.

## రింకూ సింగ్‌పై షారూక్ క్రేజీ పోస్ట్

మనదేశంలో సినిమాలు, క్రికెట్ మంచి ఎంటర్‌టైనర్స్‌ను అందిస్తున్నాయనే విషయం తెలిసిందే. ఒకవైపు సినిమాలు పాన్‌ఇండియాస్థాయిలో ప్రేక్షకులను అలరిస్తుంటే మరోవైపు క్రికెట్‌కూడ అంతే క్రేజ్ ఏర్పడింది. ఇక క్రికెట్‌లో ఐపిఎల్‌కు ఎనలేని అభిమానులున్నారు. ఐపిఎల్‌లో లాసన ఓవర్ అంటే ఎక్కడా లేని ఉత్కంఠ రేకెత్తిస్తుందనే సంగతి విదితమే. ఆ ఒక్క ఓవర్‌లోనే ఎన్నో



విజయాలు మలుపు తిరిగిపోతుంటాయి.. తాజాగా గుజరాత్ టైటాన్స్ వర్సెస్ కోల్‌కతా టీం మ్యాచ్‌లో లాస్ట్ ఓవర్‌లో రింకూ సింగ్ అనే యువ ఆటగాడు ఏకంగా 5 సిక్సర్లు కొట్టి ఒక్కసారిగా ఓవర్ నైట్ హీరో అయ్యాడు. కోల్‌కతా టీం మ్యాచ్ ఆల్‌మోస్ట్ పోయిందనుకునే సమయంలో ఈ యువ ఆటగాడు ఇన్నింగ్స్ ఒక్కొక్కరికి మైండ్ బ్లాక్ చేసింది.. దీంతో తన టీం విజయంపై అసలు వదిలేసుకున్న షారూక్‌ఖాన్ కూడ ఆశ్చర్యపోయారు. దీంతో మ్యాచ్ అనంతరం రింకూ సింగ్‌కు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.అంతేకాదు సోషల్ మీడియాలో క్రేజీ పోస్ట్ కూడ పెట్టారా యన.. తన లేటెస్ట్ భారీ హిట్ 'పఠాన్' పోస్టర్‌లో రింకూ సింగ్‌ను మార్ఫ్‌చేసి చాలా పెద్ద థాంక్స్‌అని తెలిపారు. మరో ఇద్దరు ఆటగాళ్లు వెంకటేష్ అయ్యర్,నితీష్ రానాలకు కూడ షారూక్ థాంక్స్ తెలిపారు. ఈ సెన్సేషనల్ ఇన్నింగ్స్‌పై షారూక్ పెట్టిన పోస్ట్ ఇపుడు వైరల్‌గా మారింది,

## మహేష్ స్టైలిష్ లుక్ షేర్ చేసిన నమ్రత



సూపర్‌స్టార్ మహేష్‌బాబు 47 ఏళ్ల వయసులో కూడ సూపర్ యంగ్‌గా కన్పిస్తున్నారు. ఆయన గత కొన్నేళ్లుగా రివర్ ఏజింగ్‌లో ఉన్నట్టు కన్పిస్తున్నారు.. ఇపుడు మహేష్ భార్య, ఒకప్పటి నటి నమ్రతా శిరోద్కర్ సోమవారం ఉదయం ఆయన స్టైలిష్ పిక్‌ను చేశారు. బ్లూ సూట్‌లో ఉన్న మహేష్‌బాబు సూపర్‌స్టైలిష్‌గా ఉన్నారు. మహేష్ కొద్దిగా జుత్తుతో , తెల్లటి చొక్కాను ధరించి నెటిజన్స్‌ను ఆకట్టుకుంటున్నారు. సూట్ గేమ్ అనన పాయింట్ ..అంటూ నమ్రత పేర్కొం ది. ఈ తాజా చిత్రం ఓ ప్రముఖ దుస్తుల బ్రాండ్ కోసం మహేష్ చేసిన ఇటీవల ప్రచార కార్యక్రమాల్లో ఒకటి.. తాజాగా విడుదల చేసిన ఈఫొటో లో మహేష్ అల్ట్రా స్టైలిష్ అవతార్‌లో కన్పింస్తున్నారు. కెరీర్‌గా పరంగా చూస్తే మహేష్ ప్రస్తుతం త్రివిక్రమ్ దర్శకత్వంలో తన 28వ చిత్రం చేస్తున్నారు.. ఈసినిమాపై ఇప్పటికే ప్రేక్షకులు, అభిమానుల్లో భారీ అంచనాలు ఏర్పడిన విషయం

## అల్లు అర్హా స్పెషల్ అట్రాక్షన్: సమంత

స్టార్ బ్యూటీ సమంత రూత్‌ప్రభు, మోహన్ హీరో హీరోయిన్లుగా గుణశేఖర్ దర్శకత్వంలో తెరకెక్కిన భారీ పాన్‌ఇండియా పౌరాణిక చిత్రం 'శాకుంతలం'.. మెలొడీ బ్రహ్మ మణిశర్మ సంగీతం అందించారు. ఈమూవీలో శకుంతలగా సమంత నటించగా, దుష్యంతుడిగా దేవ్ మోహన్ కన్పించనున్నారు. అల్లు అర్జున్ కుమారెర్త అల్లు అర్హా బాల భరతుడు పాత్రలో నటించింది.




శాకుంతలం ప్రమోషనర్లలో సమంత, ఈచిత్రంలో అల్లు అర్హా పాత్రపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.. సమంత మాట్లాడుతూ, అల్లు అర్హా ఆలోచనా శక్తి అద్భుతం .. ఈ బాలికలకు మంచి భవిష్యత్తు ఉంటుంది.. అర్హా భవిష్యత్తు విషయంలో అల్లు అర్జున్ జోక్యం చేసుకోవాల్సి అవసరం ఉండకపోవచ్చు అని పేర్కొంది. ఆమె సొంతంగా నిర్ణయాలు తీసుకోగలదని, శాకుంతలంలో ఆమె పాత్ర నటన అద్భుతంగా చిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా ఉంటాయన్నారు. గుణటీమ్ వర్క్స్ , దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్లు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.. మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రంలో సమంత గెటప్ అద్భుతంగా ఉండబోతోందని తెలుస్తోంది. సమంత నటిస్తున్న తొలి పౌరాణిక చిత్రం కావటంతో 'శాకుంతలం'పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.

## 'సీతారామం2' పై స్పందన



క్లాసిక్ ప్రేమకథా చిత్రంగా 'సీతారామం' నిలిచింది.. దుల్కర్ సల్మాన్, మృణాల్ ఠాకూర్ ప్రధానపాత్రల్లో నటించారు. ఈచిత్రం బాక్సాఫీసు వద్ద మంచి వసూళ్లను రాబట్టింది. క్లాస్ సినిమాలు బాగా తీస్తే మాస్ కూడ అదరిస్తారని ఈసినిమా మరోసారి నిరూపించింది.. వైజయంతీ మూవీస్ పతాకంపై అశ్వనీదత్ ఈచిత్రాన్ని నిర్మించారు. ఈచిత్రానికి హను రాఘవపూడి దర్శకత్వంలో వహించారు. మృణాల్ ఈచిత్రంలో తన అందం, అభినయంతో ప్రేక్షకులకు మరింత చేరువైంది.. తాజాగా ఈ భామ తన ట్విట్టర్‌లో ప్రశ్నోత్తరాల సెషన్‌ను నిర్వహించింది.. ఈతరుణం లో ఒక అభిమాని సీతారామం-2 సాధ్యమేనా? అని ప్రశ్నించారు. అందుకు మృణాల్ స్పందిస్తూ.. 'నాకు నిజంగా ఆలోచన లేదు. కానీ నేను ఉండాలనుకుంటున్నాను.' అంటూ పేర్కొంది.. ఈ ఎపిక్ లవ్‌స్టోరీకి సీక్వెల్‌పై అందరిలో ఆసక్తి నెలకొంది.. మృణాల్ చివరగా హిందీ చిత్రం 'గుమ్రా'లో కన్పించింది. ప్రస్తుతం నాని 30వ చిత్రంలో ఆమె లేడీ లీడ్‌రోల్‌లో నటిస్తోంది.

## తిరువీర్‌తో రవికుమార్ నిర్మాతగా చిత్రం



ఏషియన్ ఫిలిమ్స్ నారాయణదాస్ నారంగ్ సమర్పణలో ఒక పిరియడ్ ఫిల్మ్ రూపొం దుతోంది. రవి పనస ఫిలిం కార్పొరేషన్ బ్యానర్‌పై ప్రొడక్షన్‌నెం1గా రూపొందుతున్న ఈచిత్రాన్ని ప్రముఖ వ్యాపారవేత్త రవికుమార్ పనస అత్యున్నత సాంకేతిక విలువలతో నిర్మిస్తున్నారు. 'మసూద' వంటి సూపర్‌హిట్ చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు హీరోగా చేరు వైన తిరువీర్ ఈచిత్రంలో హీరోగా నటిస్తున్నారు. విభిన్న కథాంశంతో నూతన దర్శకుడు జిజి దర్శకత్వంలో రూపొందుతున్న ఈచిత్రానికి సంబంధించిన ప్రీప్రొడక్షన్ పనులు ప్రారంభమయ్యాయి.. ఇంకా టైటిల్ నిర్ణయించని ఈచిత్రాన్ని ప్రస్తుతానికి ప్రొడక్షన్ నెం1గా పరిగణిస్తున్నారు. ఎక్కడా రాజీపడకుండా మునుపెన్నడూ చూడని కథాంశంతో ప్రతిభావంతమైన నటులతో, దర్శకుడితో ఈచిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈచిత్రం ప్రేక్షకులను అలరిస్తుందని రవికుమార్ పనస తెలిపారు. ఏషియన్ ఫిలింస్ సమర్పణలో ఈ సినిమాను తీస్తుండటం మరింత సంతోషదాయకమని అన్నారు. ఇది ఒక పీరియడ్ యాక్షన్ డ్రామా జానర్‌లో రూపొందుతోందని తెలిపారు.

# డిప్రెషన్ నుండి బయటపడండిలా..



**డిప్రెషన్ ఇతరులతో చెప్పుకోవడానికి ఇష్టపడని ఆరోగ్య సమస్యల్లో ఇదీ ఒకటి. ఇలా దీని బారిన పడిన వారు దాన్నుంచి బయటపడడం అంత సులభం కాదు. ఆత్మహత్యకు దారి తీసే ముఖ్యకారణాల్లో డిప్రెషన్ కూడా ఒకటి. ఇలా ఈ సమస్య ప్రపంచవ్యాప్తంగా ఎంతోమందిని మానసిక వైకల్యం, ఇతర ఆరోగ్య సమస్యలకు గురి చేస్తోంది. జయించడానికి మార్గాలు...**

- బావోద్వేగాల్ని మీలోనే దాచుకుంటూ కుమిలిపోవద్దు. భయపెట్టే సంఘటనలు కావచ్చు. ఇబ్బందులకు గురి చేసే పరిణామాలు కావచ్చు. సమస్యలేవైనా.. ఎలాంటివైనా.. సరే ఎప్పటికప్పుడు డైరీలో నోట్ చేసుకోవడం ఉత్తమం. దీనివల్ల చాలా వరకు మానసిక ప్రశాంతత లభిస్తుంది. కొంత భారం తీరినట్లు అనిపిస్తుంది కూడా. వీలైతే మీ స్నేహితులకు, కుటుంబ సభ్యులకు మీ సమస్యల గురించి వివరించండి. దీనివల్ల మనసు తేలికపడే అవకాశమూ లేకపోలేదు.
- ఒత్తిడి నుంచి ఉపశమనం పొందడానికి మేలైన ప్రత్యామ్నాయాల్లో ధ్యానం కూడా ఒకటి. ప్రతి రోజూ కనీసం 15 నిమిషాలు ప్రశాంతమైన వాతావరణంలో ధ్యానం చేసుకోండి. ఫలితంగా ఒత్తిడి నుంచి విముక్తి కలుగుతుంది.



- మనసుకు మరింత బాధ కలిగినప్పుడు మీరు సాధించిన చిన్న చిన్న విజయాలను నెమరువేసుకోండి. మిమ్మల్ని మీరు ఉన్నతంగా ఊహించుకోండి. అలాగే మీ చిన్నా నాటి విశేషాలు గుర్తుకు తెచ్చుకోవడం. మంచి మ్యూజిక్ వినడం.. ఇలా మీకు నచ్చిన పనిలో నిమగ్న మైపోయి బాధ నుంచి విముక్తి పొందండి. అప్పటికీ ఫలితం లేక పోతే ఓ వారం పాటు నచ్చిన ప్రదేశాలకు వెళ్లి రండి.
- మీరు అమితంగా ఆరాధించే, బాగా ఇష్టపడే వ్యక్తులతో వీలైనప్పుడల్లా మాట్లాడుతూనే ఉండండి.
- మానసికంగా ఆరోగ్యంగా ఉండడానికి, శారీరక ఫిట్‌నెస్‌ను సొంతం చేసుకోవడానికి సరైన వ్యాయామం కూడా కీలకమే. ప్రతిరోజూ కనీసం అరగంట పాటు వ్యాయామం చేయడాన్ని దినచర్యలో భాగం చేసుకోవాలి. దీనివల్ల ఫీల్‌గుడ్ ఎండార్ఫిన్లు విడుదలై మనసు ఆనందంగా, ఆహ్లాదంగా ఉండేలా చేస్తాయి. అందుకే వాకింగ్, జాగింగ్ స్విమ్మింగ్, యోగా, ఏరోబిక్స్, టెన్నిస్..ఇలా నచ్చి అంశానికి ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు కేటాయించండి. రోజంతా ఆనందంగా గడిపేయండి.



- ఒత్తిడి పెరిగిపోవడం, మానసిక ప్రశాంతత కరువవడం..ఇలాంటి సమస్యలన్నింటికీ నిద్ర లేకపోవడమే ప్రధాన కారణమని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. అందుకే ప్రతి రోజూ కనీసం ఏడెనిమిది గంటలైనా నిద్రపోవాలని సూచిస్తున్నారు నిపుణులు. ఒకవేల నిద్ర పట్టకపోతే?అంటారా.. అయితే రాత్రుళ్లు బాగా నిద్ర పట్టాలంటే సాయంత్రం ఆరు తర్వాత కాఫీ, టీ వంటి కెఫీన్ ఉండే ఆహార పదార్థాలు తీసుకోకపోవడమే మంచిది.
- సరైన మెతాదులో నీరు తాగడమూ ముఖ్యమేనని మర్చిపోకండి. అలాగని శీతల పానీయాలు, సోడాలు తీసుకోకపోవడం మంచిది. వీటికి బదులుగా పండ్ల రసాలు, కొబ్బరి నీరు, మజ్జిగ.. లాంటివి అటు ఆరోగ్యానికి.. ఇటు మనసుకు హాయినిచ్చే పానీయాలు. అలాగే కాఫీ, టీలను కూడా సాధ్యమైనంత మితంగా తాగడం మంచిది.



- తీసుకునే ఆహారంలో పండ్లు, కూరగాయలు ఎక్కువగా ఉండేలా చూసుకోండి. జంక్ ఫుడ్‌కు సాధ్యమైనంత దూరంగా ఉండడం మంచిది. అలాగే కొవ్వు ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు మరింత బద్ధకానికి కారణమవుతాయి. కాబట్టి వీటినీ వీలైనంత దూరం పెట్టడానికి ప్రయత్నించండి. మీ అలవాట్లలోనూ, జీవన శైలిలోనూ తగినన్ని మార్పులు చేసుకున్నప్పటికీ డిప్రెషన్ లక్షణాలు ఇంకి వేధిస్తుంటే మాత్రం అశ్రద్ధ చేయకుండా వెంటనేసంబంధిత నిపుణులను

# తపనను నెరవేర్చుకోవడానికి వయసుతో పనిలేదు..



**పదవీ విరమణ అంటే.. పని నుంచి విరామం పొంది విశ్రాంతి తీసుకునే సమయం. కానీ తనకు పనిలోనే విశ్రాంతి దొరుకు తుందంటారు రాయ్‌పూర్‌కు చెందిన శుభాంగి ఆప్టే. ఉద్యోగంలో కొనసాగుతున్నంత సేపూ తీరిక లేకుండా గడిపిన ఆమె. పదవీ విరమణ పొందాక తన మనసులోని అభిరుచులపై దృష్టి పెట్టారు. ఈ క్రమంలో కీ రింగ్ సేకరణ దగ్గర్నుంచి పర్వతారోహణ వంటి సాహసాల దాకా.. ఆమె దృష్టి పెట్టని అంశం లేదంటే అతిశయోక్తి కాదు. అంతేనా.. తన వంతుగా సమాజ సేవకూ పూనుకున్నారు శుభాంగి. ఇలా తన ఆసక్తులకు పదును పెడుతూ పలు రికార్డుల్నీ సొంతం చేసుకున్నారు. తపనను నెరవేర్చుకోవడానికి వయసుతో సంబంధం లేదంటోన్న ఈ రికార్డుల బామ్మ స్ఫూర్తి గాథ తెలుసుకుందాం.**

రాయ్‌పూర్‌కు చెందిన శుభాంగి ఆప్టే వయసు 70 ఏళ్లు. హోమ్‌సైన్స్‌లో బిఎస్సీ, సైకాలజీలో ఎంఎ పూర్తిచేసిన ఆమె. చదువుకు తగ్గ ఉద్యోగం సంపాదించుకున్నారు. అయితే పెళ్లయ్యాక ఇంట్లో అత్తమామల బాధ్యత ఉండడంతో ఆమె ఉద్యోగం చేయకుండా అడ్డుపడాలని చూశారు. అయినా ఈ రెండింటినీ బ్యాలన్స్ చేస్తూ మరీ ఉద్యోగం చేశారు శుభాంగి.

**పనిలోనే సంతోషం...** శుభాంగి-సంజయ్ ఆప్టే దంపతులకు ఇద్దరు పిల్లలు సంతానం. కొడుకు దుబాయ్‌లో, కూతురు ముంబయిలో స్థిరపడ్డారు. ఇద్దరికీ పెళ్లిళ్లు, సంతానం.. ఇలా బాధ్యతలన్నీ తీరి పోయాయి. దీంతో రిటైర్మెంట్ తర్వాత ఓ ఆలోచన ఆమె మనసులో మొదలైంది. అలాగని ఖాళీగా విశ్రాంతి తీసుకోవడం ఆమెకు ఇష్టం లేదు. ఇదే విషయాన్ని భర్తతో చర్చించి.. పదవీ విరమణ తర్వాత తన అభిరుచులపై దృష్టి పెట్టాలనుకున్నారామె. ఇందుకు ఆమె భర్త కూడా ప్రోత్సహించడంతో ఆనందంగా అడుగు ముందుకు వేశారు. రిటైరయ్యాక హాయిగా విశ్రాంతి తీసుకోవచ్చుగా అన్నారు చాలామంది. కానీ నాకు పనిలోనే విశ్రాంతి దొరుకుతుంది. ఖాళీగా కూర్చొని అనవసరమైన ఆలోచనలతో మనసు పాడుచేసుకోవడం కంటే. నచ్చిన పనులు చేస్తూ ప్రశాంతంగా ఉండడం మేలనిపించింది. అందుకే పదవీ విరమణ తర్వాత నా అభిరుచులపై దృష్టి పెట్టా..' అంటారు శుభాంగి.

**'కీ రింగ్ కలెక్షన్'తో మొదలుపెట్టి !** అరవై ఏళ్ల వయసులో ఉద్యోగ విరమణ చేసిన శుభాంగి.. ఆపై కీ రింగ్ కలెక్షన్‌తో తన అభిరుచుల చిట్టా విప్పారు. బంధువులు తెలిసిన వాళ్లు, ఇరుగుపొరుగు వాళ్లు, దుకాణదారులు.. ఇలా అందరి దగ్గర్నుంచి సుమారు 3,500లకు పైగా కీ రింగ్స్‌ని పోగు చేసి వాటితో ఓ ఎగ్జిబిషన్ ఏర్పాటుచేశారు. అలాగే తాను వెళ్లిన చోట కూడా విభిన్న కీ రింగ్స్‌ని కనిపిస్తే వాటినీ కొనేవారు. ఇలా ఈ అభిరుచి ఆమెను 2007లో 'లిమ్కా బుక్ ఆఫ్ రికార్డుల్లో' చోటు సంపాదించేలా చేసింది. ఆ తర్వాత ఆసక్తితో హోటల్ మెనూ, ఫుడ్ మెనూ.. వంటివీ పోగు చేశారు శుభాంగి. ఇక ప్రయాణాలంటే ఆమెకు మరీ మక్కువ . ఉద్యోగం చేస్తున్నప్పుడు తీర్చుకోలేని ఈ ముచ్చటనూ రిటైరయ్యాక తీర్చుకున్నానంటున్నారీ బామ్మ. 'పదవీ వివరమణ పొందాక నా కాళ్లకు రెక్కలొచ్చినట్లనిపించింది. అందుకే ఓ ఏడాది కాలంలోనే సుమారు 145 రోజులు ప్రయాణాల్లోనే గడిపా. ఈ క్రమంలో ఢిల్లీ, మహారాష్ట్ర, బిహార్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు.. ఇలా సుమారు 13 రాష్ట్రాల్లో పర్యటించా.



**బ్యాగ్ ఆంటీ !..........** తన లక్ష్యాల్లో సమాజ సేవకూ అత్యంత ప్రాధాన్యమిచ్చారీ రాయ్‌పూర్ బామ్మ. ఈ క్రమంలో అంద బాలల కోసం హనుమాన్ చాలీసా, రామాయణం, మహాభారతం.. వంటి ఇతిహాస పుస్తకాలు, భక్తి శ్లోకాల్ని బ్రెయిలీలిపిలో అచ్చు వేయించి ఉచితంగా పంపిణీ చేశారు. మరోవైపు ప్లాస్టిక్ పైనా యుద్ధం ప్రకటించారు శుభాంగి. రాయ్‌పూర్ నగరాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చడానికి కంకణం కట్టుకున్న ఆమె.. ఈ క్రమంలో తనకు ప్రావీణ్యం ఉన్న కుట్టు మిషన్ నైపుణ్యాల్ని వినియోగించుకున్నారు. వేల సంఖ్యలో క్లాత్, కాటన్ బ్యాగ్స్ కుట్టి ఉచితంగా పంపిణీ చేసేవారు. ఇలా ఇప్పటిదాకా సుమారు 40 వేలకు పైగా బ్యాగ్స్‌ని అందించారామె. ఇలా పర్యావరణహితం కోరి ఆమె చేస్తోన్న ప్రయత్నాన్ని గుర్తించిన రాయ్‌పూర్ ప్రభుత్వం.. ఆమెను 'నో ప్లాస్టిక్ క్యాంపెయిన్'కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించి గౌరవించింది. దీంతో పాటు నేషనల్ హ్యూమన్ రీసెర్చ్ అవార్డ్-2019తో పాటు మరెన్నో అవార్డులు ఆమెను వరించాయి. అంతేకాదు. అక్కడి ప్రజలు తనను ముద్దుగా ఆంటీ విత్ ఎ బ్యాగ్ అంటూ పిలుచుకుంటారని చెబుతూ సంతోషపడుతున్నారామె.

**మహిళలకు అండగా....** గృహహింస, ఇతర సమస్యలతో కొంత మంది మహిళలు స్థానిక మహిళా పోలీస్ స్టేషన్‌ని ఆశ్రయిస్తుం టారు. అలాంటి వారికీ అండగా నిబడుతున్నారు శుభాంగి. గత 12 ఏళ్లుగా రాయ్‌పూర్‌లోని మహిళా పోలీస్ స్టేషన్‌లో కౌన్సెలర్‌గా కొనసాగుతోన్న ఆమె. తన మాటలతో మహిళల్లో ఉన్న భయాల్ని పోగొట్టి ధైర్యాన్ని నింపుతున్నారు. 'రిటైర్మెంట్ అనేది ఉద్యోగానికే కానీ వయసుకు కాదు. కాబట్టి మన లక్ష్యాలు, అభిరుచులపై దృష్టి పెట్టేందుకు ఇదే మంచి సమయం. మావారు, పిల్లల ప్రోత్సాహంతో ఏడు పదుల వయసులోనూ ఎంతో చురుగ్గా ముందుకు సాగుతున్నా. అంటోన్న ఈ రాయ్‌పూర్ దాదీకి పర్వాతారోహణలోనూ ప్రవేశం ఉంది. ఈ క్రమంలో ఇప్పటికే సర్పాస్, నైనిటాల్,డల్హౌసీ.. వంటి పర్వతాల్ని అధిరోహించిన శుభాంగి.. భవిష్యత్తులో మరిన్ని పర్వతాలను లక్ష్యంగా చేసుకున్నానంటున్నారు. ❑

## చెలి చిట్కా



ఉన్ని వస్త్రాలపై పడిన నూనె మరకలు పోవాలంటే కొద్దిగా పెరుగును ఆ ప్రాంతంలో రాసి పావు గంటాగి ఉతి కేయాలి. ❑

# దుస్తులకో దువ్వెన..

తల దువ్వుకునే ప్పుడు జుట్టురాలితే అది దుస్తులపైనే ఎక్కువగా అంటుకుంటుంది. ఇంకా కొన్ని రకాల వస్త్రాలైతే ఒకటి రెండు సార్లు ఉతికితే దాంట్లోంచి పీచులు బయటికొస్తాయి. వీటన్నింటిని శుభ్రం చేయటానికి



వచ్చిన కొత్త పరికరమే హెయిర్, లింట్ రోలర్. దీంతో డ్రెస్సులపై అటూ, ఇటూ రుద్దితే పైన ఉన్న వెంట్రుకలు, పీచులు బయటికొస్తాయి. పీచు ఈ రోలర్‌కున్న ప్లాస్టర్‌కు అంటుకుంటాయి. బాగుంది కదూ. మీరూ ప్రయత్నించేయండి మరి. ❑

# విన్యాసాల వీర వనితలు..

**90** మంది బైకర్లీలు దేశ రాజధాని నుంచి బయల్దేరారు. వివిధ పట్టణాల్లో పర్యటిస్తూ విన్యాసాలు చేస్తున్నారు. సరదాకి కాదు. ఓ సందేశాన్నీ మోసుకొస్తున్నారు. మహిళా సాధికారతకు, స్త్రీ శక్తికీ చిహ్నంగా ఈ పర్యటనను ప్రారంభించారు. ఇంతకీ వీళ్లవరంటారా? డేర్‌డెవిల్స్ మహిళా బైకర్ల బృందం. సైనికులతో పోటీగా బైకులపై గణతంత్ర వేడుకలు సహా వివిధ సందర్భాల్లో తమ సత్తా చాటింది వీళ్లే ! తాజా సిఆర్‌పిఎఫ్ ఆధ్వర్యంలో దేశ్ కే హామ్ హై



రక్షక్ అభియాన్ పేరుతో మహిళా సాధికారతపై అవగాహనను కల్పిస్తున్నారు. మార్చి 9న 75 బైకులపై వీళ్లు ఇండియా గేట్ నుంచి ప్రారంభిమయ్యారు.



ఈ పర్యటన చత్తీస్‌గఢ్‌లో ముగిసింది. తాజాగా ఈ బృందం భోపాల్‌లో పర్యటిస్తోంది. అక్కడ విన్యాసాలు చేసి అందరినీ అబ్బుర పరిచినప్పటిదీ చిత్రం. రోజుకు 300-350 కిమీలు ప్రయాణిస్తున్నాం. మాకు మద్దతుగా ఎంతోమంది మహిళలు ర్యాలీలో పాల్గొంటున్నారు. వాళ్ల ప్రేమ, అభిమానాలు, గౌరవం మర్చిపోలేం. ఈ ర్యాలీతో ఎంతోమంది అమ్మాయిలకు స్ఫూర్తిగా నిలవడం ఆనందంగా ఉంది అన్నారు ర్యాలీకి నాయకత్వం వహిస్తోన్న డిప్యూటీ కమాండెంట్ తారాదేవి. 37 ఏళ్ల అనుభవం ఈవిడది. శ్రీనగర్ నుంచి శ్రీలంక వరకు ఎన్నో ప్రాంతాల్లో పనిచేసిందావిడ. ఈ బృందం ప్రయాణించిన ప్రాంతాల్లో సిఆర్‌పిఎష్ బృందం, అధికారులు ఎదురేగి స్వాగతం పలుకుతున్నారు. వారి విన్యాసాలు, ఆ ధైర్యానికి సలాం కొడుతున్నారు. మనమూ సెల్యూట్ కొడదామా మరి. ❑

# వేసవిలో ఇవి తిందాం

ఇంటి పనీ, ఆఫీసు పనీ అంటూ మన ఆహారం, ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టం. దాంతో వేసవిలో తీవ్ర అనారోగ్యానికి గురయ్యే అవకాశాలూ ఉన్నాయి. అలా కాకుండా నీటిశాతం ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవాలని సూచిస్తున్నారు నిపుణులు.

- పెరుగులో విటమిన్ ఎ,బి-12, క్యాల్షియం, సోడియం, మెగ్నీషియం, పొటాషియం అధికంగా ఉంటాయి. దీంతో శరీరానికి కావాల్సిన పోషకాలను ఇది ఎక్కువ మోతాదులో ఇస్తుంది. జీర్ణవ్యవస్థను మెరుగుపరిచి, ఎముకలు బలంగా ఉండేలా చేస్తుంది. ఒత్తిడిని అదుపులో ఉంచడమే కాక చర్మం నిగారించేలా చేస్తుంది. వేసవిలో పెరుగు రోజూ తీసుకుంటే ఎండ తాపం నుంచి కాపాడుతుంది.



- వడదెబ్బ తగలకుండా కాపాడేందుకు ముందు వరుసలో ఉండేవి కొబ్బరినీళ్లు. వీటిలో ఉండే పాస్ఫరస్, పొటాషియం, యాంటీ ఆక్సిడెంట్లు రోజంతా తాజాగా ఉంచడమే కాకుండా కిడ్నీలో రాళ్లనూ కరిగిస్తుంది. కొబ్బరినీళ్లు ఎలక్ట్రోలైట్లతో నిండి ఉండటం వలన మంచినీళ్ల కంటే ఇవే మేలని నిపుణులు అంటున్నారు.
- వేసవిలో వేపుళ్లు, మసాలా ఆహారం ఎంత తక్కువ తీసుకుంటే అంత మంచిది. మాంసాహారం తింటే అజీర్తి సమస్యలు వస్తాయి. దానికి బదులుగా ఎక్కువ శాతం ఆకుకూరలకే ప్రాధాన్యం ఇస్తే శరీరానికి కావాల్సిన తేమ అందుతుంది. ఆహారం తేలికగా కూడా అవుతుంది.
- కూరగాయలు, పండ్లతో చేసిన సలాడ్లు తీసుకుంటే వేసవి తాపం దరిచేరదు. కావాల్సిన పోషకాలన్నీ అందటమే కాకుండా, శరీరాన్ని చల్లగా ఉండేలా చేస్తాయి. పండ్ల రసాలు వేసవిలో ఎక్కువ తీసుకోవాలి. వాటిల్లో పంచదారకు బదులుగా బెల్లం వినియోగిస్తే మంచిదంటున్నారు నిపుణులు. ❑

**ఆధ్యాత్మికం**

# సర్వజన హితం

**బహుజన హితాయ, బహుజన సుఖాయ** అంటుంది బౌద్ధం. అంటే బహుజనుల హితం కొరకు, సుఖం కొరకు అని అర్థం.

భగవద్గీత, భారతాలు సర్వజనుల హితం కొరకు, సుఖం కొరకు చెప్పబడ్డాయి. అవి కేవలం భారతీయుల కొరకు, అందులోనూ హిందువుల కొరకు ఉన్నాయన్న భ్రమ చాల మందికుంది. కారణం అవి ఈ దేశంలో రూపు దిద్దుకున్నాయి కాబట్టి. సరే, ఈనాడు కరోనా లాంటి రోగాలు విజృంభించి లక్షలాది మందిని కుల, మత, ప్రాంత భేదాలు లేక ప్రాణాలు తీస్తున్నాయి. ఆ రోగాల నుంచి ప్రాణాలను కాపాడ గలిగే మందులు, మాత్రలు, వాక్సిన్లు నేడు ఈ దేశంలో పుష్కలంగా తయారు చేయబడు తున్నాయి. హిందూదేశంలో అవి తయారయ్యాయి కాబట్టి వాటిని హిందూమత ఔషదాలుగా పరిగణించి హిందూవేతరలు, విదేశీయులు వాటిని వాడటానికి తిరస్కరిస్తే వారిని ఏమంటాము? భగవద్గీత, భారతాలు ఈ గడ్డ మీద జన్మించిన వైనప్పటికీ ప్రపంచంలో ఏ మూలలో వున్న ఏ వ్యక్తియైనా మానసిక రుగ్మతలతో బాధపడుతుంటే ఆ వ్యక్తి రోగాన్ని సమూలంగా రూపుణుడు శ్రీ కృష్ణుడే' అని అంటారు భారత వైద్యమండలి అధ్యక్షులు కె.కె.అగర్వాల్. భగవద్గీత మానసిక ఉల్లాసాన్ని పెంపొందించి, శారీరక రుగ్మతలను పటాపంచలు చేసే సంజీవని' అని మధుమేహం లాంటి దీర్ఘ కలిక వ్యాధులకు గీత శ్రవణం దివ్య ఔషదం అని ఉస్మానియా జనరల్ ఆస్పత్రి ఎండోక్రైనాలజీ హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ ఒక డాక్టర్ అంటారు. కుల, మత, ప్రాంత, లింగ భేదాలను పాటింపక వినియోగింపబడాల్సిన దివ్య ఔషదాలు భగవద్గీత భారతాలు. వాటి సారాన్ని పిండి, ధారాళంగా పంచుదాం ప్రపంచానికి కంతటికీ.

**- రాచమడుగు శ్రీనివాసులు**


# మధ్యాహ్నం పూట కునుకు మంచిదట

సంపూర్ణ ఆరోగ్యానికి రాత్రుళ్లు ఎనిమిది గంటలు నిద్రపోతే చాలనుకుంటారు చాలా మంది. కానీ రాత్రి సుఖనిద్రకు తోడు మధ్యాహ్నం భోజనం తర్వాత కాసేపు కునుకు కూడా ముఖ్యమే అంటున్నారు ప్రముఖ సెలబ్రిటీ పోషకాహార నిపుణులు అయితే చాలా మంది వృత్తిఉద్యోగాలు, వ్యక్తిగత పనుల రీత్యా మధ్యాహ్నం నిద్రను త్యాగం చేస్తుంటారు. కానీ ఎక్కడున్నా, ఏం చేస్తున్నా.. ఓ అరగంట విరామమిచ్చి కునుకు తీయడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు చేకూరతా యంటున్నారామె. ఇంతకీ,ఏంటవి? మధ్యాహనం ఎప్పుడు, ఎంతసేపు నిద్రపోతే మంచిది?ఈ క్రమంలో గుర్తుంచుకోవాల్సిన విషయాలేంటి? తదితర అంశాలు తెలుసుకుందాం..

మధ్యాహ్నం నిద్రపోతే రాత్రి సరిగ్గా నిద్రపట్టదనుకునే వారు ఎంతోమంది? ఇక మరికొందరు ఆఫీస్‌లో ఉండడం, ఇంట్లో పనులతో తీరిక లేకుండా గడపడంతో కునుకు తీసేందుకు వారికి సమయమే దొరకదు. నిజానికి మధ్యవయసులో ఉన్న వారికి మధ్యాహ్నం నిద్ర ఎంతో మేలని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. దీనివల్ల సోమరితనం తగ్గి.. చేసే మనులపై మరింత శ్రద్ధ పెట్టగలుగుతాం. ఇలా కాసేపు కునుకు తీయడం వల్ల జ్ఞాపకశక్తి పెరగడంతో పాటు ఉత్సాహం, పనిలో నాణ్యత ప్రదర్శించగలుగుతా మంటున్నారు నిపుణులు ❑



# హుమ్మస్ చట్నీ



ఇడ్లీ, దోసె, వడ లాంటి టిఫీన్లను మనం చట్నీలో నంజుకుని తింటుంటాం కదా.. అలాగే ఈ మధ్య ప్రాచ్చత్య దేశాలకు చెందినవాళ్ల హుమ్మస్‌ను ఎంతో ఇష్టంగా తింటుంటారు. బ్రెడ్‌ను దీంట్లో ముంచుకుని తింటే భలే ఉంటుందంటారు. ఇంతకీ దీన్నేలా చేస్తారంటే పెద్ద సెనగలను ఉడికించి, నీళ్లు వడకట్టి దాంట్లో నువ్వులు, వెల్లుల్లిరేకలు వేసి మెత్తగా మిక్సి పడ తారు. చివరగా కాసత్త నిమ్మరసం పిండుతారు. అలాగే ఉడికించిన సెనగల్లో బీట్‌రూట్ కలిపితే గులాబీరంగు హుమ్యస్ సిద్ధమవుతుంది. దీంట్లో పాలకూరను కలిపితే పచ్చగా, చూడముచ్చటగా ఉండి కనువిందు చేస్తుంది. రకరకాల రంగులు, రుచుల్లోని హుమ్మస్‌లు ఇప్పుడు అమెరికా సూపర్ మార్కెట్లలోనూ అందుబాటులో ఉంటున్నాయట. అయినా కమ్మగా, రుచిగా ఉండే సెనగల పచ్చడి పాచ్యుత్యుల మనసులనూ దోచేయడంలో ఆశ్చర్యం ఏముంది. ❑



# ఐపిఎల్ పాయింట్లపట్టికలో రాజస్థాన్ రాయల్స్ నంబర్‌వన్!

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌ప్రారంభం అయి పదిరోజులు గడిచింది. టోర్నీలోని పదిజట్లలో ఓ రెండు టీమ్స్ మినహాయిస్తే మిగిలిన జట్లన్నీ మూడేసి మ్యాచ్‌లు ఆడాయి. కానీ ఓరెండుజట్లు మాత్రం ఇంకా గెలుపు ప్రారంభించలేదు. పంజాబ్‌కింగ్స్‌పై గెలిచిన సన్‌రైజర్స్ హైదరాబాద్ తొలి విజయంతో పాయింట్ల పట్టికలో ఖాతా తెరిచి చిట్టచివరిస్థానంనుంచి 8వ స్థానానికి వచ్చింది. రాజస్థాన్ రాయల్స్ పట్టికలో నంబర్‌వన్ స్థానంలో నిలవగా టోర్నీలోని పది జట్లు కనీసం ఒక్క మ్యాచ్‌లోనయినా ఓటమిని ఎదుర్కొన్నాయి. దాంతో ఏటీమ్‌ని కూడా ఫేవరేట్‌గాపరిగణించేపరిస్థితి లేదు. ఐపిఎల్ పాయింట్లపట్టికలో తొలతి ఆరుస్థానాల్లో రాజస్థాన్ రాయల్స్, కోల్‌కత్తా నైట్‌రైడర్స్, లక్నో సూపర్‌ఝెయింట్స్, గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్‌కింగ్స్,పంజాబ్‌కింగ్స్ జట్లు మూడేసి మ్యాచ్‌లు ఆడి రెండు విజయాలు ఒక ఓటమితో నిలిచాయి. దాంతో ఈ ఆరుజట్లు నాలుగేసి పాయింట్లతోనిలిచినా నెట్‌రన్‌రేట్‌లో తేడాలకారణంగా టాప్ ఆరుస్థానాల్లో కొనసాగుతున్నాయి. ఇక రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు రెండుమ్యాచ్‌లు ఆడి ఒక విజయంతో ఏడోస్థానంలో నిలవగా సన్‌రైజర్‌స హైదరాబాద్‌మూడు మ్యాచ్‌లు ఆడి రెండు ఓటములతో ఎనిమిదోస్తానంలో ఉంది. ఐదుసార్లు టైటిల్ విజేతగా నిలిచిన ముంబయి ఇండియన్స్‌మాత్రం రెండు మ్యాచ్‌లు ఆడి రెండింటిలోనూ ఓడింది. దాంతో ఆజట్టు తొమ్మిదవ స్థానానికి పరిమితం కాగా ఢిల్లీక్యాపిటల్స్‌మూడు మ్యాచ్లఉ ఆడి మూడింటా ఓటమి పాలయింది. చివరిస్థానంలో నిలిచింది. మే 20 వరకూ ఐపిఎల్ 2023 సీజన్‌లీగ్‌దశమ్యాచ్‌లు జరుగుతాయి. అప్పటికి పాయింట్ల పట్టికలో టాప్‌ఫోర్‌లోనిలిచిన జట్లు ప్లే ఆఫ్స్‌కి అర్హత సాధిస్తాయి. మిగిలిన ఆరుజట్లు ఇంటిబాట పట్టకతప్పదు. వచ్చేనెల 28వ తేదీ ఫైనల్‌మ్యాచ్ జరుగుతుంది. గత ఏడాది గుజరాత్ టైటాన్స్, రాజస్థాన్‌రాయల్స్ జట్లుమధ్య ఫైనల్‌మ్యాచ్ అహ్మదాబాద వేదికగా జరిగింది. గుజరాత్ విజేతగా నిలిచింది. 2019 తర్వాత అన్నిజట్లు తమ సొంతగడ్డపై ఏడుమ్యాచ్‌లు, ప్రత్యర్థి సొంతగడ్డపై మిగిలిన ఏడు మ్యాచ్‌లు ఆడుతున్నాయి. లీగ్‌దశలోప్రతిజట్టు 14 మ్యాచ్‌లను ఆడనున్నది.

## మైబేబీ రింకూసింగ్.. షారూక్ పొగడ్తలు





**ముంబయి:** కోల్‌కత్తానైట్‌రైడర్స్ మ్యాచ్‌కు అనూహ్యరీతిలో విజయం తెచ్చిపెట్టిన రింకూసింగ్‌ను ఫ్రాంఛైజీ యజమాని బాలివుడ్ బాద్‌షా ప్రశంసలతో ముంచెత్తాడు. రింకూసింగ్‌తనకు కొడుకులాంటివాడని వ్యాఖ్యానించాడు. కెకెఆర్‌లో ఆతడు ప్రతి ఒక్కరికీ ఎంతో ఇష్టమైన ఆటగాడని ఎన్నో ఏళ్లుగా జట్టులో ఉన్నాడని, ప్రతి ఒక్కరూ ఆతడిని ఇష్టపడతారని అన్నాడు. తనకు ఇచ్చిన ఛాన్స్ సద్వినియోగంచేసుకునేందుకు తన ఒంట్లోనిప్రతి రక్తపు బొట్టును అణువణువులో దాడున్న శక్తిని వినియోగిస్తాడని ప్రశంసించాడు. టీమిండియా మాజీ స్పిన్నర్ హర్బజన్‌సింగ్ కోల్‌కత్తాజట్టుకు స్టార్‌రింకూసింగ్ అని ఆకాశానికి ఎత్తేసాడు. షారూక్‌ఖాన్ తన వ్యాఖ్యల్లో రింకూ మైబేబీ అంటూ ఆకాశానికి ఎత్తేశాడు. కెకెఆర్‌మాజీ ప్లేయర్‌కూడా రింకూ ఇన్నింగ్స్‌పై స్పందించి అంతటి ఒత్తిడిలో కూడా రింకూ వరుసగా ఐదు సిక్సర్లు బాదేశాడు. కఠిన పరిస్థితుల్లో ఇలాంటి ఇన్నింగ్స్ ఆడటం మామూలు విషయం కాదని, తను ఒక బంతిని మిస్‌చేసినా మ్యాచ్‌చేజారిపోయేది. కానీ తను అలా కానివ్వలేదని భజ్జీ ప్రశంసించాడు. దేశవాళి క్రికెట్‌లో సత్తాచాటిన లెఫ్ట్‌హ్యాండ్ బ్యాటర్ రింకూను కెకెఆర్‌కొనుగోలుచేసిఐపిఎల్‌లో ఛాన్స్ ఇచ్చింది.

## విజయ్‌శంకర్‌కు వరల్డ్‌కప్‌ఛాన్స్?

### సోషల్ మీడియాలో ఫ్యాన్స్ డిమాండ్



**కోల్‌కత్తా:** ఐపిఎల్ సీజన్‌లో కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ ఆల్ రౌండర్ విజయ్ శంకర్ బ్యాట్‌తో చెలరేగిపోయాడు. 18 ఓవర్లుముగిసేనాటికి 13 బంతుల్లో 22పరుగులతో క్రీజ్‌లో ఉన్న విజయ్‌శంకర్ చివరిరెండుఓవర్లలో ఆకాశమే హద్దుగా చెలరేగాడు. 19వ ఓవర్‌లో రెండుఫోర్లు, రెండు సిక్సులుబాదినశంకర్‌చివరిలో హ్యాట్రిక్‌సిక్స్‌లు బాదేసాడు. ఈక్రమంలో 21 బంతుల్లోనే అర్ధశతకం పూర్తిచేసుకున్న విజయ్‌శంకర్ మ్యాచ్‌ముగిసే సమయానికి 24 బంతుల్లో 63 పరుగులతో విజేతగా నిలిచాడు. అంటే చివరి 11 బంతుల్లో ఆతడు 41 పరుగులుచేసాడు. దీనితో గుజరాత్ టైటాన్స్ 20 ఓవర్లుముగిసేసమయానికి నాలుగు వికెట్లనష్టానికి 204 పరుగులుచేసింది. విజయ్‌శంకర్ కొంతకాలంగా మంచి ఫామ్‌లో ఉన్నాడు. రంజీట్రోఫీలో తొమ్మిది ఇన్నింగ్స్‌లో మూడు సెంచరీలు, రెండు అర్ధశతకాలు ఈ తమిళనాడు బ్యాటర్ బాదాడు. 483 పరుగులు చేసాడు. ఐపిఎల్‌లో ఇప్పటివరకూ మూడు ఇన్నింగ్స్‌లో 175 స్ట్రైక్‌రేట్‌తో 119 పరుగులుతీసాడు. దీనితోప్రపంచకప్‌లో ఆతడు ఆడే ఛాన్స్ ఉందని ఫ్యాన్స్ మీమ్స్ ట్వీట్లు వెల్లువెత్తించారు. ఈ ఏడాది భారత గడ్డపైనే వరల్డ్‌కప్ జరుగుతుండటంతో టీమిండియాలో ఖాళీగా ఉన్న నాలుగోస్థానంపై విజయ్‌శంకర్‌ను తీసుకోవాలని డిమాండ్లు వస్తున్నాయి.

## ఆఫీస్‌బేరర్స్ భత్యాలు పెంచిన బిసిసిఐ



**న్యూఢిల్లీ:** బిసిసిఐలోపనిచేసే ఆఫీస్ బేరర్స్ భత్యాల పరంగా సంస్థ కీలకనిర్ణయం తీసుకుంది. విదేశీ పర్యటనలకువెళ్లే ఆఫీస్ బేరర్స్ భత్యా లను ఎంచింది. అలాగే ఫస్ట్‌క్లాస్ టికెట్‌తోప్రయాణించేందుకు అనుమతి నిచ్చింది. రోజువారి అలవెన్సును వెయ్యిడాలర్లకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. తాజాగా అపెక్స్ కౌన్సిల్ భేటీలో బిసిసిఐ ప్రతిపాదించినా ఇలాంటి సౌకర్యాలు గత ఏడాది అక్టోబరునుంచే అమలుకు తెచ్చింది. సుమారు ఏడేళ్ల తర్వాత రోజువారి అలవెన్స్‌ల్లో మార్పులుచేసింది. అంతకుముందు 750డార్లు ఉండే అలవెన్స్‌ను వెయ్యిడాలర్లకుపెంచింది. ఇక దేశంలో జరిగే సమావేశాలకు హాజరయ్యే బిసిసిఐ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కార్యదర్శి, కోశాధికారి, సంయుక్తకార్యదర్శి సహా ఆఫీస్ బేరర్లకు రోజుకు రూ.40వేల అలవెన్స్‌ను బిసిసిఐ చెల్లిస్తోంది. బిజినెస్ క్లాస్ టికెట్‌ప్రయాణ సదుపాయం కల్పిస్తుంది. వర్క్‌ట్రావెల్‌కోసం రోజుకు 30వేలు, సూట్‌రూమ్ బుక్‌చేసుకునే వెసులుబాటు ఉంది. ఐపిఎల్ ఛైర్మన్‌కు కూడా ఆఫీస్‌బేరర్స్ కేటగిరీలో అలవెన్సులు వర్తిస్తాయి. బిసిసిఐ అపెక్స్ కౌన్సిల్, ఇండియన్‌క్రికెటర్స్ అసోసియేసన్ సభ్యులుకూడాత్రైమాసిక సమావేశాలకువెళితే రూ.40వేలు, విదేశీపర్యటనలకు వెళితే 500 డాలర్లను రోజువారి అలవెన్సులుగా చెల్లిస్తుంది. ముగ్గురుసభ్యులున్న క్రికెట్ సలహా కమిటీ, పురుష మహిళా జట్లప్రధానకోచ్‌లు హాజరయ్యే ప్రతి సమావేశానికి రూ.3.5 లక్షలు ఇస్తుంది. సమావేశాలకోసం విదేశీ టూర్లు అవసరం లేనప్పటికీ ఒకవేళ వెళితే రోజుకు 400 డాలర్లుచెల్లిస్తారు. వీరంతా గౌరవ పదవుల్లో ఉండే ఆఫీస్ బేరర్ల కేటగిరీలోనికి వస్తున్నట్లు బిసిసిఐ వెల్లడించింది. బిసిసిఐ సిఇఒకు విదేశీపర్యటనకువెళితే 650 డాలర్లు, స్వదేశంలో అయితే 15 వేలు భత్యంగా చెల్లిస్తారు.


## మళ్లీ లవ్ ఇన్నింగ్స్ షురూ చేసిన శిఖర్‌ధావన్

**ఛండీఘర్:** ఐపిఎల్ 2023సీజన్‌లో సన్‌రైజర్స్‌తోజరిగిన మ్యాచ్‌లో ఓటమి చవిచూసినా అజేయంగా 99 పరుగులుచేసి తన సత్తాచూపించి మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డును గెలిచిన శిఖర్‌ధావన్ మళ్లీప్రేమలో పడ్డాడు. తన వ్యక్తిగత జీవితానికి




సంబంధించిన ఈ కీలక అంశాన్ని ఎవరితోనో షేర్‌చేస్తూ కనిపించాడు. ప్రస్తుతం ఈ విడియో నెట్టింట చక్కర్లు కొడుతోంది. ధవన్ ఈ విడియోలో మాట్లాడుతూ ఢిల్లీలోని ఓఫామ్‌హౌస్ పార్టీలోఒక వ్యక్తిని కలిసానని, ఆమెను తొలిచూపులోనే ప్రేమించానని, ఆమెను చూడగానే తన జీవితంలో ఎన్నడూలేని క్లారిటీ వచ్చిందని, ఆమెను అలాగే చూస్తూ ఉండిపోయానని, ఆమె మాట్లాడుతుంటే వింటూ ఉండిపోయానని అన్నాడు. ఆ తర్వాత రెండురోజుల్లో తామిద్దరం కలిసి ఒకే ఇంట్లో ఉన్నామన్నాడు. ఓవ్యక్తితో సెట్ అవుతుందనిఅనిపిస్తే వెయిట్‌చేయడం దేనికి పాతవిషయాలు మర్చిపోయి కొత్తజీవితం ప్రారంభించడమేనన్నాడు. ధావన్ వ్యాఖ్యలను బట్టి ఆ మహిళ తెలియకపోయినా కొత్తజీవితంలోకి వచ్చిందని మాత్రం క్లియరయింది. ధావన్ కొత్త ఇన్నింగ్స్‌ప్రారంభించాడంటూ పోస్టులు వెల్లువెత్తాయి. ఎనిమిదేళ్ల వివాహ బంధం తర్వాత ధావన్ 2021లో భార్య ఆయేషా ముఖర్జీతో విడిపోయి ఒంటరిగానే కొనసాగుతున్నాడు.

## రింకూసింగ్ బ్యాట్ నాదే!: నితీష్‌రాణా




**కోల్‌కత్తా:** ఓటమినిరాశలో కూరుకుపోయిన సమయంలో సహచరుల్లో ఉత్తేజాన్ని పంచిన బ్యాట్‌కావడంతో చివరి ఐదు బంతులను గ్రౌండ్ వెలుపలకు పంపించిన యువబ్యాటర్‌చేతిలోని ఆస్త్రం ఎవరిది? రింకూసింగ్‌ది కాదా అంటే అవుననే సమాధానం వస్తోంది. రింకూసింగ్ ఆడిన బ్యాట్ ఆతడిది కాదట. బ్యాట్‌వెనుక ఉన్న రహస్యాన్ని కోల్‌కత్తా కెప్టెన్ నితీష్‌రాణా బయటపెట్టాడు. ఈ బ్యాట్ తనదేనని తొలుత ఇవ్వకూడదని అనుకున్నట్లు చెప్పాడు. ఈ సీజన్‌లో తొలిరెండు మ్యాచ్‌లను ఇదే బ్యాట్‌తో ఆడాను. ఇంతకుముందు సయ్యద్‌ముస్తాక్ ఆలీ టోర్నీలోను చాలా మ్యాచ్‌లు ఆడా. గత ఏడాది ఐపిఎల్‌లోనూ ఇదే బ్యాట్‌తో నాలుగైదు మ్యాచ్‌లను బ్యాటింగ్‌చేసా. గుజరాత్‌తోమ్యాచ్ సందర్భంగా రింకూసింగ్ నా బ్యాట్‌ను ఆడిగాడు. అయితే ఆతడికి ఇవ్వాలని అనుకోలేదు.డ్రెస్సింగ్‌రూమ్‌నుంచి ఎవరో దానిని రింకూసింగ్‌కు ఇచ్చారు. గుజరాత్‌మీద అదరగొట్టేశాడు. కాబటి ఈబ్యాట్ ఇకనుంచి రింకూదే అవుతుంది. ఆ లక్కీబ్యాట్‌ను ఆతడినుంచి నేను వెనక్కి తీసుకోబోనని నితీష్ వెల్లడిస్తూ రింకూసింగ్‌ను భుజాలపైకి ఎత్తుకుని అభినందనలతో ముంచెత్తాడు. మరోపక్క లార్డ్ రింకూసింగ్ అంటూ ఐదు సిక్సర్లు సాధించిన రింకూకు అభినందనలు వెల్లువెత్తాయి. అనన్యపాండే, ఐసిసి, మహ్మద్‌కైఫ్, శ్రేయస్ అయ్యర్, సచిన్ టెండూల్కర్ వంటి మహామహులు రింకూసింగ్ ఆటతీరును ఆకాశానికి ఎత్తేస్తూ అభినందించారు.

# వాణిజ్యం

## పావు గంటలో రూ.400కోట్లు సంపాదించిన రేఖా ఝున్‌ఝున్‌వాలా

**ముంబై, ఏప్రిల్ 10:** ప్రముఖ మహిళా వ్యాపారవేత్త రేఖా ఝున్‌ఝున్‌వాలా మరోసారి వార్తల్లో నిలిచారు. కేవలం 15 నిమిషాల్లో కోట్లాది రూపాయల ను ఆర్జించారు. తన పోర్ట్ ఫోలియోలోని టాటా గ్రూపు నకు చెందిన టైటాన్, టాటా మోటార్స్ షేర్ల లాభాలతో ఆమె మరింత ధనవంతురాలిగా మారిపోయారు. ఏకంగా 400 కోట్ల రూపాయలను తన నెట్ వర్త్‌కు జోడించుకున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో వ్యాపార వృద్ధి, ఇతర వ్యాపార అప్‌డేట్స్‌తో సోమవారం నాటి మార్కెట్‌లో టైటాన్, టాటా మోటార్స్ షేర్లలో భారీ కొనుగోళ్లు జరిగాయి. రేఖా పోర్ట్‌ఫోలియోలోని షేర్ల మార్కింగ్స్ డీల్స్‌తో ఆమె నికర విలువ ఆకాశానికి ఎగిసింది. ట్రేడింగ్ ఆరంభం 15 నిమిషాల్లోనే టైటాన్ షేరు ధర రూ.2,598.70 గరిష్టానికి చేరింది. క్రితం ముగింపుతో పోలిస్తే రూ.50కుపైనే పెరిగింది. అదేవిధంగా టాటా మోటార్స్ షేరు ధర రూ.32.75కి చేరింది. 2022 అక్టోబర్–డిసెంబర్ త్రైమాసికానికి టైటాన్ కంపెనీ షేర్‌హోల్డింగ్ డేటా ప్రకారం, రేఖాకు 4,58,95,970 టైటాన్ షేర్లున్నాయి. ఇది కంపెనీ మొత్తం చెల్లించిన మూలధనంలో 5.17 శాతం. కాబట్టి సోమవారం సెషన్‌లో మొదటి 15 నిమిషాల్లో టైటాన్ షేరు ధర పెరిగిన తర్వాత రేఖా నికర విలువ దాదాపు రూ.230 కోట్లు పెరిగింది. అలాగే టాటా మోటార్స్ షేర్లు 5,22,56,000షేర్లు లేదా కంపెనీలో 1.57 శాతం వాటి. కాబట్టి రేఖా నికరవిలువలో మొత్తం పెరుగుదల దాదాపు రూ.170 కోట్లు. కాగా ప్రముఖ పెట్టుబడిదారుడు, దివంగత రాకేశ్ ఝున్‌ఝున్‌వాలా సతీమణి రేఖా ఝున్‌ఝున్‌వాలా.



## వడ్డీరేట్ల పెంపునకు ఆర్‌బిఐ బ్రేక్!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మళ్లీ వడ్డీరేట్లను పెంచేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ, ఏప్రిల్ సమావేశాల్లో వడ్డీరేట్ల పెంపు పాస్ చేసినట్లు వెల్లడించింది. అయితే చాలా మంది ఈ క్రమంలో 25 బేసిస్ పాయింట్ల రెపో రేటు పెంపును అంచనా వేశారు. ప్రపంచ వ్యాప్తంగా సెంట్రల్ బ్యాంకులు కూడా రేట్ల పెంపుకు బ్రేకులు వేయాలని యోచిస్తున్నాయి. ఇండియాచార్ట్స్ డాట్ కామ్ వ్యవస్థాపకుడు శ్రీవాస్తవ అంచనాల ప్రకారం రిజర్వ్ బ్యాంకు దేశంలో వడ్డీరేట్లను ప్రస్తుతం ఉన్న స్థాయిలోనే దీర్ఘకాలం కొనసాగించవచ్చని తెలిపారు. ప్రస్తుతం దేశంలో ద్రవ్యోల్బణం పూర్తిగా తగ్గలేదని, ఈ అంశంలో జాగ్రత్తగా ఉండాలని వెల్లడించింది. ఇప్పటికే ఆస్ట్రేలియా, పోలాండ్ సెంట్రల్ బ్యాంకులు రేట్లపెంపును ఇప్పటికేనిలిపివేశాయి. యుఎస్ బ్యాంకింగ్ సంక్షోభం భయాలు ప్రపంచ వ్యాప్తంగా ఇతర దేశాలకు తాకుతాయనే ఆందోళనల నేపథ్యంలో గందరగోళం ఏర్పడింది. ఈ క్రమంలో ఏప్రిల్ 6న నిర్వహించిన ద్రవ్య పరపతి సమీక్షా సమావేశంలో రెపో రేటును యథాతథంగా ఉంచాలని ఆర్‌బిఐ నిర్ణయించింది. ఏప్రిల్5న పోలాండ్ సెంట్రల్ బ్యాంకు ప్రస్తుత వడ్డీరేట్లను 6.75 శాతం వద్ద కొనసాగించాలని నిర్ణయించింది. ఆర్‌బిఐ పాలసీ ప్రకటనపై భారతీయ బాండ్ ఈల్డ్ మార్కెట్ హర్షం వ్యక్తంచేసింది. ఈ క్రమంలో 10 సంవత్సరాల బాండ్ ఈల్డ్ మునుపటి ముగింపు 7.267శాతం నుంచి 6బిపిఎస్ తగ్గి 7.204 శాతానికి చేరుకుంది. 5 సంవత్సరాల బాండ్ ఈల్డ్ మునుపటి ముగింపు 7.142 శాతం నుంచి 13 బిపిఎస్ తగ్గి 7.008 శాతం వద్దకు చేరుకుంది. అయితే ఒక సంవత్సరం బాండ్ ఈల్డ్ 23 బేసిస్ పాయింట్లు కోల్పోయి 6.896శాతం వద్ద ముగిసింది.



## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఏప్రిల్ 10:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం స్వల్ప లాభాల్లో ముగిసాయి. దీంతో వరుసగా ఆరో సెషన్‌లోనూ మార్కెట్లు లాభాల్లో ముగిసాయి. సెన్సెక్స్, నిఫ్టీ సూచీలు నాలుగు వారాల గరిష్టం వద్ద స్థిరపడడం విశేషం. చివరికి సెన్సెక్స్ 13.54 పాయింట్ల స్వల్ప లాభంతో 59,846.51 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 24.90 పాయింట్ల లాభంతో 17,624.05 పాయింట్ల వద్ద నిలిచింది. టాటా మోటార్స్, విప్రో, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎల్‌అండ్‌టి, మహీంద్రా అండ్ మహీంద్రా, టెక్ మహీంద్రా, ఎన్‌టిపిసి, టిసిఎస్, టైటాన్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బజాజ్ ఫైనాన్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, ఐసిఐసిఐ బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, యాక్సిస్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఎస్‌బిఐ, సన్‌ఫార్మా వంటి షేర్లు అత్యధికంగా నష్టపోయాయి. యునైటెడ్‌బ్రూవరీస్ షేరు ఇంట్రాడేలో రూ.1,388.30 వద్ద యేడాది గరిష్టానికి చేరింది. కంపెనీ భవిష్యత్తు వృద్ధిపై ప్రతికూల అంచనాల నేపథ్యంలో గత మూడు నెలల్లో ఈ స్టాక్ 17 శాతం క్షీణించింది. చివరికి 0.80 శాతం క్షీణించి రూ.1,397.15 వద్ద నిలిచింది. ప్రపంచ వ్యాప్తంగా జాగ్వార్ ల్యాండ్‌రోవర్ సహా టాటా మోటార్స్ విక్రయాల్లో ఎనిమిది శాతం వృద్ధి నమోదైంది. దీంతో కంపెనీ షేరు సోమవారం ఇంట్రాడేలో 8శాతానికిపైగా పెరిగింది. చివరికి 5.31 శాతం లాభంతో రూ.460.90 వద్ద నిలిచింది.



## అదానీ గ్రూప్ షేర్ల ర్యాలీ




**ముంబై, ఏప్రిల్ 10:** గురువారం మార్కెట్ల ముగింపు ధరల కంటే అధిక రేట్లలో అదానీ గ్రూప్ షేర్లు ట్రేడవుతున్నాయి. సోమవారం మార్కెట్లో దాదాపు 10 అదానీ గ్రూప్ కంపెనీలు భారీ లాభాల్లో ట్రేడయ్యాయి. మూడు కంపెనీలు 5శాతం అప్పర్ సర్క్యూట్‌లో లాక్–ఇన్ కావడంతో బుల్స్ దృష్టిని ఆకర్షిస్తున్నాయి. అదానీ గ్రీన్ ఎనర్జీ, అదానీ టోటల్ గ్యాస్, అదానీ ట్రాన్స్‌మిషన్ కంపెనీల షేర్లు ఎన్‌ఎస్ఇ, బిఎస్ఇలలో అప్పర్ సర్క్యూట్‌ను తాకాయి. మిగిలిన ఏడు అదానీ షేర్లలో అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేరు ధర 2.50శాతానికిపైగా పెరగ్గా, అదానీ పోర్ట్స్ 1.50శాతం, అదానీ పవర్ షేర్లు ఒక శాతం మేర పెరిగాయి. బంగ్లాదేశ్‌కు అదానీ పవర్ థర్మల్ విద్యుత్ సరఫరా వార్తల నేపథ్యంలో అదానీ పవర్ షేర్లు లాభపడ్డాయి. ఈ ప్రభావం అదానీ ట్రాన్స్‌మిషన్ షేర్లపై కూడా పడింది. భారత ప్రభుత్వం సిఎన్‌జి, పిఎన్‌జీ విషయంలో కొత్త ధరల లెక్కింపు ఫార్ములాను తీసుకొచ్చిన తరుణంలో అదానీ టోటల్ గ్యాస్ షేర్లు లాభపడ్డాయి. ప్రభుత్వం కొత్త విధానాన్ని ప్రారంభించగానే ఆ ప్రయోజనాలను ముందుగా కస్టమర్లకు అందించిన కంపెనీ అదానీ గ్రూప్ కావడం విశేషం. ఈ క్రమంలో అదానీ ఎంటర్‌ప్రైజెస్ 1,792 రూపాయలు, అదానీ గ్రీన్ ఎనర్జీ 899.15 రూపాయలు, అదానీ పోర్ట్స్ 649.2 రూపాయలు, అదానీ పవర్ 194.1రూపాయలు, అదానీ ట్రాన్స్‌మిషన్ 1,000.85రూపాయలు, అదానీ విల్మర్ 409.2రూపాయలు, అదానీ టోటల్ గ్యాస్ 906.15రూపాయలు, ఎన్‌డిటివి 195.65 రూపాయలు, ఎసిసి సిమెంట్స్ 1,738 రూపాయలు, అంబుజా సిమెంట్స్ 384.30 రూపాయల వద్ద ట్రేడవుతున్నాయి.

## ఫ్యూచర్ రిటైల్ కోసం 49 కంపెనీల క్యూ..

**ముంబై, ఏప్రిల్ 10:** అప్పుల్లో కూరుకుపోయిన ఫ్యూచర్ రిటైల్ కంపెనీని సొంతం చేసుకోవాలని చాలా సంస్థలు భావిస్తున్నాయి. ఈ క్రమంలో దాదాపు 49 సంస్థలు తమ ఆసక్తిని వ్యక్తీకరణలను సమర్పించాయి. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం రిలయన్స్ రిటైల్, డబ్ల్యూహెచ్‌ఎస్‌మిత్ ట్రావెల్ లిమిటెడ్, జిందాల్ పవర్ లిమిటెడ్, జెపి ఫ్లవర్స్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్, గోర్డాన్ బ్రదర్స్ నేతృత్వంలోని కన్సార్టియం, సహారా ఎంటర్‌ప్రైజెస్‌తో పాటు మరిన్ని కంపెనీలు ఫ్యూచర్ రిటైల్ కోసం తమ ఇఒఐలను సమర్పించిన 49 కంపెనీల్లో ఉన్నాయి. సోమవారం నాటి ట్రేడింగ్‌లో ఫ్యూచర్ రిటైల్ షేర్లు 4.17 శాతం పెరిగింది. గత నెలలో ఫ్యూచర్ రిటైల్ లిమిటెడ్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ అండ్ డైరెక్టర్ పదవికి కిషోర్ బియానీ చేసిన రాజీనామాను ఉపసంహరించుకున్నారు. ప్రస్తుతం ఫ్యూచర్ రిటైల్ దివాలా ప్రక్రియలో ఉంది. రిజల్యూషన్ ప్రొఫెషనల్ లేఖలోని విషయాలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. పైగా లేఖను రీకాల్ చేయమని అభ్యర్థించారు. దీనికి ముందు ఫ్యూచర్ రిటైల్ ఆస్తులను ముఖేష్ అంబానీ నేతృత్వంలోని దేశీయ రిటైల్ దిగ్గజం చేజిక్కించుకోవాలని ప్రయత్నించింది. అయితే అప్పట్లో ఫ్యూచర్ గ్రూప్ అమెజాన్ సంస్థలకు మధ్య ఉన్న గొడవల కారణంగా ఆ డీల్ కొలిక్కిరాలేదు. ఆ తర్వాత కంపెనీ మరిన్న ఇబ్బందులను ఎదుర్కొవాల్సి వచ్చిన విషయం విదితమే.




## గూగుల్ పేలో లోపం.. ఖాతాల్లోకి 80వేలు

**ముంబై, ఏప్రిల్ 10:** గూగుల్ పే యూజర్ల ఖాతాల్లోకి అకస్మాత్తుగా డబ్బులు వచ్చిపడుతున్నాయి. దీంతో చాలా మందికి అసలు ఏం జరుగుతుందో తెలియడం లేదు. చాలా మంది రెడ్డిట్ వినియోగదారులు తమఖాతాల్లో ఊహించనివిధంగా డబ్బు క్రెడిట్ అయిందని తెలిపారు. ఈ క్రమంలో కొంత మంది ఖాతాల్లో ఏకంగా 1,072 డాలర్లు అంటే భారత కరెన్సీ ప్రకారం దాదాపు రూ.80వేలు వచ్చాయి. అయితే కంపెనీ కొత్త ఫీచర్లను లాంచ్ చేయడానికి ముందు చేసిన పరీక్షల్లో భాగంగా ఇది జరిగిందని తెలుస్తోంది. సాంకతిక లోపం కారణంగా దీనికి కారణంగా గుర్తించారు. ఈ క్రమంలో గూగుల్ కంపెనీ నుంచి కొంత మందికి ఇప్పటికే ఇ–మెయిల్స్ వచ్చాయని వెల్లడైంది. ఇప్పటి వరకు ఎంత మంది వినియోగదారులు అనుకోకుండా డబ్బు క్రెడిట్‌లను అందుకున్నారనేది అస్పష్టంగా ఉందని తెలుస్తోంది. ఈ క్రమంలో కొంత మందికి చిన్న మొత్తంలో డబ్బు క్రెడిట్ కాగా మరికొందరికి మాత్రం 1000డాలర్ల కంటే ఎక్కువ మొత్తం వచ్చిచేరింది. అయితే ఈమొత్తాన్ని తిరిగి రివర్స్ చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు గూగుల్‌తెలిపింది. అయితే అలా చేయలేని పక్షంలో నగదును తమ వద్దేఉంచుకోవాలి. ప్రస్తుతం ఈతప్పిదంవల్లడబ్బు కేవలం గూగుల్ పిక్సిల్ యూజర్లకు మాత్రమే డబ్బు వెళ్లిందా అనే అండ్రాయిడ్ యూజర్లకు కూడా జరిగిందాఅనేది ఇప్పటి వరకు తెలియదు.

## ఎక్స్‌ఎల్6, సియజ్ కార్ల ధరలు పెంచిన మారుతి!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:** దేశీయ అతిపెద్ద ప్యాసింజర్ వాహనాల తయారీ సంస్థ మారుతి సుజుకి తన ప్రీమియం మోడల్‌కార్లు ఎక్స్‌ఎల్6, సియాజ్ సెడాన్‌ల ధరలను పెంచుతున్నట్లు ప్రకటించింది. ద్రవ్యోల్బణ పరిస్థితులు, నియంత్రణ అవసరాల కారణంగా పెరుగుతున్న వ్యయ ఒత్తిడి కారణంగా ఎక్స్‌ఎల్6 మోడల్ ధరలను అన్ని వేరియంట్లపై రూ.15వేలు, సియాజ్ ధరను రూ.11వేల వరకు పెంచినట్లు కంపెనీ తెలిపింది. ధరలను సవరించిన తర్వాత ఎక్స్‌ఎల్6 మోడల్ ప్రారంభ ధర రూ.11.56 లక్షల నుంచి మొదలవనుంది. ఇక సెడాన్ మోడల్‌లో బేసిక్ వేరియంట్‌పై రూ.10,500, మిడ్‌రేంజ్‌పై రూ,6,500, టాప్ మోడల్‌పై రూ.11వేలు పెరిగినట్లు కంపెనీ వివరించింది. ధరల పెంపు ప్రభావాన్ని వీలైనంత వరకు వినియోగదారులకు బదలీ కాకుండా అవసరమైన చర్యలను చేపడుతున్నామని, పెరుగుతున్న తయారీ ఖర్చులు, ముడిసరుకుల పెరుగుదల భారం మధ్య తప్పనిసరై కార్ల ధరలను పెంచామని కంపెనీ పేర్కొంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.